# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

*Eighth Day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 10th August, 1978.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

### Business of the House

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నర్రెకల్):—అధ్యక్షా, నిన్నటి ఎజెండాలో మిగతా బిజినెస్ అంతా అట్లాగె ఉంచి క్వశ్చన్స్‌కు మాత్రం సప్లిమెంటరీస్‌కు అవకాశం లేకుండా పోయింది. మిగతా బిజినెస్ అంతా యథాతధంగా నడుస్తున్నది.

శ్రీ సి. జంగారెడ్డి (శ్యాంపేట):—నాలుగు నెలల క్రితం మేము క్వశ్చన్స్ మీ ఆఫీసుకు పంపిస్తే అవి అడ్మిట్ అయినాయో డిజ్అలౌ అయినాయో మాకు రావడం లేదు.

మిస్టర్ స్పీకర్:—డిస్అలౌ అయితే వస్తుంది, అడ్మిట్ అయితే రాదు.

శ్రీ సి. జంగారెడ్డి:—వచ్చినట్లు మాదగ్గర వున్నది, మీ ఆఫీసు సంగతి మాకు తెలియదు.

శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపూర్):—క్వశ్చన్ అయినా, కాల్ అటెన్షన్ అయినా మీరు పంపినది అడ్మిట్ అయింది, ఫలానా తారీఖు వస్తుందని పంపిస్తారు. అలా పంపించకపోతే మాకు కూడ తెలియదు గదా ? ఇదివరకు ఉన్న ప్రొసీజర్ అట్లాగే ఉన్నట్లయితే మేము తయారుగా రావడానికి వీలు ఉంటుంది. సభ్యుడికి కూడ వస్తుందని తృప్తి ఉంటుంది.

మిస్టర్ స్పీకర్:—పంపిస్తున్నామని చెపుతున్నారు.

---

* An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ పి. సుబ్బయ్య:—చాల వాటికి రావడం లేదు.

శ్రీ సి జంగారెడ్డి:—పెద్ద పెద్ద వారి పేర్లు ఉంటే తొందరగా అడ్మిట్ అవుతుంది. ఇప్పటికి మూడు మాసాల క్రితం యిచ్చినాము. డిస్ అలౌ అయినట్లుగా కూడ రాలేదు. మీ కంటె ముందు ఉన్నవారి టైమ్‌లో అడ్మిట్ అయినట్లు వచ్చేది.

మిస్టర్ స్పీకర్:—చూద్దాము.

## Point of Information

re : Qn. No. 162 : re : withdrawal of Criminal Case against the President Cooperative Central Bank, Ramachandrapuram.

పార్లమెంటరి సెక్రటరి (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి):— అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించిన కేసు హైకోర్టులో వున్నది, సబ్ జుడిస్ మాటర్. ఈ ప్రశ్నను వాయిదా వేయవలసిందిగా కోరుతున్నాను.

Sri S. Jaipal Reddy (Kalwakurthi) :— We have only sought information. We are not discussing the merits of the case. Therefore what is subjudice of the High Court is on the merits and not the facts.

మిస్టర్ స్పీకర్ :—సబ్ జుడిస్‌లో ఉన్న మాటర్ గురించి మనం యిక్కడ సమాధానం చెప్పగానే సప్లిమెంటరీస్ వేస్తారు. వేసినప్పుడు కలర్ ఫుల్ యిష్యూ అవుతుంది. అందువల్ల వాయిదా వేయడం బెటర్.

Sri S. Jaipal Reddy :—We are asking the facts. If we put any supplementary question that relates to the merits of the case, the Speaker can disallow at that moment.But we cannot be prevented from knowing the facts which are in possession of the Government.

మిస్టర్ స్పీకర్ :—క్వశ్చన్ వున్నది, ఆన్సర్ వున్నది నా అభిప్రాయం ఏమంటే—దీనిని గురించి ఏదైనా వస్తే సబ్ జుడిస్ అంటారు.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :— మనకు ఏదైనా గవర్నమెంట్ అభిప్రాయం చెప్పాల్సివచ్చినప్పుడు కోర్టులో విచారణలో వున్నది కాబట్టి సబ్ జుడిస్ అని అంటారని అంటున్నారు. నేను లా చదవకపోయినా లా చదివిన వారు ఆ విధంగా చెపితే బాధగా ఉంటుంది. ఏ రీజన్స్ మీద ఏ యిష్యూ మీద కోర్టులో సబ్ జుడిస్‌లో వున్నది.

మిస్టర్ స్పీకర్:— సబ్ జుడిస్ అవుతుందేమోనని నా అనుమానం.

శ్రీ గౌతు లచ్చన్న:-అవుతుందేమోననే అనుమానం స్పీకర్ ఎప్పుడు పడకూడదు.

శ్రీ పి. సుందరయ్య(గన్నవరం): ఇక్కడ ఆన్సర్ యివ్వవచ్చు. కాని మంత్రిగారు కోర్టులో వున్నది సబ్ జుడిస్ అనే పాయింట్ రెయిజ్ చేయవచ్చు. దానిమీద చర్చ చేయడం సాంప్రదాయం కానప్పుడయితే మనం ఏ సమస్య యిక్కడ చర్చించుకోడానికి వీలు ఉండదు. కోర్టులో ఉండి తర్జనభర్జనలు జరిగితే న్యాయ ప్రకారం జడ్జస్ తీసుకువచ్చేటట్లయితే చర్చించకూడదు. ఏ రీజన్స్ మీద మునిసిఫ్ కోర్టులో హైకోర్టులో వున్నది ? సబ్ జుడిస్ అని మంత్రిగారు ఆ వాదన తేకూడదు అది మీరు ఒప్పుకోకూడదు.

Mr. Speaker:—All right. Give the answer. We shall see how it will lead to.

Oral Answers To Questions

Withdrawal of Criminal Case Against The President, Coop. Central Bank, Ramachandrapuram

162—

228Q.—Sri G. Latchanna:—Will the *M*inister for Co-operation be pleased to state:

(a) whether the criminal case filed against Sri U. Sathyanarana President, Co-opeative Central Bank, Ramachandrapuram, East Godavari and others has been withdrawn;

(b) if so, the reasons therefor;

(c) the grounds in which the Criminal Case had been filed, and

(d) the stage at which the matter stands?

Parliamentary Secretary (Sri K.B. Krishna Murty):—

(a) In G.O.Rt.No.205 (Home Courts-B) Department, dated 12.1.78 orders were issued for the withdrawal of prosecution launched against Sri U. Satyanarayana Murthy and four others in C.C.No.95/76 on the file of the Munisiff Magistrate's Court Ramachandrapuram. However the court refused to give consent for the withdrawal of prosecution on the ground that no reasons were assigned. On this order of the Court, Sri U. Satyanarayana Murthy and others went in revision to the High Court, Government of Andhra Pradesh. The High Court stayed the orders of Additional Judicial First Class Magistrate, Ramachandrapuram and hence the trial is held up, The matter is now pending in High Court.

(b) The Public Prosecutor Rajahmundry opined that the material available on record is insufficiant to clinchingly connect the accused with the crime in question and therefore it would be unacceptable to the well-established principles of Judicial approach.

(c) Sri U. Satyanarayana Murthy worked as President of the Co-operative Central Bank, Ramachandrapuram from 1964 to 1972. The

Criminal Case has been filed on the charge that Sri U. Satyanarayana Murthy entered into a criminal conspiracy with Bank Supervisor, the Bank's Administrative Officer and the Board of Directors of Veduru-paka Service Cooperative Society to defraud the Cooperative Central Bank, Ramachandrapuram to the tune of Rs. 3.06 lakhs by forgery of documents and falsification of accounts.

(d) As explained in the answer to the question under clause (a), the Court has not permitted the withdrawal of the Prosecution but due to the stay orders of High Court on the revision petition filed by Sri U. Satyanarayana Murthy and others, the trail of the case is held up. The matter is pending in the High Court.

శ్రీ గౌతు. లచ్చన్న:—ఇప్పుడు వారు చెప్పిన సమాధానంలో ఒక భాగం రాజమండ్రి పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారు నేరారోపణ చేయడానికి తగిన ఆధారాలు లేవు అని అభిప్రాయాన్ని తెలియజేసినట్లుగా చెప్పారు, వారు తమ అభిప్రాయాన్ని కేసు దాఖలు చేయకముందు యిచ్చారా! కేసు దాఖలు చేసిన తరువాత యిచ్చారా? కేసులు దాఖలు చేసేటప్పుడు యీ విషయాలన్నీ కూడా సమగ్రంగా పరిశీలించడం అనేది జరుగుతుంది. సెక్రెటేరియెట్‌లో లాడిపార్టుమెంటు వుంది. దయచేసి, లా సెక్రెటరీగారు దీనిపై ఏమి అన్నారో చెబుతారా?

8.40. a. m. శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— జాయింట్ రిజిస్ట్రార్ గారు కంప్లెయింట్ వచ్చిన తరువాత యీ కేసును ఎంక్వయిరీకి పంపించారు, రూలు 51 క్రింద. వారు ఎంక్వయిరీ చేసిన తరువాత క్రైం బ్రాంచ్ వారు కేసును క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత కలెక్టరు గారికి, చార్జిషీట్ కొరకు, పర్మిషన్ కొరకు కోరారు. దాని తరువాత దాఖలు చేశారు, అప్పుడు కలెక్టరు గారు హోం డిపార్టుమెంటుకు పంపించారు, హోం డిపార్టుమెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఓపీనియన్ తీసుకుని పంపించమని ఆదేశాలు యిచ్చింది అప్పుడు రాజమండ్రి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఓపీనియన్ యిస్తూ కలెక్టరు గారికి సబ్మిట్ చేశారు. వారు హోం డిపార్టుమెంటుకు పంపించారు.

Sri S. Jaipal Reddy;— The Minister admitted in his reply that before the charge-sheet was filed the case had been enquired into in detail by the C.B , C.I.D. and they found the prima facie case because the allegations levelled against the person are very grave.

మిస్టర్ స్పీకర్ :— కామెంట్ చెయ్యవద్దు, కొశ్చెన్ వెయ్యండి.

Sri S. Jaipal Reddy:— The allegations made were grave. I am not a lawyer but I have tried to imbibe certain niceties of law.

Mr. Speaker;— Apart from commenting upon the lawyers please do not make any comments.

Sri S. Jaipal Reddy:— I am not a lawyer, Sir. The allegations levelled against the concerned person....

ఏ నేరారోపణలయితే చేశారో అవి చాలా తీవ్రమైనటువంటివి. ఆ మొత్తాలు కూడా చాలా పెద్దవి మూడు లక్షలకుపైగా వున్నది. దీనిని క్షుణ్ణంగా పరిశీలించిన

తరువాతనే చార్జిషీటు దాఖలు చేశామని మంత్రిగారే సెలవిస్తున్నారు. అయితే, మంత్రిగారే అక్కడ వున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ యీ కేసులో ఆధారాలు లేవు అని అభిప్రాయం వెలిబుచ్చినట్లుగా కూడా చెబుతున్నారు. ఇంత తీవ్రమైన ఆరోపణలు వున్నప్పుడు, యీ యంత్రాంగాన్ని నడిపే యీ ప్రభుత్వం దీనిని ఎందుకని లా డిపార్టుమెంటుకు పంపించలేదు, విత్‌డ్రా చేసే ముందు ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— జైపాల్‌రెడ్డిగారు చెప్పినట్లుగా వారు లా డిపార్టుమెంటుకు పంపించారు. లా డిపార్టుమెంటుకు పంపించిన తరువాతనే .. ....

శ్రీ యస్. జైపాల్‌రెడ్డి :— లా డిపార్టుమెంటు ఏమి చెప్పింది ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— లా డిపార్టుమెంటుకు పంపించిన తరువాత, సర్క్యులేషన్‌కు ఫైలు పోయిన తరువాత మునుపటి ముఖ్యమంత్రిగారు లా డిపార్టుమెంటు ఒపీనియన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఒపీనియన్‌తో అంగీకరించి విత్‌డ్రా వరకు జి. ఒ జారీ చేశారు.

శ్రీ పూల సుబ్బయ్య :— ఐ. పి. సి సెక్షన్స్ ఇన్‌వాల్వ్ అయినప్పుడు కేసులు విత్‌డ్రా చెయ్యగూడదని కేరళ హైకోర్టు తీర్పువుంది. అక్కడ నుండి మన రాష్ట్ర హైకోర్టు వరకు అటువంటి తీర్పులు వున్నాయి. ఆ విధంగా తీర్పులు వున్నప్పుడు మన గవర్నమెంటు ఎట్లా యీ కేసును విత్‌డ్రా చేసినది ? తరువాత, లా డిపార్టుమెంటుకు పంపించాము అన్నారు. లా డిపార్టుమెంటుకు యీ విషయం తెలియకపోవడం చాలా విచారకరం. కాబట్టి దీనిలో ఏదో గూడుపుఠాణీ వున్నదనేది స్పష్టం. దీనిని తిరిగి పూర్తిగా విచారణ చేయిస్తారా ?

Sri K. E. Krishna Murthy :— Extract of Section 321 Cr. C. withdrawal from prosecution, The Public Prosecutor or the Assistant Public Prosecutor incharge of a case may with the consent of the High Court at any time before the Judgement is pronounced withdraw?

Sri Poola Subbaiah :— That is a general prvision. ఐ. పి. సి సెక్షన్స్ ఇన్‌వాల్వ్ అయినప్పుడు విత్‌డ్రా చేయకూడదు. ఇది తమకు తెలుసు, అందరికీ తెలుసు, ఇందులో ఫోర్జరీ, యింత మొత్తాలు మూడు లక్షల వరకు వున్నప్పుడు లా డిపార్టుమెంటు వారు ఎట్లా అనుమతి యిచ్చారు ? నేను అనుకుంటాను గవర్నమెంటు ప్రెసరైజ్ చేసిందని. అందువలన, తిరిగి దీనిపై విచారణ జరిపించి పబ్లిక్ ఫండ్సుకు దెబ్బతగలకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— నేను యిదివరకే మనవిజేశాను, హైకోర్టులో కేసు నడుస్తున్నది కాబట్టి....

శ్రీ గౌతు. లచ్చన్న :- కేసు విచారణలో వున్నదని మనంఅనుకోవడం తప్పు అవుతుందేమో, హైకోర్టు వారు విచారణ జరపకుండా స్టే ఆర్డరు యిచ్చారు కాబట్టి విచారణ స్థంభించినదని అనుకోవాలి. ఇప్పుడు విచారణ నిలిపివేయబడింది

ఇక, మంత్రిగారు చెప్పిన దానిలో యింకొక భాగం పబ్లిక్ ప్రాసిక్యూటర్ గాని, లా సెక్రెటేరియట్ గాని కేసెస్ విత్ డ్రా చేయగలిగిన దానికి సంబంధించి ప్రొవిజన్ చెప్పారే తప్ప యిటువంటి కేసు విచారణ చేయవచ్చు, ఫర్వాలేదు అని చెప్పారా? ఈ కేసుకు సంబంధించి ఏమి చెప్పారు ? ఒకవేళ ఆ విధంగా వారు చెప్పివుంటే అది కోర్టు వారు నిరాకరించినందువలన యీ పరిస్థితి ఏర్పడిందా ! ఇప్పటికయినా ప్రభుత్వం యీ విషయం గుర్తించి విచారణకు పూనుకుంటుందా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— పబ్లిక్ ప్రాసిక్యూటర్ , లా డిపార్టుమెంటు రికార్డ్సు ఇన్ సఫిషియెంట్ గా వున్నవని నిందితుడిపై వీటి ఆధారంగా కేసు మోపడానికి చాలినంత అవకాశం వుండదేమోనని ఒపీనియన్ యిచ్చారు. దీనిపై మున్సిఫ్ మాజిస్ట్రేట్ కోర్టు రాజమండ్రివారు వారి అభిప్రాయం కూడ మనవిజేశాను. అందువలన జీ. ఓ యిచ్చి ఆ విధంగా కంటిన్యూ చేయడం జరిగింది.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (పాణ్యం) :— ఇది సహకార శాఖ కాదు, స్వాహాకార శాఖ అనే అర్థం దీనికి సంబంధించి వస్తున్న ప్రతి ప్రశ్నకు సంబంధించీ అనిపిస్తున్నది. పోయినసారి సమావేశంలో కూడ అనేక మిసప్రొప్రియేషన్ కేసెస్ వచ్చినవి. ప్రతిదానిలోను యిన్వెస్టిగేషన్ జరుగుతున్నది, చార్జిషీటు పెడుతున్నాము అంటున్నారు. పోతే, ప్రతిసారి చార్జిషీటు పెట్టేముందు పబ్లిక్ ప్రాసిక్యూటర్ , గవర్నమెంటు ఒపీనియన్ తీసుకుని చార్జిషీటు పెడతారు, చార్జిషీటు పెట్టిన తరువాత మిసప్రోప్రియేషన్ కేసు విత్ డ్రా చేయడమంటే ఎక్స్ట్రార్డినరి సర్ కమ్స్టెన్సెస్ వున్నవ ) గవర్నమెంట్ లెవెల్ లో నిర్ణయం చేయవలసివుంటుంది ఆ ఎక్స్ట్రార్డినరి సర్ కమ్స్టెన్సెస్ ఏమిటో జస్టిఫై చేయవలసి వుంటుంది. ఇప్పుడు ఏ స్టాండ్ ను అనుసరించి దీనిని విత్ డ్రా చేశారో అదే అనుసరిస్తే ఏ కేసుకు సంబంధించి అయినా చార్జిషీటు పెట్టడానికి వీలు వుంటుందా ?

8.50 a. m. మిస్టర్ స్పీకర్ :— మెజిస్ట్రేట్ విత్ డ్రా చేసుకోవడానికి పర్మిషన్ ఇవ్వలేదు. దానిపై హైకోర్టుకు వెళ్లారు, వారు స్టే ఇచ్చారు. ఇంకా ఏమీ కంక్లూజీవ్ కాలేదు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— ఇంతకు ముందు శాసన సభలో పుల్లారెడ్డిగారి కేసు వచ్చింది. అందులో ఛార్జి షీటు పెట్టిన తరువాత విత్ డ్రా చేసారు. విత్ డ్రా చేస్తూ అప్లికేషను మెజిస్ట్రేటు వద్ద పెడితే రిజెక్టు చేసారు. ప్రభుత్వం హైకోర్టుకు అప్పీలుకు వెళ్ళారు. అదంతా జుడిషియల్ ప్రాసెస్. దానిని గురించి నేను చెప్పడం లేదు. అటువంటి చర్యలు ప్రభుత్వం ఎందుకు తీసుకోవాలి? It is blowing hot and cold. It can be abused. ఎవరితోనైనా సరిపడకపోతే ఛార్జి షీటు పెట్టవచ్చు. తరువాత అతడు వచ్చి ఇన్ ఫ్లుయెన్స్ చేస్తే విత్ డ్రా చేస్తారన్న మాట. ఎటువంటి సందర్భాలలో ఛార్జి షీటు పెట్టి తరువాత విత్ డ్రా చేయాలనే దానిపై ఏమైనా జనరల్ పాలసీ ఉందా? ఏఏ పరిస్థితులలో ఏఏ కండిషన్సులో విత్ డ్రా చేస్తారు? లేకపోతే కావాలన్నప్పుడు ఛార్జిషీటు పెట్టడం, తరువాత విత్ డ్రా చేసుకోదలిస్తే విత్ డ్రా చేసుకోవడం అంతేనా?

మిస్టర్ స్పీకర్ :— ప్రశ్నకు సంబంధించిన సప్లిమెంటరీ అడగండి. జనరల్ పాలసీ విషయం వేరు.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట):— విత్‌డ్రా చేసుకోడానికి జారీ చేసిన జి. ఓ. టేబులుపై పెడతారా?

Sri E. Ayyapu Reddy (Panyam):— The Government must formulate a definite policy.

Mr. Speakar:— Formulation of principles on which cases can be withdrawn and prosecution can be launched is a separate question.

Sri Ch. Kasaiah (Kothagudem):— If this Government is convinced it can withdraw the previous Government's G. O. What is the opinion of the present Government on this matter?

మిస్టర్ స్పీకర్ :— వేసిన ప్రశ్నలకు జవాబు రాకుండానే ప్రశ్నలు వేసుకుంటూ పోతున్నారు.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :— ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. పోస్టుపోన్ చేసి మంత్రిగారో ముఖ్యమంత్రి గారో జవాబు చెబితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :— పోస్టుపోన్ చేద్దాం.

శ్రీ గౌతు లచ్చన్న :— ఎప్పటికి పోస్టుపోన్ చేస్తున్నది చెప్పాలి. ముందు ప్రాసిక్యూషన్ పెట్టవచ్చును అనుకోడం, తరువాత అక్కరలేదు అనుకోడం—ఇందుకు గల కారణాలు అడిగితే వేరే ప్రశ్న ఎందుకు? ఈ ప్రశ్నకు సంబంధించినదే కదా. ఇందులో ఉండే మంచి చెడ్డలు తెలుసుకోవాలంటే జనరల్‌గా కూడా తెలుసుకోవాలి. అది ప్రత్యేకమైన ప్రశ్న కానేరదు.

మిస్టర్ స్పీకర్ :— ఏఏ ప్రిన్సిపల్స్ మీద ప్రాసిక్యూషన్ పెట్టాలి. ఏఏ ప్రిన్సిపల్స్ మీద విత్‌డ్రా చేయాలి, దీనిపై ప్రభుత్వ పాలసీ కావాలంటే ఈ ప్రశ్నతో సంబంధం లేదన్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :— ఎందుకు సంబంధం లేదు? ముందు ఫైలు చేసారు. తరువాత విత్‌డ్రా చేసాం అన్నారు. ఇందుకు ఏ ప్రిన్సిపల్స్ ఫాలో అవుతారో తెలియనిదే ఈ కేసులో మంచి చెడ్డలు ఎట్లా తెలుస్తాయి?

మిస్టర్ స్పీకర్ :— ప్రాసిక్యూషన్ పెట్టి విత్‌డ్రా చేసారు. ఏ కారణాల వల్ల చేసారు? అది ఏ స్టేజిలో ఉందనేది ప్రశ్న. విత్‌డ్రా చేసేటప్పుడు ఏ ఏ ప్రిన్సిపల్స్ బట్టి చేస్తారనేది జనరల్ క్వశ్చన్.

శ్రీ గౌతు లచ్చన్న :— ఫైలు చేసి విత్‌డ్రా చేసినప్పుడు జనరల్‌గా ఏ ఏ ప్రిన్సిపల్స్ బట్టి చేస్తారో తెలియనిదే ఇది సరిగా చేసారో లేదో ఎట్లా తెలుస్తుంది?

Mr. Speaker— It does not arise.

Sri E. Ayyapu Reddy:— This is a very important question. Kindly postpone it and we request the Chief Minister to come and answer.

శ్రీ పి. సుందరయ్య :— ప్రశ్నను పోస్టుపోన్ చేయవచ్చును అనుకోండి. ప్రభుత్వం అంతా విచారించి లా డిపార్టుమెంటు ముందు పెట్టి అంతా చేసి ప్రాసిక్యూషన్‌కు ఫైలు చేసిన తరువాత కలెక్టరుకు రిఫర్ చేయడం ఏమిటి? ఇందులో ఇంటర్‌వీన్ కావడానికి కలెక్టరుకు ఉన్న అధికారం ఏమిటి? అంటే పై నుంచి హోం డిపార్టుమెంటు నుంచి ముఖ్యమంత్రిగారు ఆర్డర్లు పంపి కేసు విరమింపచేయడానికి కావలసిన కాగితాలు వేయించే ప్రయత్నం చేసారంటే They are inter-fering with the process of judiciary. ఈ విధంగా కోర్టుపై కంటెప్టు చేసినందుకు మాజీ ముఖ్య మంత్రిపై చర్య తీసుకోడం విషయం అట్లా ఉండగా ఈ ప్రొసీజర్ విషయం నేను ప్రశ్నిస్తున్నాను. మూడు లక్షలు మిగ్రింగి వేసాడని కేసు పెడితే సాక్ష్యాధారాలు లేవని చెప్పడానికి కలెక్టరుకు రిఫర్ చేసారంటే ఏదో లాభం పొంది చేసారని అనుకోవలసి ఉంటుంది. ప్రాసిక్యూషన్‌కు పెట్టిన తరువాత కోర్టు నిర్ణయించాలి కదా. ఏదో లాభానికి ఆశపడి జోక్యం చేసుకున్నట్లు స్పష్టంగా కన్పిస్తుంటే— హైకోర్టుకు పోయిందంటే మీరు చెప్పిన కారణాలు పనికి మాలిన కారణాలు అని లోయర్ కోర్టు చెప్పిన తరువాత ఎవరు హైకోర్టుకు వెళ్ళారు? గవర్నమెంటే వెళ్ళింది. అంటే ఏదో లాభం ఆశించి చేసినట్లుంది స్పష్టంగా. హైకోర్టు దీనిపై ఏమి తీర్పు ఇస్తారనేది వేరే విషయం. దుర్వినియోగానికి పెట్టిన ఇటువంటి కేసులలో ఇకముందైనా ఈ విధంగా చేయడం ప్రభుత్వం విరమించుకుంటారా? హైకోర్టు ముందున్న దానిపై తీర్పు వచ్చిన తరువాత మరల ప్రాసిక్యూట్ చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : — హైకోర్టులో కేసు నడుస్తున్నది కనుక తీర్పు అయ్యేవరకు ప్రభుత్వం ఏ విధంగాను జోక్యం చేసుకోదు.

Mr. Speaker : — I am postponing the question for to-morrow as the Chief Minister and the concerned Minister will be available to-morrow.

Leasing out of Govt. Building to the Owners of Ritz Hotel.

163—

*314 Q.—Sri D.K. Satya Reddy (Gadwal) :—Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) the circumstances that lead to leasing out of Government building to present Ritz Hotel;

(b) the terms of contract entered into for leasing out the building to the owners of Ritz Hotel;

(c) the date on which it was leased out; and

(d) whether the Government are taking steps to cancel the lease or for enhancement of lease amount proportionate to the plinth area and location of the building as in the case of other buildings leased out to private entrepreneurs

Minister for Roads and Buildings (Sri M. Manik Rao) :—

(a) The erstwhile Government of Hyderabad invited the management of Ritz Hotel at Bombay to run a western type of Hotel in order to attract foreign tourists in particular to Hyderabad. The building was leased out on 1st January, 1955.

(b) A copy of the Lease Deed entered with the Ritz Hotel management is placed on the table of the House.

(c) The Building was leased out to Ritz Hotel, Bombay on 1-1-1955.

(d) The building is leased out to the Ritz Hotel Management upto 30—9—1981. It may not be possible to cancel the lease until its currency is over. After expiry of this lease period, the Government may review and take appropriate action either to cancel or to continue the lease.

PAPER LAID VIDE

answer to (b) of L.A.Q. No. 384 (Starred)

Lease Deed

This Lease Deed made this the Fifth day of July, 1967 Between The Governor of Andhra Pradesh (hereafter) called "The Government" which expression shall where the context so admits include the successors in office and assigns of the one part. and the Ritz Private Limited, a private Company registered under the Indian Companies Act, 1913, and having its registered office at 199, Churchgate Reclamation Bombay (hereafter called the "Lessee" which expression where the context so admits include its successors and assigns) of the other part.

Whereas the Government building known as "Hill Fort Palace" at Hyderabad has taken by the lessee on lease upto 31-12-1969 for running a hotel-cum-guest house as per the lease deed executed between the Government and the lessee on the 16th day of November '59.

Whereas the Government and the lessee have agreed by mutual consent to revoke subsisting lease and to enter into fresh agreement on the terms and conditions mutually agreed upon;

Now this deed witnessed as follows :—

(1) that the lease deed entered on the 16th of November, 1959 between the lessee and the Government is cancelled to the extent of

the unexpired period of the said lease deed, and this present lease deed shall be deemed to have come into force on and from the 1st October, 1966.

(2) that in consideration of a sum of Rs. 38,900/- (Rupees thirty eight thousand and nine hundred only) to be deposited in the shape of cash or fixed deposit or "Government Securities" with the Executive Engineer, P.W.D. (R & B) Hyderabad Building Division No. 1, Hyderabad (hereinafter called the Executive Engineer) as per details given below and of the rent hereby reserved and of the covenants by the lesee herein containea, the Goverement hereby demises to the lessee for the purpose of running a hotel-cum-guest house, all that piece or parcel of land known as ' Hill Fort Palace" situated at Saifabad, Hyderabad, together with all the existing buildings and other appurtenances thereof, (and for greater clarity delineated on the plan annexed hereto), (hereinafter called the demised buildings and premises) for a term of fifteen years from the first day of October, 1966.

DETAILS OF THE DEPOSIT OF Rs. 38, 900/—

Advance rent for 3 months and deposit towards Municipal taxes for the demised buildings and premises Rs. 38,900/—

(3) The Lessee hereby convenants with the Government as follows : —

(i) that the lessee shall, during the terms hereby granted, pay to the Government the rent as fixed below regularly every month from the First day of October, 1966.

| Period. | Rent Payable per month. |
|---|---|
| 1-10-1966 to 30-9.1971 | Rs, 8,800/—(Rupees eight thousand and eight hundred only) |
| 1-10-1971 to 30-9-1976 | Rs. 10,000/—(Rupees ten thousand only) |
| 1-10-1976 to 30-9-1981 | Rs. 12,000/—(Rupees twelve thousand only) |

(ii) that the lessee shall pay the monthly rent for the demised buildings and premises in advance on the First day of Calender month in adition to all charges in respect of consumption of Electricity, Water-supply etc., which shall be Paid by the 10th of every month by the Lessee.

(4) that the lessee shall:

(a) bear, pay and discharge all existing and future taxes including Municipal Taxes. assessments and outgoings payable in respect of the demised buildings and premises by the 10th of the month following a demand by the concerned authorities;

(b) Keep the exterior and interior of the demised premises and all additions there to and the boundary wall and fences thereof and the

drains, soil and other pipes and sanitary and water apparatus and electrical fittings and fixtures thereof in good and tenable repair and condition.

(c) not make or permit to bo made under any circumstances any alterations and additions to the demised buildings and premises without the previous consent in writing of the Government or by the Executive Engineer. Provided always that if the lesses is permitted to make any alterations by the Government or the Executive Engineer, the lessee shall not claim any thing towards it nor shall the lessee claim any set-off or diminution of the reserved rent therefor and the lessee shall not be entitled to any compensation therefor nor shall the Government or the Executive Engineer similarly claim from the lessee enhanced rent on account of such alterations and additions.

(d) Permit the Government and their authorised officers or agents, with or without workmen or others at all reasonable times on giving one day previous notice to enter upon the demised buildings and premises and to view the condition thereof and upon notice being given by the Government or their authorised officers to repair within one month from the notice in accordence therewith:

(e) Use the demised buildings and premises only as a hotel-cum-guest house and not for and other purposes of trade.

(f) not assign, underlet or part with the possession of the demised buildings and premises or any part thereof without first obtaining the written sonsent of the Government or their authorised officer, or agents. Provided that the lessee may assign reasonable space of the demised buildings and premises, to hair dressers, book-stall keepers, tourists. travel agents, jewellers and curio dealers and for advertisement of Cinemas and other entertainments.

(g) On determination of the tenancy, deliver possession of the demised buildings and premises with all fixtures and additions thereto in as good a condition as they were where the lessee obtained possession thereof subject only to the changes caused by reasonable wear and tear or unforseen circumstances or for reasons beyond the control of the lessee.

(5) That the lessee shall, at the lesee's own cost, maintain the demised buildings and premises including sanitary and Electrical installations in good repair and habitable condition and carry out periodically minor repairs under the instructions or advice of the Executive Engineer,

(6) That the lessee shall permit such officers of the Government as htey may nominate in this behalf at all reasonable times, during the said term to enter upon the demised buildings and premises for

supervision and inspection with a view to enforcing proper standard of cleanliness, service, catering. proper facilities and other arrangements generally and carry out any instructions given by the said officers.

(7) that the lessee shall, in the matter of giving accommodation, give prefernce to such guests as the Government may recommend and charge them at such rates as may be fixed by the lessee in consultation with the Government.

(8) That the lessee shall run and maintain the hotel in such a way as to encourage and attract tourist traffic.

(9) The Government covenants with the lessee as follows: ..

(a) to carry all repairs to main walls, roof and foundations due to fair reasonable wear and tear and the decision of the Executive Engineer as to the necessity for such repairs shall be final.

(b) that the lessee paying the rent hereby reserved and observing and preforming the several covenants and stipulations herein on his part contained shall peaceably held and enjoy the demised buildings and premises during the said term without any interruption by the Government or any person rightfully claiming under or in trust for them

(10) Provided always and it is hereby expressly agreed by and between the parties hereto, as follows:—

(a) that if the rent hereby reserved or any part thereof shall be unpaid for fourteen days after becoming payable, whether formally demanded or not, or if any covenant on the lessee's part therein contained shall not be performed or observed, or if the lessee or other person in whom for the time being the term hereby created shall be vested, shall be adjudicated insolvent, then and in any of the said cases, it shall be lawful for the Government or their authorised officers at any time there-after to render upon the demised buildings and premises or any part thereof and thereupon this lease shall absolutely cease and determine but without prejudice to the right of action against the lessee in respect of action against the lessee in respect of breach of any of the covenants herein contained.

(b) that on 1-10-1981 it shall be open to both the Government and lessee to enter into fresh agreement for extension of lease, should any of them so desire:

(c) that without prejudice to the other rights and remedies of the Government, the Government shall be entitled to recover any sum that may, from times become due and payble by the Lessee, as if it were an arrear of land revenue.

It witness whereof Sri Krishnaswami, Special Seeretary, P.W.D Government of A.P. acting for and on behalf of and by the order and direction of the Governor of Andhra Pradesh, Sri Ramanatha Kapur, Director, Ritz Private Limited, in pursuance of the resolution dated 11th February, 1967 of the directors, acting for and on behalf of the lessee have hereunto set their hands on the date first above written.

signed and delivered by the above named in the presence of.

For&on behalf of and by the order Direction of the Governor of A.P.
Sd/- A. Krishnaswami.

Witnessess :

1. Sd/-
   Executive Engineer, P.W.D. (R&B)
   Special Division No. 1.
   Hyderabad (A.P).
2. Sd/-
   Assistant Engineer, P.W.D.,
   Special Construction
   Sub-Division. Hyderabad.

For&on behalf of the Ritz (P) Ltd., in pursuance of the resolution dt: 11th February, 1967 of the Board of Directors, acting for and on behalf of the lessee.
Sd/— Ramanatha Kapur.

Witnesses :—

1. Sd/—
   Manager. Ritz Hotel. Hyderabad.A
2. Sd/—
   Accountant, Ritz Hotel. Hyderabad.

Schedule :—

The Land and building including out-houses together with the fittings and fixtures (Plants of buildings and list of fittings and fixtures are enclosed) known as "Hill Fort Palace".

శ్రీ డి. కె. సత్యారెడ్డి :—మంత్రిగారిచ్చిన రిపోర్టు ప్రకారం 1955లో 9. 00. a.m. ఒకసారి, 1971 లో ఒకసారి, 1976లో యింకొక్కసారి రెన్యూ అయినది. ఇది కోటిరూపాయల విలువగల ఆస్థి. ఇంత చిన్న మొత్తానికి రెంట్ కి యిస్తున్నారంటే దీని వెనుక ఏదో గూడుపుటానీ వున్నట్లు కన్పిస్తున్నది. రోజుకు 8000 రూపాయలు ఆదాయము చూసుకున్నా నెలకు లక్షా 80 వేల రూపాయలు

వస్తుంది. కాని ఒకసారి రు. 800/లకు తరువాత రు. 10,000లకు తరువాత రు. 12,000లకు లీజుకు యిచ్చారు. దీనికి కారణము ఏమిటి?

శ్రీ యం. మాణిక్ రావు :—1955 నుంచి 59 వరకు రు. 1000 ల లీజుకు యిచ్చారు. అదే మేనేజ్‌మెంటువారు 10 సంవత్సరాల లీజుకు కావాలని కోరుటవల్ల ఆ విధంగా యివ్వడం జరిగింది. 1966లో మరల 15 సంవత్సరాల లీజుకు కావాలని కోరుటవల్ల మరల యివ్వడం ఆ విధంగా జరిగింది. ఈరోజున వారు చెప్పినట్లు రెంట్ తక్కువే. ఆ లీజున ఈ రోజున మార్చే పరిస్థితి లేదు

శ్రీ డి. కె. సత్యారెడ్డి :— 12,000 రూపాయల రెంట్ తక్కువే అని మంత్రిగారు కూడ ఒప్పుకుంటున్నారు. ఆ లీజును కాన్సిల్ చేసి ప్రశాసన సభ్యుల హాస్టల్ కోసమో ఎందుకు ఉపయోగించుకొనకూడదు? ఏదైనా ఆఫీసులు ఎందుకు పెట్టకూడదు ?

శ్రీ యం. మాణిక్ రావు :—ఇది చాల మంచి సలహా. అది ఇప్పుడు ఆలోచన చేయడమువల్ల లాభము లేదు. 1981 తరువాత చేస్తే మంచిది.

శ్రీ యస్. జయపాల్ రెడ్డి :— 1956లో నిర్ణయమైనదని అంటున్నారు. తరువాత ఈ మధ్య 1976లో రెన్యూ చేశారు. అంటే సంవత్సరం ఆరు నెలల క్రితము రెన్యూ చేశారన్నమాట. సత్యారెడ్డిగారు చెప్పినట్లు నెలకు లక్ష 80 వేల ఆదాయము వస్తుంది. అంటే దీని వెనుః ఏదో కుంభకోణము వున్నట్లు కన్పిస్తున్నది. దీనికి బాధ్యులు ఎవరో విచారిస్తారా? ఈ లీజును కాన్సిల్ చేయడానికి తరుణోపాయం ఆలోచిస్తారా? దీనిని గవర్నమెంటు గెస్ట్‌హౌస్‌గా ఎందుకు ఉపయోగించ కూడదు?

శ్రీ యం. మాణిక్ రావు :—1966-69 మధ్య ఏ ప్రభుత్వము వున్నదో జయపాల్ రెడ్డిగారికి తెలుసు. 1966లో 15 సంవత్సరాల లీజుకు యిచ్చారు. అది తక్కువ అని నేను మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగా వున్నపుడు దీనిని కాన్సిల్ చేయాలని కూడా చెప్పాను. 15 రోజులలోపల రెంట్ కట్టకపోతే ఆ అగ్రిమెంటును రద్దు చేయవచ్చును. వారు రెంట్ పే చేస్తారు.

శ్రీ పి. వెంకటరావు :—మరల 1981 తో రెన్యూ చేయవలసివుంటుంది. తక్కువ రెంట్‌కి లీజుకు యివ్వడం అన్యాయము అంటున్నారు కనుక అట్లా ఇవ్వము అని ఇప్పుడే ఇక్కడ కమిట్ అయితే మంచిది భవిష్యత్తులో ఇట్లా యివ్వడానికి వీలులేదని కమిట్ అయితే ఆఫీసర్ యిచ్చే పరిస్థితి వుండదు. ఆ విధంగా చేస్తారా?

శ్రీ యం. మాణిక్ రావు :—మంచి సలహా. ప్రభుత్వమాలోచిస్తుంది.

శ్రీ జి. లచ్చన :—ఇప్పుడు ఆలోచిస్తామంటే 1981లో వీరు వుండరేమో అని అనుకుంటున్నారేమో తెలియదు. లేటెస్టు రెన్యూవల్ ఎప్పుడు జరిగిందని. జయపాల్ రెడ్డిగారు అడిగారు. దానికి జవాబు రాలేదు. ఈ లీజును కాన్సిల్ చేయవచ్చునా? లేదా అనేది లా డిపార్టుమెంటును కాని అడ్వకేట్ జనరల్‌ని గాని అడిగారా, లేకపోతే అడుగుతారా?

Sri M. Manik Rao :—I am prapered to take the opinion of the Law Department. లాస్టు రెన్యూవల్ 1966 లో జరిగింది.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—రెంట్ కంట్రోల్ ఆక్టు క్రింద గవర్నమెంట్ ఏ బిల్డింగ్ ని అయినా రెక్విజిషన్ చేసుకొనే అధికారము కలిగివుంది. This building belongs to the Government. It has merely leased it out. Is the Government helpless to requition the building for its own purposes యం. యల్. ఏ లకు గాని, మంత్రులకు గాని ఏదైనా బిల్డింగ్ కావాలని తీసుకుంటే రు. 2010లు పే చేస్తున్నాము. రెంట్ కంట్రోల్ ఆక్టు క్రింద రిక్విజిషన్ అధికారం గవర్నమెంటుకు వుంది. లేకపోతే దానికి తగిన సవరణ తీసుకురండి. మేము సపోర్టు చేస్తాము. You bring an amendment and we are prepared to accept it.

Sri M. Manikrao —As suggested by the Member, I have already assured the House that I will be consulting the Law Department. I will ask the law Department to exmine this aspect also.

Sri S. Jaipal Reddy — Let him refer to the Advocate—General'

Sri M. Manikrao —I will refer to the Advocate-Genral only after consulting the Law Department.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు :—1969లో క్రితపు లీజు ఎక్స్పైర్ కావలసివుండగా మధ్యలోనే ఎందుకు రెన్యూ చేయవలసివచ్చింది? దానికి తోడు 15 సంవత్సరాలకు 12,000 రూపాయలకు లీజుకు యిచ్చారు అంటే ఏదో దీని వెనుక వున్నట్లు కన్పిస్తున్నది. బిల్డింగ్స్ అవసరం మనకు చాలా వుంది కదా. ఆ లీజును రద్దు చేసి ఎందుకు వెనుకకు తీసుకొనకూడదు? అట్లా పవరు లేదనుకొంటే సవరణ తీసుకువస్తే మేము సపోర్టు చేస్తాము. అట్లా సవరణ తీసుకువస్తారా? Will the Govenment come forward for cancellation of the lease by a piece of legislation.

శ్రీ డి. కె. సత్యారెడ్డి:—అప్పటి ప్రభుత్వము ఏమి చేసినప్పటికి ఈ ప్రభుత్వము ఆ అగ్రిమెంటును రద్దు చేయడానికి ఎందుకు చర్య తీసుకొనకూడదు? అవసరమైతే అయ్యపురెడ్డిగారు చెప్పినట్లు రెంట్ కంట్రోల్ ఆక్టుకు ఎందుకు సవరణ చేయకూడదు? రెంట్ తక్కువే అని మంత్రిగారు కూడ ఒప్పుకుంటున్నారు. మన బిల్డింగ్ ని మనము తీసుకొనడానికి ఎందుకు భయపడుతున్నారో తెలియడం లేదు.

శ్రీ యం. మానిక్ రావు :—ఇది ఎప్పుడో 1966 లో జరిగింది. లా 9. 10 a.m.
డిపార్టుమెంటుతో సంప్రదిస్తున్నాము. The Government is not going back to take the interest of the people.

Mr. Speaker :—You explore all possibilities in consulting the Law Department including amending the bill, if necessary.

Sri E. Ayyapu Reddy :—Everybody knows when the owner of a building wanted that building for his own occupation, he is entitled to go to the Court to get the tenant evicted. As owner of the building

what is the difficulty for the Government to get it evicted especially when Government is paying heavy rents ? మన మంత్రులకు కావలసిన భవనాలు మనం అద్దెకు తీసుకుంటున్నాము. మన అవసరాల కొరకు ఎవిక్ట్ చేయటానికి అవకాశం లేదని ఎందుకు అనుకుంటున్నారు ? రెంట్ కంట్రోల్ యాక్టు క్రింద చర్య తీసుకోవచ్చు కదా ?

శ్రీ యం. మాణిక్ రావు :—ఇది రెండు వైపులా చూడాలి. కోర్టుకు వెడితే పది సంవత్సరాలు పడుతుంది. అటు రెంట్ పోతుంది. ఇటు కాలం వేస్ట్ పోతుంది. లిటిగేషన్ పెట్టుకొంటే ఎన్నో కోర్టుల చుట్టూ సంవత్సరాల తరబడి తిరగాలి. If he goes to the Court, it will take much time and thereby he will be benefited. I am for it-how to take the building We can have one of the best hotels in our State and Govt. of India is giving money. I will take all possible steps.

శ్రీ జి. లచ్చన్న :—లీగల్ డిపార్టుమెంటు అభిప్రాయం, తీసుకుంటామని చెప్పారు. అది వారం రోజుల్లో మాకు తెలియజేస్తే సంతోషం.అలా తెల్పుతారా?

మిస్టర్ స్పీకర్ :—లీగల్ డిపార్టుమెంటుకు పంపాలి, వారి నుండి సమాధానం రావాలి. వారం రోజులు అంటే ఎలా ?

శ్రీ జి. లచ్చన్న :—లీగల్ డిపార్టుమెంటు మనది. కావాలనుకుంటే ఒక్క రోజులో తెప్పించవచ్చు. మేము అధ్యక్షులైన మిమ్మల్ని అడుగుతున్నాము. మీరు డైరెక్ట్ చేస్తే వారం రోజుల్లో సమాధానం తెప్పించవచ్చు.

Mr. Speaker :—How can I direct him to get the answer ?

శ్రీ జి. లచ్చన్న :—మీకు అలాంటి పవర్స్ లేవా ?

మిస్టర్ స్పీకర్ :—లీగల్ డిపార్టుమెంటు నుండి రావాలి కదా.

శ్రీ జి. లచ్చన్న :—మీరు వారం రోజులలోపు తెప్పించలేరా ? మీకు అధికారం లేదని చెప్పండి. వారం రోజులలోగా సమాధానం తెప్పించలేరా ?

మిస్టర్ స్పీకర్ :—లీగల్ డిపార్టుమెంటు అభిప్రాయం తెప్పిస్తామని మంత్రిగారు చెబుతున్నారు కదా.

శ్రీ జి. లచ్చన్న :-దానికి టైమ్ లిమిట్ పెట్టండి.

Sri M. Manik Rao :-I am voluntarilly agreeing as the Members have suggested to take the opinion of the Law Department. We are very clear about this. I cannot promise that I will get the opinion of the Law Department within a week or 10 days

శ్రీ జి. లచ్చన్న :—అనుభవాన్ని బట్టి అడుగుతున్నాను. మీకు రైట్ వుంది. మీరు తెప్పించగలరు.

Sri M. Manik Rao :—I have accepted to take the legal opinion as early as possible.

Sri Ch. Parasurama Naidu .—Is the Government incompetent to get the opinion within a specified date . . .

శ్రీ జి. లచ్చన్న :—ఈ సెషన్ లోగా తెప్పించగలరా ?

శ్రీ యం. మాణిక్ రావు :—సెషన్ లోగా అంటే తెప్పిస్తాము. వారం లోపు అంటే ఎట్లా ?

శ్రీ జి. లచ్చన్న :—గవర్నమెంటు చేయదలచుకుంటే ఏదైనా చేయవచ్చు. గవర్నరుగారి సంతకం నిమిషంలో తీసుకుంటారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—మంత్రిగారు ఈ సెషన్‌లోగా తెప్పించి మాకు అందజేస్తామన్నారు. సెషన్ అంటే 50 రోజులు వుండవచ్చు. ఆఖరి రోజు మాకు తెల్పవచ్చు. అలాకాక మాకు తిరిగి అడిగే అవకాశం కూడా వుండేట్లు ఇవ్వాలని మా అభిప్రాయం.

మిస్టర్ స్పీకర్ :—లా డిపార్టుమెంటు అభిప్రాయం తీసుకొని ఎడ్వకేట్ జనరల్ అభిప్రాయం తీసుకొని మరల సభ్యులకు కూడా అవకాశం వుండే విధంగా సమయం ఇచ్చి సభ్యులకు తెలియచేయండి.

Sri M. Manik Rao :—I agree to it.

(మంత్రిగారు 164వ ప్రశ్నకు సమాధానం ఇంగ్లీషులో చదవడం ప్రారంభించగానే).

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—తమరు ఎన్నిసార్లు చెప్పినా మంత్రులు తెలుగులో సమాధానాలు ఇవ్వడం లేదు.

మిస్టర్ స్పీకర్:— వారు తెలుగులో చదవలేమని చెప్పారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— తెలుగురాని మంత్రులు అయితే తప్ప తెలుగు మాతృభాషగా గల మంత్రులందరూ తెలుగులో సమాధానాలు చదివి తీరాలని తమరు చెప్పకపోతే అన్యాయం అవుతుంది.

మిస్టర్ స్పీకర్:— భాష విషయంలో ఇప్పుడు పార్లమెంటులో రభస జరుగుతున్నదికదా.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—పార్లమెంటులో అనేక భాషలు మాట్లాడే రాష్ట్రాల నుండి వచ్చినవారు వుంటారు కాబట్టి అక్కడి విషయం వేరు. కాని మన రాష్ట్రంలో మన మాతృభాష తెలుగు కనుక ఇక్కడ విషయం వేరు. తెలుగు వచ్చిన వారంతా తెలుగులోనే సమాధానాలు ఇచ్చితీరాలని తమరు రూలింగ్ ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:— తెలుగులో సమాధానాలు ఇవ్వాలని నేను ఇదివరకే రూలింగు ఇచ్చాను.

శ్రీ యం. మాణిక్ రావు:— నేను నిజాం కాలంలో చదివాను. ఇక్కడ తెలుగులో వున్నది చూచి చదవలేను మీరు అడిగ్గ సప్లిమెంటరీలకు తెలుగులోనే సమాధానాలు చెబుతాను.

శ్రీ పి. సుందరయ్య:— తెలుగులో చదవలేనప్పుడు తెలుగులో సమాధానం తయారుచేయించి ఆ కాపీలను సభ్యులకు అందచేస్తే సరిపోతుంది.

శ్రీ యం. మాణిక్ రావు:— నేను అలాగే అందచేస్తాను.

మిస్టర్ స్పీకర్:— డిపార్టుమెంటుల నుండి తెలుగులో సమాధానములు రాకుండా ఇంగ్లీషులోనే వస్తే నేను ఆ ప్రశ్నలను పోస్ట్‌పోన్ చేస్తాను. అన్ని ప్రశ్నలకు డిపార్టుమెంటులు అన్నీ తెలుగులో సమాధానాలు పంపాలి.

శ్రీ జి. అచ్చన్న:— అలా అని రూలింగ్ ఇస్తే అసలు సమాధానాలే ఇవ్వరు. అప్పుడు మేము ప్రశ్నలు వేసే అవసరం కూడా వుండదు.

Mr. Speaker:—I know that further steps I can take after that,

శ్రీ యం. మాణిక్ రావు:- తెలుగులో కాపీలు వున్నాయి. సభ్యులకు పంపిస్తాను.

Occupation of Road site Belonging to Ex-Dist-Board by the Sarpanch of Munugodu Village

164—

*2-R. Q.—Sri P. Govardhan Reddy (Munugodu) :—Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) the action taken on the letter from Sri P. Govardhan Reddy M.L.A. addressed to the then Chief Minister and Reveune Minister stating that the Sarpanch and his relatives of Munugodu Village had occupied the road site belonging to Ex-District Board and village site (Grama Kantam) and were selling the same at Rs. 70 per yard by making posts and that the constructions which were in-progress on the said land should be stopped and that the land should be surveyed by the Survey Department and the boundary stones should be fixed; and

(b) the steps taken by the P.W.D. Engineering Department on the request made by Sri P. Govardhana Reddy, M.L.A., to shift the present P.W.D. Road as the same is passing by the side of the Harijan Houses to the boundaries of theEx D.B. road so that the road passes throughthe vacant land which is away from the Harijan houses?

Sri M. Manik Rao:—

(a) Sir, there was a letter addressed to the then Chief Minister on the subject by the member. There was also a letter in this regard addressed to the then Minister for Revenue, copy marked to the former minister (P.W.D).. On these references telegraphic instructions were issued to the Collector, Nalgonda to stay the entire construction work. The Chief Engineer (R&B) was also asked to send survey

party and to survey the entire area and fix up boundaries of Government land. It is reported that the construction on the Government land was stopped on 4-1-1978 and the survey has also been completed by the Revenue Department.

(b) It is not considered necessary to shift the existing road at present as there is no hindrance to the traffic. Since the available land width from the centre of the road on southern side is 33 feet, there will not be any problem for future widening or improvement of the road also.

శ్రీ సి. జంగారెడ్డి:— ఇది ఆర్ అండ్ బి కి ఎలా వచ్చింది? ఎవిక్షన్ నోటీసెస్ కలక్టర్లు ఎన్ని యిచ్చినా వాటి అమలు జరగడం లేదు. మా జిల్లాలో 9-20 a.m. చాలా వుదాహరణలు వున్నవి. ఈ విషయములో దిపోర్టుు తెప్పించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ యం. మాణిక్ రావు:— రోడ్డుకు సంబంధించింది. అందుకని ఆర్ అండ్ బి కి వచ్చింది. డైవర్షన్ కొరకు గౌరవ సభ్యులు ప్రశ్న అడిగారు. దానికి జవాబు యిచ్చాను.

## Requirement of water in Visakhapatnam

165—

* 605 Q.—Sri Bhattam Srirama Murthy (Paravada): —Will the Minister for Municipal Administration be plesed to state:

(a) the quantity of water required for Visakhapatnam town;

(i) for drinking water purposes;

(ii) for industries;

(b) the quantity of water available for supply now; and

(c) the manner in which the Government propose to meet the full and future requirements on account of both?

పురపాలక శాఖామాత్యులు (శ్రీ వి. నాగేశ్వరరావు):—

(ఎ) త్రాగేనీటి సరఫరాకు 12.75 మిలియను గ్యాలన్లు, పరిశ్రమలకు 13.2 మిలియను గ్యాలనుల నీరు అవసరమవుతుంది.

(బి) ప్రస్తుతానికి 19.4 మిలియను గ్యాలనులనీరు సరఫరా అవుతున్నది. 1978, డిశంబరు ఆఖరు నాటికి పూర్తి కాగలదని ఆశించబడుతున్న మేఘాద్రిగడ్డ పథకం క్రింద వడపోత ప్లాంటును పూర్తిచేసిన తరువాత మరో 3.5 మిలియను గ్యాలనుల నీరు లభ్యమవుతుంది.

(సి) మేఘాద్రిగడ్డ పథకం క్రింద వడపోత ప్లాంటు పూర్తయిన తరువాత గృహావసరాలకు కావలసిన మొత్తం 12.75 మిలియను గ్యాలన్ల

నీటిలో 10.8 మిలియను గ్యాలన్లవరకు లభ్యము కాగలదు. ప్రస్తుతం పరిశ్రమలకు అవసరమైన నీరు పూర్తిగా సరఫరా చేయబడుతున్నది. విశాఖపట్నం టౌను భవిష్యత్తు అవసరాలు తీర్చేందుకు, గోదావరి జలాలను విశాఖపట్నం టౌనుకు మళ్ళించే పథకం ప్రాథమిక దశలో వున్నది. అది పరిశీలించబడుతున్నది.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— అధ్యక్షా, వారు చెప్పినదానిని బట్టి గోదావరి నీరు వచ్చేవరకు విశాఖపట్టణం అవసరాలు తీర్చడం కష్టం అనిపిస్తుంది. కాబట్టి తొందరగా ప్రయత్నం చేసేదానికి మీ డిపార్టుమెంటు తరఫున ఏమైనా ప్రయత్నం చేస్తారా ?

శ్రీ వి. నాగేశ్వరరావు :— ప్రయత్నాలు చేస్తున్నాం. 2 మిలియన్ల గ్యాలన్ల నీరు విశాఖపట్టణానికి వేరుగా ఏర్పాటు చేసేదానికి చర్యలు తీసుకోబడినవి. తాడివూడి రిజర్వాయరు నుండి యింకొక రెండు మిలియన్ల గాలన్ల నీరు సరఫరా చేయడానికి రెండు బావులు ఏర్పాటు చేయబడినవి. ఒక్కొక్క బావి నుండి 5 లక్షల గ్యాలన్ల వూట వస్తుంది. గోస్తానది దగ్గర మద్దివలస నుండి రెండు మూడు బావులు ఏర్పాటు చేయబడినవి. వాటి నుండి ఒకటిన్నర మిలియన్ల గ్యాలన్లు వస్తుంది. మొత్తం కలసి విశాఖపట్నం టౌనుకు మంచినీటి అవసరాన్ని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. కనుక మంచి నీటి సరఫరా విశాఖ పట్నముకు సంబంధించి ప్రస్తుత ఏర్పాట్ల వల్ల మూడు నాలుగు నెలల్లో పూర్తి అవుతుంది. ఇప్పటికి యిండస్ట్రీస్‌కు 12.75 మిలియన్ల గ్యాలన్లు సరఫరా అవుతున్నది. పరిశ్రమలవరకు పూర్తిగా యింతవరకు వున్న పరిస్థితులలో నీరు అందజేస్తున్నాము.

శ్రీ కె. గోవిందరావు(అనకాపల్లి) :— స్టీలు ప్లాంటు గురించి కేంద్రం ఒక గట్టి వాగ్దానం చేసినట్లు పత్రికలో వచ్చింది. దానికి అవసరమైనటువంటి నీటి సప్లయి గురించి ప్రభుత్వం ఏమి ఆలోచన చేస్తున్నది ?

శ్రీ వి. నాగేశ్వరరావు :—స్టీలు ప్లాంటు గురించే గాకుండా టౌనుమ దృష్టిలో పెట్టుకుని గోదావరీ జలాల మళ్లింపు విషయంలో మూడు నాలుగు కార్యక్రమాలు వున్నవి. ఆ కార్యక్రమాలకు సంబంధించి ఎస్టిమేట్స్ చేసి రెడీగా వున్నవి. స్టీలు ప్లాంటుకు ఎంత నీరు అవసరమనేది తేలిన తరువాత తతిమ్మావి అన్ని మీట్ కావడానికి వీలుంటుంది. అవి అన్ని తేలిన తరువాత యీ మూడు పథకాల ద్వారా నీటిని సప్లయి చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయడానికి, వీలుంటుంది.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—యాజిటిక్‌గా విశాఖపట్నం టౌనులో తరచుగా వాటరు సప్లయి బ్రేక్‌డౌన్ వస్తున్నది. దానివల్ల యిబ్బంది కలుగుతున్నది. ఎటువంటి యిబ్బంది లేకుండా తొందరగా చర్య తీసుకుంటారా ?

శ్రీ వి. నాగేశ్వరరావు :— అలాగే తీసుకుంటాము.

శ్రీ ఎస్.ఎస్.ఎన్. రెడ్డి (విశాఖపట్టణం-2):—విశాఖపట్టణములో పరిశ్రమలకు నీరు సరఫరా చేస్తున్నారు. కాని ప్రజలకు నీరు సరఫరా కావడంలేదు.

రానురాను ప్రతి నెలా నీటి సరఫరా తగ్గిపోతున్నది. ఇప్పుడు నీరు సప్లయి అవుతున్న అనేక ప్రాంతాలలో నీరు సప్లయికాక ప్రజలు యిబ్బందులకు గురి అవుతున్నారు. భాట్టం శ్రీరామమూర్తి గారు చెప్పారు. గోస్తానది గంభీరం, తాడిపూడి ప్రాంతాలలో ఎక్కడైతే పంపింగ్ జరుగుతున్నదో అక్కడ సరిగా చేయకపోవడం వల్ల వారానికి ఒకటి రెండురోజులు నీటి సప్లయి లేకుండా పోతున్నది. వందలాది స్త్రీలకు మూడు నాలుగు రోజుల నుంచి నీరు దొరకని పరిస్థితులు వున్నవి. మంత్రిగారు విశాఖపట్నం వచ్చినప్పుడు చెప్పటం జరిగింది. వాటరు డిస్ట్రిబ్యూషను పద్ధతి యిం నీర్లకు తెలియకపోవడం వల్ల యిబ్బంది కలుగజేస్తున్నారు. మంత్రిగారు దానిగురించి ఆలోచించాలి. మంత్రిగారు చెప్పినట్లు మేఘాద్రిగడ్డ నుండి ఫిల్టరు బెడ్ పూర్తి అయితే 8, 5 మిలియన్ల గ్యాలన్లు వస్తుంది. ముద్దిగలన, గోస్తానది, తాడిపూడి ఊటలద్వారా నీరు సప్లయి అవుతుందని చెప్పారు ఈ స్కీములు ఎప్పటికి పూర్తి చేస్తారు ?

శ్రీ వి. నాగేశ్వరరావు :— గౌరవసభ్యులు మొన్న విశాఖపట్నములో నాతో చర్చించారు. ఆ విషయాలు నాకు సూచించారు. వారికి యినస్ట్రక్షన్సు యివ్వడం జరిగింది. లీకేజ్ లేకుండా పైపు లైను సక్రమంగా వుండేట్లు చూడమని చెప్పడం జరిగింది. నీటిని బాగా వుపయోగపడే విధంగా చేయాలని ఆదేశాలు యివ్వడం జరిగింది. బావుల్లో నీరు తతిమ్మా విషయాలు ఆరు నెలల్లో డిశంబరు ఆఖరుకు-పూర్తి అయి ఎటువంటి యిబ్బందులు లేకుం వుండే ఏర్పాట్లు జరుగుతాయి.

Sri S. Jaipal Reddy ;—The Leader of the House Chief Minister, is not present in the House. It has been the convention that the Leader of the House should make it convenient to be present inthe House.

(*a*) whether there is any proposal to construct an anicut on Rapur River in Nellore district to store and divert water for the purpose of Irrigation to Ananthamadugu, Palur, Rajupalem, Vemulachedu, Nalabotlapalli, Thokalapudi, Lingasamudram, Thippireddipalli, Sydapuram, Thurupupundla and other villages ;

(*b*) the estimated cost of the project ;

On Demise of Sri Javvadi Lakshmayya Former M. L. A,

Sri Tentu Lakhmu Naicu, Former M. L. A.

(*c*) when will the execution of the project be commenced ;

(*d*) whether the Minister for Medium Irrigation has received a representation from Mr. N. Sreenivasul Reddi, M. L. A., in 1978 to take up this project ; and

(*e*) if so, the action taken ?

A.—

(*a*) No, Sir.

(*b*) Does not arise.

(*c*) Does not arise.

(*d*) Yes, Sir.

(*e*) The representation has been sent to the Chief Engineer (M.I.), for a detailed report.

BUSINESS OF THE HOUSE

Mr. Speaker:—Questions are over. Now the Condolence Motions.

Sri S. Jaipal Reddy:—We have sent a number of Short-Notice questions during the last 15 days. But not a single short-notice question has been posted.

Mr. Speaker:—They are coming tomorrow or day after.
మీరు కూడా ఇకముందు నుంచీ తెలుగులోనే మాట్లాడాలి. అలా అని మనం ఒక సాంప్రదాయం పెట్టుకున్నాం.

Sri S. Jaipal Reddy:—The convention is applicable only to the Government because the Government has a machine at its disposal. But the Member has no such machine at his disposal.

మిస్టర్ స్పీకర్:—కన్వెన్షన్ అందరికీ వర్తిస్తుంది, కనుక మీరు కూడా తెలుగు లోనే మాట్లాడాలి.

CONDOLENCE MOTION

On Demise of Sri Javvadi Lakshmayya and Sri Tentu Lakshmu Naidu, Former MLAs.

Dr. M. Channa Reddy:—I will take the two Resolutions together, Sir.

Sir, I beg to move:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Javvadi Lakshmayya, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the Members of the bereaved family".

and

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Tentu Lakshmu Naidu, a former Member of the Andhra

Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

Mr. Speaker:—Motions moved.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—అధ్యక్షా, శ్రీ జవ్వాది లక్ష్మయ్యగారు పశ్చిమగోదావరి జిల్లాలో పెనుగొండతాలూకాలో 30 సంవత్సరాలుగా ఏకైక నాయకుడుగా ఉంటూ అనేక ప్రజాసంస్థలలో పనిచేస్తూ కోపరేటివ్ బ్యాంకుకు వరుసగా 15 సంవత్సరాలు అధ్యక్షులుగా ఉండి, జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షులుగా ఉండి అనేక సంస్థలతో సంబంధం పెట్టుకొని పని చేసినవారు రాష్ట్ర శాసనసభకు రెండు పర్యాయాలు సభ్యులుగా ఉండి సేవ చేసినారు వారు ఎంతో ఉదారమైన మనసుతో ఎన్నో దానాలు చేసినారు అక్కడ ఉన్న కన్యకాపరమేశ్వరి కాలేజికి, నర్సాపురం కాలేజికి పెద్ద మొత్తాలు విరాళం ఇచ్చి విద్యాసంస్థల పట్ల వారికి గల ఆసక్తిని ఈ విధంగానే తెంతు లక్ష్మునాయుడుగారు శ్రీకాకుళం జిల్లాలో చాలా ప్రముఖమైన వారు. శాసనసభలో సభ్యులుగా ఉంటూ సేవచేస్తూ, కోపరేటివ్ ఉద్యమంలో జిల్లాపరిషత్తులో సన్నిహిత సంబంధం కలిగివుంటూ ఈమధ్యనే హఠాత్తుగా మరణించడం ఆ జిల్లాకు, మనరాష్ట్రానికి తీరని నష్టం. వారిద్దరి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ ఈ సంతాప తీర్మానం ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :-అధ్యక్షా, జవ్వాది లక్ష్మయ్యగారు సహకారరంగంలో మన రాష్ట్రస్థాయిలోనే పేరుప్రఖ్యాతులు సంపాదించిన నాయకుడని తమకు తెలుసు. వారు చాలా మంచి సంప్రదాయాలు కలిగినటువంటివారు. వారు ఎంతో పెద్ద మనిషి తరహాగా పెద్దవాళ్ళు, చిన్నవాళ్ళు అనే తేడా లేకుండా అందర్ని ఎంతో ఆప్యాయతతో, సన్నిహితంగా చూసేవారు. అందరి మంచి చెడ్డలు తెలుసుకునేవారు. ఎంతో ఉన్నతమైన సాంఘికసేవా దృక్పథం కలిగిన పెద్దలు. వారు గత 40 ఏళ్ళ నుండి ప్రజా జీవితంలో కోపరేటివ్ రంగంలోనే కాకుండా విద్యాసంస్థలకు, సాంఘిక సేవా కార్యక్రమాలకు యథాశక్తి ప్రజలకు సేవచేసినవారు. శాసనసభలో కూడా వారు చాలా హుందాగా మాట్లాడేవారు. వారు ఎంతో గౌరవంగా ఎలాంటి పార్టీ వైషమ్యాలు లేకుండా ప్రవర్తించిన పెద్దలు. వారి మరణంపట్ల సభా నాయకులు ప్రతిపాదించిన తీర్మానాన్ని ప్రతిపక్షం తరఫున హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నాను. తెంతు లక్ష్మునాయుడుగారు విద్యార్థి దశ నుండి కూడా ప్రజా కార్యక్రమాలలో పాల్గొన్నవారు. వారి మరణం వారి జిల్లాకు తీరని లోటు. వారు చాలా ఉదారమైన వ్యక్తి. ఏ విషయంపైనైనా అభిప్రాయం చెప్పవలసి వచ్చినప్పుడు నిర్మొహమాటంగా చెప్పేవారు. ఆయన ఏ కార్యమునకు పూనుకున్నప్పటికి అది జయప్రదముగా సాగించే వరకు పట్టు విడువకుండా పనిచేసే తత్వము కలిగినవ్యక్తి. చాలా ప్రమాదమైన జబ్బు పడినప్పుడు ఆ జబ్బులోనే మరణిస్తాడు అనుకున్నా భగవండు ఆ జబ్బు నివారణకు అవకాశం కలిగించాడు. ఆయన ఇండియన్ మెడికల్ ఇనిస్టిట్యూట్ లో చికిత్స పొందనతరువాత జబ్బు నయము అయినది అనుకున్నప్పుడు

గుండెపోటుతో మరణించారు. 17వ తేదీన హైదరాబాదులో నాతో మాట్లాడినప్పుడు 20 తేదీ జిల్లా పార్టీ సమావేశానికి వస్తానన్నారు. కాని కారణాంతరాల వల్ల రాలేకపోవడం. 21వ తేదీ మన యమ్.ఎల్.ఏస్. హాస్టలు భవనములోనే స్నేహితులతో మాట్లాడుతూ కూలిపోవడము, చనిపోవడం జరిగింది. ఇది చాలా దురదృష్టకరమైనది. ఆయన మరణం ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాకు తీరని లోటని మనవి చేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ప్రతిపక్షము తరపున సానుభూతి తెలియచేస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (పరవాడ) :— పెద్దలు జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారు మంచితనానికి మరోపేరు దాన ధర్మాలకు బాగా పేరుపడిన మనిషి. చాలా ఉత్తముడు. చాలా పెద్ద మనిషి ఎంతోమందిని గౌరవించాడు, ఆయన ఎంతోమందిని ఆదరించాడు. శాసన సభ్యుడిగా లేక ప్రజారంగములో ఆయన అపూర్వమైన సేవ చేసిన మనిషి. ఆ మహామనిషి ఈమధ్యనే దివంగతులయ్యారు. చాలా విచారం చాలా విషాదకరమైన విషయము మిత్రులు తెంటు లక్ష్మునాయుడుగారు సౌత్ ఈస్టు ఉద్యమములో ఎన్నో సంవత్సరములు పనిచేసిన మనిషి. రైతు రంగములో కాకలు తీరిన ప్రజాసేవకుడు: నిష్కలంక ప్రజాసేవ చేసిన మనిషి. ఎప్పుడైనా ఆయన అనుకున్న ఆశయము కోసము పోరాడడలో ముందంజవేసే మనిషి. అవకాశం కోసం, అధికారం కోసము అర్రులు చాచిన మనిషి. అవసరమైతే అంతటిని, ఒడ్డి, మొత్తము అంతా త్యాగము చేసయినా సరే తన లక్ష్యము కోసము పని చేయాలన్న పట్టుదల కలిగిన కార్యకర్త. చాలా ఉత్తముడు. చాలా దీక్షాపరుడు, ప్రజాసేవాతత్పరుడు. ఆయన మరణము ప్రజాసేవా రంగములో ఉన్న యువకులందరికీ ఎంతైనా దుఃఖకరమైన విషయము. వారిద్దరి మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి సుందరయ్య :—అధ్యక్షా, శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారు, శ్రీ తెంటు లక్ష్మునాయుడుగారి మరణానికి సభా నాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మా పార్టీతరపున బలపరుస్తూ వారిద్దరి మరణానికి సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడు, శ్రీ తెంటు లక్ష్మునాయుడుగార్ల మరణము పట్ల సభానాయకుడు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మా పార్టీ తరపున హృదయపూర్వకంగా బలపరుస్తూ ఆ ఇద్దరి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నాను

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారు చనిపోయేటప్పటికి వారి వయస్సు 77 సంవత్సరములు. వారు కేవలం రాజకీయాలలోనే కాకుండా బహుసాహిత్యవేత్త. వారు అనేకమంది కవులను ఆదరించారు. పుస్తకములు రచించిన అనేక మందికి బహుమతులు ఇచ్చారు.

కళాపోషణ చేశారు. అంతేకాకుండా పెనుగొండ గ్రామ పంచాయతీకి 30 సంవత్సరములు అధ్యక్షులుగా ఉండి అక్కడి ప్రజలకు అనేక సౌకర్యములు కలుగచేసారు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా వారు నర్సాపురం, పెనుగొండలలో కాలేజీలు పెట్టడానికి కూడా వారు ఇతోధికంగా సేవచేశారు. మన శాసనసభలో రెండు పర్యాయములు సభ్యులుగా ఉన్నారు. వారు 1967 నుంచి 1972 వరకు సభ్యులుగా ఉన్నప్పుడు నేను కూడా అక్కడ సభ్యుడిగా ఉన్నాను. వారు ఎక్కువగా శాసనసభలో మాట్లాడే వారు కాదు గాని ఎప్పుడైనా ముఖ్యమైన విషయము వచ్చినప్పుడు మాత్రము ఖచ్చితముగా ఆయనకున్న అభిప్రాయాలను పార్టీతో నిమిత్తము లేకుండా చెప్పేవారు. వారు పూర్వకాలానికి చెందిన జస్టిస్-కాంగ్రెసు పార్టీలను సమన్వయము చేసిన వ్యక్తులు. వారు నిండు జీవితాన్ని అనుభవించారు. వారు చనిపోవడం గురించి కేవలం విచారించనవసరం లేకపోయినా వారు చనిపోయినందువల్ల నా సానుభూతి వారి కుటుంబానికి తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ఎ. ఎన్. శుక్త (హరిచంద్రాపురం):—శ్రీ తెంటు లక్ష్మునాయుడుగారు బొబ్బిలి తాలూకాలో చాలా ప్రముఖ వ్యక్తి. ఆయన రెండుసార్లు శాసన సభ్యులుగాను, జిల్లాపరిషత్తు వైస్-ఛైర్మన్‌గాను కూడా ఉన్నారు. చాలా రైతు పోరాటాలలోను, కార్మికుల విషయంలోను ఆయన నాయకత్వం వహించారు. ఆయన ఆ ప్రాంతములో ఎదురులేని మనిషిగా ప్రఖ్యాతి గాంచారు. నాకు వారితో గత ఆరు సంవత్సరాలుగా సన్నిహిత సంబంధం ఉంది. ఆయన ప్రతి విషయంలోను చొరవ తీసుకొనే వ్యక్తి. ఆయన మరణం శ్రీకాకుళం జిల్లాకు, ముఖ్యంగా బొబ్బిలి తాలూకాకు తీరని లోటని మనవిచేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని సపోర్టు చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

شری امان اللہ خان (چندرائن گٹہ) : جناب اسپیکر صاحب - ابھی چیف منسٹر صاحب نے جو قرارداد تعزیتیں شری جواڑی لکشمیا اور شری ٹینٹو لکشما نائیڈو کے متعلق پیش کیں ھیں اور اس تعلق سے معزز اراکین اسمبلی نے جذبات کا اظہار کیا میں بھی اپنے آپ اون جذبات سے وابستہ کرتے ہوئے اپنے اور اپنی پارٹی کی جانب سے ان کے پسماندگان سے گہری ہمدردی کا اظہار کرتا ہوں ۔

శ్రీ సిహెచ్. శ్యామలరావు (చీపురుపల్లి):—అధ్యక్షా, మాజీ శాసన సభ్యులు స్నేహ పాత్రుడు అయిన తెంటు లక్ష్మయ్యనాయుడుగారు ఆకస్మికంగా మరణించారు అన్న వార్త మాకు దిగ్భ్రాంతిని, అత్యంత విచారాన్ని కల్గించింది. కొంత కాలముగా ఆయన అనారోగ్యముగా ఉన్నప్పటికి పెద్దల సలహాలను పెడచెవిని పెట్టి, డాక్టర్ల హెచ్చరికలను కూడా లెక్కచేయక ప్రజాహిత కార్యక్రమాలను చేయాలనే పట్టుదలతో హైదరాబాదు వచ్చి ఇక్కడే కన్ను మూయడం ఆయన యొక్క నిష్కలంక సేవానిరతికి ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. శాసనసభ్యులుగా ఆయన ఆంధ్ర దేశానికి సుపరిచితులే. కాని శ్రీకాకుళం జిల్లా వాసిగా ఆయన మాకు చిరపరిచితుడు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో

కొందరివలె ఆయన అత్యున్నతమైన పదవులు అధిష్ఠించక పోవచ్చు. రాజకీయంగా అఖండంగా రాణించకపోవచ్చు కాని లక్ష్మునాయుడు గారి వ్యక్తిత్వానికి ఒక ప్రత్యేక స్థానము ఉండేది. ఆయనకు ఎవరితోటి వివాదములేదు. విభేదము లేదు. సహనానికి, సౌశీల్యానికి మారుపేరు పొందిన మానవతావాదిగా ఆయన ప్రసిద్ధి కెక్కారు. ఆయన లేని లోటు ఆంధ్ర దేశానికి ఎంతో ఉన్నా ముఖ్యంగా ఆయన మరణంతో శ్రీకాకుళం జిల్లా రాజకీయ పీఠము నుండి ఒక అమూల్యమైన రత్నము రాలిపోయిందని చెప్పాలి. ఈ సందర్భముగా వారి మరణానికి నా సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని ప్రకటిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని పరమేశ్వరుని ప్రార్థిస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు:—అధ్యక్షా, మిత్రులు జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారి గురించి నాకు అంతగా తెలియకపోయినా వారి పేరు ప్రతిష్టలు చాలా వరకు విని ఉన్నాను. మిత్రులు చెప్పిన వారి గుణగణాలతో నేను ఏకీభవిస్తున్నాను. ఇంక లక్ష్మునాయుడు గారు నాకు బాగా తెలుసు. గత శాసనసభలో నా నాయకత్వములో ఉన్న గ్రూపులో ఆయన సభ్యులు. అంతేగాక 1962 నుండి 1972 వరకు కూడా ఆయన శాసనసభ్యుడిగా ఉన్నారు. చిన్నతనం నుంచి కూడా ఆయన సౌమ్యవాది, మంచి కార్యకర్త. సోషలిస్టుగా ఆయన ప్రజారంగములో ప్రవేశించారు. ప్రవేశించిన నాటి నుంచి నిరంతరము ప్రజాసేవ కృషి చేసి ప్రజలయొక్క ఆదరము పొందారు. ఆయన పెద్దగా చదువుకోకపోయినా ప్రజలయొక్క ఆదరాభిమానాలను పొంది వ్యవహారము చేసిన మనిషి, ఆయన యొక్క ధైర్యసాహసములకు సాటిలేదు. ఏ కార్యాన్నయినా చేపట్టినపుడు దానిని పూర్తి చేసేవరకు, ఎన్ని అడ్డంకులు వచ్చినా, కృషి చేసిన మనిషి. ఆయనను ధీరుడని చెప్పవచ్చు. ఆ ప్రాంతానికి ఒక హీరోగా వ్యవహారము చేసిన మనిషి. ఎన్నో శక్తులు ఏకమయి లక్ష్మునాయుడిగారి కార్యములకు అవరోధములు కల్పించి, ద్వేషించి అణచడానికి ప్రయత్నించినప్పటికి ఆయన ఏమాత్రము లక్ష్యపెట్టకుండా ధైర్యముతో విజయాన్ని సాధించిన మనిషి. బొబ్బిలిలో ఈ మధ్య జరిగిన సంతాప దినానికి అనేక వేల మంది జనము వచ్చారు. ఎంతమంది వచ్చారో కూడా చెప్పలేము. ఆ సంతాప సభలో అక్కడికి వచ్చిన ప్రజలు ఆయన యొక్క జీవితాదర్శములను అమలు చేస్తామని చెప్పి శపథము చేశారు. వారియొక్క ఆత్మకు శాంతి కలగాలని, మిత్రులు చెప్పిన దానితో ఏకీభవిస్తూ శెలవుతీసుకుంటున్నాను.

10-10 a.m. శ్రీ ఎస్. చార్లెస్ :—అధ్యక్షా, కీ. శే. జవ్వాది లక్ష్మయ్యగారు పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండ తాలూకాలో పుట్టి ఆయన పశ్చిమ గోదావరి జిల్లాలోనే కాకుండా ఆంధ్రదేశానికి అమూల్యమైన సేవ చేశారు. వారు పేదల పాలిట పెన్నిధిగా మా జిల్లాలో పేరు పొందారు. పశ్చిమ గోదావరి జిల్లా సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులుగా చాల కాలం పనిచేసి తద్వారా పేదలకు చాలవరకు వారియొక్క అమూల్యమైన సేవలు అందించి పేదల పాలిట పెన్నిధిగా

పేరు పొందారు. అటువంటి ప్రజాసేవకుడు, ప్రజాభిమాని మరణించడం ఆంధ్ర రాష్ట్రానికే కాకుండా మా జిల్లాకు చాలా తీరని లోటు అని మనవి చేస్తున్నాము. డా. చెన్నారెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు :—అధ్యక్షా, ఈ రోజు ముఖ్యమంత్రిగారు జవ్వాది లక్ష్మయ్య, టెంతు లక్ష్మునాయుడు మరణమునకు సంతాప తీర్మానము ప్రవేశపెట్టారు. జవ్వాది లక్ష్మయ్యగారితో 1952 నుంచి నాకు పరిచయం వున్నది. వారు చాల పెద్దలు నిజాయితీ గల వ్యక్తి. రాష్ట్రంలో చాల పెద్దవారుగా చలామణి అయ్యారు. అనేక రంగాలలో వారు సేవ చేసినారు. లక్ష్మునాయుడుగారు శ్రీకాకుళం జిల్లా వాస్తవ్యులు. వారి మరణం నాకు ఆశ్చర్యం కలిగించింది. 7 గంటలకు నా యింటికి వచ్చి కలవడానికి ప్రయత్నం చేస్తే కలవడానికి వీలులేక వెళ్ళిపోయారు తరువాత గం. 8-05 ని. లకు వారు పోయినారని తెలిస్తే ఆశ్చర్యం కలిగింది. సుమారు 25 సంవత్సరాల నుంచి వారితో కలిసి సోషలిస్టు ఆర్గనైజేషనులో పని చేస్తూ వుండే వాళ్ళం. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి అనేక రైతు కార్యక్రమాలలో పని చేసినారు. షుగర్ కేన్ గ్రోయర్స్ యొక్క సమస్యల పరిష్కారానికి సంబంధించి వారి దగ్గరకు వెడితే వారు తగినవిధంగా చెప్పేవారు. అనేక వైద్యాలు చేయించుకొని కొద్ది కాలం పాటు ప్రజా సేవ చేయడానికి అవకాశం కలుగుతుందని ఆశించాము. విశాఖపట్టణం జిల్లాలో శ్రీకాకుళం జిల్లాలో అనేక రకాలుగా పని చేశారు. ఈ రెండు జిల్లాల వారికి తమ కార్యకర్తను కోల్పోయినందుకు విచారం కలిగింది. వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తున్నాను.

శ్రీ వి. రంగారావు (బందరు) :—అధ్యక్షా, జవ్వాది లక్ష్మయ్యగారు ఒక్క పశ్చిమ గోదావరి జిల్లాకే కాకుండా కృష్ణా జిల్లాకు కూడ కావలసిన వారు. అనేక మందితో బాగా సంబంధం ఉన్న వారు. కూలి జనం యింటిలో వివాహం చేసుకోవాలన్నా, మంచి చెడు కావాలన్నా వారిని అర్థించడం, వారు కూడ లేదు అనకుండా దానం చేసినటువంటి దానశీలురు. అటువంటి వ్యక్తి మరణానికి చింతిస్తూ సభానాయకులు తెచ్చిన తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి హృదయపూర్వకమైన సానుభూతి అందజేస్తున్నాను.

శ్రీకాకుళం జిల్లాలో లక్ష్మునాయుడుగారు ప్రజా సేవకులుగా పేరు పొందారు. వారితో ఎక్కువగా పరిచయం లేకపోయినప్పటికీ వారి యొక్క కార్యదక్షత వారి యొక్క త్యాగాలు విన్నాము. వారి యొక్క కుటుంబానికి కూడ మా హృదయపూర్వక సానుభూతి అందజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

గౌరవసభ్యుడు :

అధ్యక్షా, జవ్వాది లక్ష్మయ్యగారు తణుకు తాలూకా వెనుగొండ గ్రామంలో జన్మించారు. కో-ఆపరేటివ్ సెక్టారుకు తీరని సేవ చేశా అనడంలో

అతిశయోక్తి లేదు. వారు చాల మంది యువకులను కో-ఆపరేటివ్ సెక్టార్‌లో తరిఫీదు యిచ్చి మంచి పౌరులుగా తయారు చేశారు. వారు ఎన్నో విధాలుగా మా తాలూకాలో గణనీయమైన సేవచేసి పేరుపొంది చాలమంది యువకులను అభివృద్ధిలోకి తీసుకువచ్చారనడంలో అతిశయోక్తి లేదు. మన సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తపరుస్తూ విరమిస్తున్నాను

గౌరవసభ్యుడు :

అధ్యక్షా, మాజీ శాసనసభ్యులు తెంతు లక్ష్మునాయుడుగారు పరమపదించి నారనే వార్త వినగానే బాధ పడ్డాము. వారితో నాకు సన్నిహిత సంబంధం వున్నది. వారు జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ కోఆప్టెడ్ సభ్యులు నిఒబడ్డప్పుడు నేను కూడ జిల్లా కోఆపరేటివ్ సభ్యుడుగా ఎన్నిక కావడం జరిగింది, వారు సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ప్రజాహిత కార్యక్రమాలలో ఎంతో సేవ చేసినారు. మా జిల్లా వాసులలో చాల ప్రముఖమైన వ్యక్తి. లక్ష్మునాయుడు గారు శాసనసభ్యులు గానే కాకుండా విజయనగరం సెంట్రల్ బ్యాంక్ ఉపాధ్యక్షులు పని చేసి ఉన్నారు. వారు మంచి స్నేహితులు. అటువంటివారు చనిపోవడం మా జిల్లాకు తీరని నష్టం. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి నాయొక్క హృదయపూర్వకమైన సానుభూతి తెలియజేసుకుంటున్నాను

10-40 a. m. పెద్దలు జవ్వాది లక్ష్మయ్యగారు చనిపోయిన సంగతి తెలిసి చాల బాధ పడుతున్నాను. వారితో పరిచయం లేకపోయినప్పటికి యిక్కడ పెద్దలు వ్యక్తం చేసిన అభిప్రాయాలు చూస్తే వారు కూడ ఎంతో సేవ చేసినవారని తెలుస్తున్నది. వారి కుటుంబానికి కూడ నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :—జవ్వాది లక్ష్మయ్యగారు నేను శాసనసభ్యుడిగా ఉండడం తటస్థించింది. వారు కవి పోషకుడు, అనేకమంది గ్రంథకర్తలను పోషించిన వారు. సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నాను లక్ష్మునాయుడుగారు నాకు ఎక్కువగా తెలియదు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ అందరు వారి గౌరవ సూచకంగా ఒక నిముషం సేపు లేచి నిలబడాలని కోరుతున్నాను.

—Pause—

The question is:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Javvadi Lakshmayya, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

"That this House Places its deep senee of sorrow at the demise of Sri Tentu Lakshmu Naidu, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

The motions were adopted nem com all members standtng in silence.

Announcement

re: Resignation of Sri J. Vengala Rao, from his Seat in the Assembly.

Mr. Speaker:—I am to announce to the House that Sri J. Vengala Rao, elected member of the Andhra Pradesh Legislative Assembly from the Sattupalli Constituency has resigned his seat in the Andhra Pradesh Legislative Assembly and his resignation has been accepted by me with effect from 22nd July, 1978.

Papers laid on the Table.

1. Report of the Commission of Inquiry into the alleged death of Ahmed Hussain at Nallakunta Police Station and alleged rape and mobstation of Smt. Rameza Bee

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. సభా వేదికపైన ముక్తదర్ కమిటి రిపోర్ట్ ప్రవేశపెడతాము అన్నారు. సభా వేదిక మీదకు యింకా రాలేదు. రెండవది, మా దృష్టికి రాకుండానే సభావేదిక మీద ప్రవేశపెట్టకముందే యివ్వాళ పత్రికలో చాల వివరణ వచ్చినది. ఒక జడ్జిగారు యిచ్చిన రిపోర్ట్ మా టేబిల్ పైన పెట్టకుండా-యిప్పుడు పెట్టబోతున్నామని చెప్పబోతున్నారు-ఈ విధంగా ప్రజలలోకి వచ్చి, యిదే సభలో తీవ్రంగా చర్చించి బాధ్యతగా ఎంక్వయిరీ చేయించిన విషయం ఈ విధంగా ప్రజలలోకి తీసుకురావడం ఎంతవరకు సబబో తాము తీర్పు యివ్వాలని కోరుతున్నాను.

Mr. Speaker:—Mr.Sriramamurthy has given a previlege motion on that. I have to consider it. I will give my ruling tomorrow.

Sri S. Jaipalreddy:—As Mr.Rajeswar Rao pointed out, it is a confidential document. It was treated as confidential. Although it was to be placed on the Table of the House, no book has been placed literally on the Table of the House because, they wanted to keep it confidential till the last minute. Even to-day no copy has been presented. Therefore, it is apart from a question of privilege, it is also a matter of great impropriety, because this House should know about it first. On the contrary, the whole world knew about it. Then what is the point in that paper being placed on the Table of the House.?

మిస్టర్ స్పీకర్ :—అందువల్లనేగా శ్రీ రామమూర్తిగారు దానిపై ప్రివిలేజు మోషను యిచ్చారు. దానిపై రూలింగు నేను రేపు ఇస్తాను. 10.20, a.m.

Sri S. Jaipal Reddy:—On a point of order, Sir. Since it has already been made public....

మిస్టర్ స్పీకర్ :—పబ్లిక్ చెయ్యబట్టే వారు ప్రివిలెజు మోషన్ ఇచ్చారు.

Sri S, Jaipal Reddy :—Since it has already been made public can it be placed on the Table of the House ?

Mr. Speaker :—I don't see there is any point of order in it. The paper can be placed on the Table of the House. I have given my ruling. There is no point or order in it. I will give my ruling on the privilege motion tomorrow.

Sri P. Janardana Reddy :—Then what is the sanctity of this House ?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, గతసారి శాసనసభలో ఈ విషయంపై గందరగోళం జరిగినప్పుడు ముఖ్యమంత్రిగారు ఇప్పుడు ఏమిచెప్పారు ? లాస్ట్ సమావేశంలో ప్రతిపక్షనాయకులు, ఇతరులు ఆందోళన తెలియజేసినప్పుడు ముఖ్యమంత్రిగారు ఆ రిపోర్టు మేమింకా చదువలేదు, వచ్చే సమావేశంలో ప్రవేశపెడుతాం అన్నారు, అంటే నిన్న అది ప్రవేశపెట్టబడాలి. నిన్న సంతాప తీర్మానం వుండడంవలన యివాళిటికి వాయిదాపడింది. అనుకున్న తరువాతకూడా ఈవిధంగా దీనిని ప్రవేశపెట్టడంలో చాలా ఆలస్యం చేశారు. అటువంటప్పుడు ఇవాళ శాసనసభముందు పెట్టకుండానే బయట విడుదల చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది ?

మిస్టర్ స్పీకర్ :—ఎవరు బయటపెట్టారు అనేది చూడవలసి ఉంటుంది. దానిపై వారు ప్రివిలేజ్ మొషన్ ఇచ్చారు, వారు దీనిని బహిర్గతం చెయ్యలేదు.

Sri M. Venkiah Naidu :—Privilege motion is altogeteer a different matter.. చాలామంది సభ్యులు ప్రతిపక్షంనుండి వార్తాపత్రికలను స్పీకరుగారివైపు చూపించారు.

శ్రీ జి. లచ్చన్న:—బహిర్గతం చెయ్యలేదని స్పీకర్ గారు చెప్పడం.....

మిస్టర్ స్పీకర్ :— ను ఈ రిపోర్టు విషయం చెబుతున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—కరెస్పాండెంట్స్ కు ఇచ్చిన గౌరవం మాకు లేదా.

Sri P. Janardana Reddy (Kamalapur).—Those are the portions from this very book.

Mr. Speaker :—May be or may not be, that is a different matter altogether.

నేను చెప్పేదేమంటే—ఇప్పుడు సభా నాయకుడు దీనిని టేబుల్ పై పెట్టడానికి నేను అనుమతిస్తున్నాను. మీరు చెప్పినదానిలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదని రూలింగ్ యిస్తున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— అధ్యక్షా, ఈ సందర్భంలో ఒక విషయం స్పష్టం చేస్తాను. నిజానికి గౌ. సభ్యులు వ్యక్తం చేసిన ఆందోళన సక్రమమైనదే నని నేను భావిస్తున్నాను. దురదృష్టవశాత్తూ— యిది ఏ విధంగా పత్రికలకు అందిందో, ఎవరు చేశారో, నేను తరువాత విచారణ చేయిస్తాను. ఇది వుద్దేశ పూర్వకంగా ప్రభుత్వం చేసినది కాదు. నేను విచారణ చేస్తాను.

మీరు అనుమతి యిచ్చిన ప్రకారంగా దీనిని నేను టేబులుపై పెడుతున్నాను.

Sir, "I beg to lay on the Table a copy of the Report of the Commission of Inquiry into the alleged death of Ahmed Hussain at the hands of the staff of the Nallakunta Police Station and the alleged rape and molestation of Smt. Rameeza Bee. together with the Memorandum of action taken thereon, as required under sub-section (4) of the Section 3 of the Commissions of Enquiry Act. 1922"

Mr. Speaker:—Paper laid.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు యిప్పుడు ఏమయితే చెప్పారో అది తమరు రూలింగు యివ్వకముందే చెప్పివుంటే మేము యిబ్బందిపడేవారం కాదు, మీరూ యిబ్బందిపడేవారు కాదు. ఇంక ప్రివిలేజ్ మోషన్ విషయంలో, గవర్నమెంట్ వెర్షన్...

మిస్టర్ స్పీకర్:— వారు యిచ్చిన ప్రివిలేజ్ మోషన్ వున్నదని నేను చెప్పాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— ఈ విషయంలో ముందే గవర్నమెంట్ వర్షన్ వచ్చివుంటే మీకూ, మాకూ సులభం అయ్యేది. ముఖ్యమంత్రిగారు ఈ రిపోర్టు సభముందు పెట్టారు. అయితే, దీనిపై ప్రభుత్వం యొక్క అభిప్రాయం మాత్రం చెప్పలేదు. ప్రభుత్వం అభిప్రాయం చెప్పడం, తరువాత దీనిని చర్చించడానికి...

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—దీనిపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇంగ్లీషులోను, తెలుగులో కూడ అనువదించి యిస్తున్నాము. అది కూడా మీకు అందుతుంది. రిపోర్టు రావడం ముఖ్యం కాదు—యాక్షన్ ప్రపోజ్డు టుబి టేకెన్— అనేది ముఖ్యం.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—ఈ రిపోర్టుపై యీ సభ చర్చించడానికి తగిన సమయాన్ని మీరు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా. ఇంతవరకు—రిపోర్టు పెట్టారుగాని, గవర్నమెంటు తీసుకున్న యాక్షన్‌కు సంబంధించిన మెమొరాండం మాకు

అందలేదు. అది యింకా పంచలేదు. ఇప్పుడు పంచుతామన్నారు, సరే, ముందుగానే వారి విషయాన్ని చెబితే, మాకు ముందు యివ్వకుండా బయట రావడం గురించి—మీరూ మేమూ ఘర్షణ పడవలసిన అవసరం రాదు. మీరూ మేమూ బ్రతికి బయటపడేవారం. సరే, ఇప్పుడు టేబుల్ పైన పెట్టారు. దీనిపై ముందే పత్రికలలో రావడం జరిగింది. అదిగాక, పత్రికలలో మరో విషయం కూడా వచ్చింది. ఆ రమేజా బీని తిరిగి అరెస్టుచేసినట్లు, కొత్త కేసులు పెట్టినట్లు రభస అవుతున్నది. ముక్తదర్ కమిషన్ చెప్పినవాటిని ప్రభుత్వం అంగీకరిస్తున్నట్లు చెప్పినట్లుగా నాకు తెలిసింది. అది ఎంతవరకు సరియైనదో నేను చెప్పలేను. ముక్తదర్ యిచ్చిన సూచనలు అన్నీ పూర్తిగా ఆమోదించినట్లు ఒక వాక్యం వుంది. ఇప్పుడే మెమొరాండం యిచ్చారు కాబట్టి, యింక అది రహస్యం కాదు కాబట్టి చూడాలి. అయితే, దీనిపై ఏమి చర్య తీసుకుంటున్నారో యింకా చెప్పలేదు. ముక్తదర్ కమిషన్ రిపోర్టు మేము అంగీకరిస్తున్నామని చెప్పడమేకాదు, దానిని మీ డిపార్టుమెంటు అమలు జరిపేటట్లు చూడాలి. ఈ లోపల రమేజా బీని—ఆమె గత చరిత్ర నాకు తెలియదుగాని—ఆమె ముగ్గురు అమ్మాయిలను హైదరాబాదుకు తీసుకువచ్చినట్లు, బస్సుస్టాండులో పోలీసులు అరెస్టు చేసినట్లు నదికొట్కూరులో ఒక నాటకం జరుగుతున్నది. అసలు పోలీసులు ఆమెను ఎందుకు అరెస్టు చేసినట్లు? ముక్తదర్ ఎంక్వయిరీలో—పేపర్సులో వచ్చిన దానినిబట్టి చూస్తే—ఆమెపై వారు చాలా దుర్మార్గం చేశారు. దానిపై కమిషన్ వేయడం జరిగింది, అందులో వెల్లడైన విషయాలపై తమపై చర్య తీసుకునే అవకాశం వున్నదని ఆమెను యీ విధంగా డిపార్టుమెంటు వేధిస్తున్నందన్నమాట. దీనిపై ప్రభుత్వం చర్య తీసుకోవలసివుంటుంది. ఇందుకు సంబంధించిన వారిని శిక్షించవలసి వుంటుంది. అందువలన, దీనిని పెడదారిని పట్టించడానికి యిప్పుడు పోలీసువారు ప్రయత్నిస్తున్నారు. ఈ పనికి మాలిన అమ్మాయిపై చర్య తీసుకుంటే మాపై చర్య తీసుకుంటున్నారు అనే అభిప్రాయం రావడానికి వారు ప్రయత్నిస్తున్నారు. పోలీసులు యీ రకంగా యిష్టంవచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నారు. అందువలన, యీ ఘటనలన్నింటికీ సంబంధించి చర్చించడానికి మాకు పూర్తిగా నాలుగు గంటలు—అర్జెంటు మాటర్ ఆఫ్ పబ్లిక్ ఇంపార్టెన్స్ క్రింద తీసుకొని అవకాశం యివ్వాలి. దానికిగాను మేము నోటీసు యిస్తున్నాము. దానిపై మాకు చర్చించడానికి అవకాశం యివ్వవలసిందిగా కోరుతున్నాను

శ్రీ గౌతు లచ్చన్న :— జయపాల్ రెడ్డి గారు రాజేశ్వరరావు గారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేసారు. ముఖ్యమంత్రి గారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉండబట్టే పొరపాటైనదని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :— ఈ విషయంలో కాదుకదా. ఎందుకు పెట్టడానికి వీలు లేదనే విషయమై—

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :— మీ ఆందోళన సరైనదే అన్నాను కాని పాయింట్ ఆఫ్ ఆర్డర్ గురించి కాదు.

శ్రీ గౌతు లచ్చన్న :— సభా నాయకులైన ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు. సభాపతి పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదన్నారు. రూలింగ్స్ ఆలోచించి ఇవ్వాలని నా మనవి.

మిస్టర్ స్పీకర్ :— నేను చెప్పింది సరిగా వినకుండా చెబితే ఎట్లా? నేను చెప్పింది రెండు విషయాలు—ప్రెస్‌కు రిలీజ్ కావడం విషయమై సభామర్యాదకు భంగంగా ఉంటుందనే విషయమై నేను రూలింగ్ ఇవ్వలేదు. సభా నాయకులు టేబిలుపై పెట్టడానికి వీలులేదనే దానిపై పెట్టడానికి వీలుంది అని రూలింగ్ ఇచ్చాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి :— వీలు లేదని మేము అనలేదు.

శ్రీ గౌతు లచ్చన్న :— ఆ పాయింటును వదిలి, దీనిని చర్చించడానికి రేపో ఎల్లుండో త్వరగా టైం నిర్ణయించడం మంచిది ఒక ప్రక్క చర్యలు జరిగిపోతున్నాయి. ఎవరిమీద అపచారం జరిగిందని కమిషనును వేయడం జరిగిందో ఆమెను మరల సబ్ జైలులో పెట్టారు. ఇది ఫాబ్రికేటెడ్ కేస్ అని లోకం అంతా అనుకుంటున్నది. ఇది ఫాబ్రికేటెడ్ కేస్ అవునా కాదా అనేది కూడా చర్చించవలసి వస్తుందేమో అని నా మనవి. ఈ చర్చ వీలైతే రేపు, లేకపోతే ఎల్లుండైనా నిర్ణయించాలని నా మనవి.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—అధ్యక్షా, నేను మనవి చేసింది ఏమిటంటే— సభ్యులు వ్యక్తం చేసినటువంటి ఆందోళన సరైనదని. ఇటువంటి రిపోర్టు పత్రికలలో వచ్చిందంటే వారికి ఎట్లాపోయింది, ఒక వేళ తెలిసినప్పటికి ఎటువంటివి వేయకూడదో వారికి తెలిసినప్పుడు వారు ఎందుకు వేసారు అనే విషయమై నేను స్వయంగా విచారణ జరిపిస్తున్నాను. ఈ విషయం నాకు తెలియగానే మూడు రోజులలో విచారణ చేసి రిపోర్టు పంపాలని డిఐజి—సిఐడీ కి తెలియ చేసాను అది వస్తుంది. గౌరవనీయులైన సుందరయ్య గారు అనుభవజ్ఞులు, సౌమ్యులు, అన్ని విషయాలను అన్ని ప్రక్కల నుంచి ఆలోచించేవారు. వారు చెప్పిన మాటల వల్ల నాకు పొరపాటుగా అర్థమైతే సర్దుకుంటాను. వారు రమీజాబీ కి అన్నింటికి ఇమ్యూనిటీ ఇవ్వాలని అనుకుంటున్నారా ? రిపోర్టు మీద చర్చించడం విషయంలో నేను తయారుగా ఉన్నాను. రిపోర్టులు వారికి అందడం విషయంలో మీ ఫ్యాన్స్ పొరపాటు. దానికి కూడా ఆందోళన చేసారు. రిపోర్టులు ఇటువంటివి టేబిలుపై పెట్టినప్పుడు దానిపై చర్చించడం ఉండదు. దానిపై తీసుకున్న చర్య గురించి గౌరవసభ్యులు చర్చించవచ్చును. అందుకు నాకు అభ్యంతరము లేదు. దీనికి సంబంధించిన చిన్న నివేదికపైన రెండుగంటలు చర్చించవచ్చును, నాకు అభ్యంతరం లేదు. నాలుగు గంటల చర్చకు మెటీరియల్ లేదని నా మనవి. ముగ్గురి పిల్లల తల్లిదండ్రులు వచ్చి రమిజాబీ తమ పిల్లలను తీసుకువెళ్ళిందని కర్నూలు పోలీసు స్టేషనుకు వచ్చి రిపోర్టుఇస్తే ఎఫ్.ఐ.ఆర్. పెట్టకుండా ఉండడం ఎట్లాజరుగుతుందో నాకు తెలియదు. ఆ విధంగానే జరిగింది. A decission has come. There is nothing to cloud or to avoid about it. దానిని దీనిని మిక్స్ అప్ చేయవలసిన అగత్యం లేదని గౌరవసభ్యులకు చెబుతున్నాను. మిక్స్ అప్

చేయకుండా ఉంచేనే మంచిది. ఒక వేళ అది తప్పు కేసు ఐతే కోర్టు నుంచి ఆ విషయం వస్తుంది. కోర్టు చేసే పని విషయంలో మనం చర్చించకూడదని చెబుతున్నాను. తమరు అనుమతి ఇస్తే రెండవ పేపరు టేబిలుపై పెడతాను.

Sri S. Jaipal Reddy:—While welcoming one portion of the Chief Minister Statement to hold enquiry on the disclosure, I am not able to understand the stake that is hanging over the press. The press, I do not think, has committed any impropriety in publishing this news. The press has every right to publish whatever news it received. Therefore. I do not really appreciate the second portion of the clarification given by the Chief Minister.

ఒక గౌరవ సభ్యుడు:—తెలుగులో చెప్పండి.

Sri S. Jaipal Reddy:—Whatever may be the sentiments of the House, while I try to speak in Telugu. as Member of the House, I have got every right (under Art. 323 oft he Constitution of India) to speak in English.

Mr. Speaker:—I do not say that there is no rule like that....

Sri S. Jaipal Reddy:—I seek protection of the Chair to observe every rule.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు: జయపాల్ రెడ్డిగారు తెలుగులో చక్కగా మాట్లాడ గలుగుతారు. అందువల్ల తెలుగులో మాట్లాడడం న్యాయం. మాట్లాడి ఆదర్శంగా ఉండాలని ఆశిస్తున్నాను.

శ్రీ పి సుందరయ్య: నేను రమిజాబీ ఏమి తప్పు చేసినప్పటికి ఆమెను ఏమి చేయకూడదని చెప్పే వాణి కాదు. ఆమె తప్పు చేస్తే అరెస్టు చేయవచ్చును. పోలీసులు వెనకాల ఏ విధంగా చేసిందీ ముఖ్యమంత్రి గారి దృష్టికి తెస్తున్నాము. వారు ప్రత్యేకించి టెలిగ్రాం ఇచ్చి పోలీసు ఆఫీసర్లు ప్రత్యేకంగా నందికొట్కూరు పోయి సినిమాలో నాటకం వేయించాలని తీసుకువచ్చిందని అరెస్టుచేసి కేసు పెట్టినట్లు ఆధారాలున్నాయి. వాటిని గురించి సీరియస్‌గా తీసుకోవలసి ఉంటుంది. తాము చేసిన తప్పును కప్పిపుచ్చుకోడానికి చేస్తున్న ప్రయత్నాలను గురించి విచారించవలసి ఉంటుంది. ఆమె చేత తప్పు సాక్ష్యాలను చెప్పించడానికి ఏమి ప్రయత్నాలు చేస్తున్నది విచారించవలసి ఉంటుంది, ముక్తదారు కమిషను రిపోర్టు విషయమై మాత్రమే కాకుండా దానినుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి చేస్తున్న ప్రయత్నాలు గురించి లోతుగా చర్చించి ఏమి చర్య తీసుకోవాలో చూడవలసి ఉంటుంది. ఆ దృష్టితో చర్చించాలని కోరినాను కాని మరేమి కాదు. ఆమె ఎందుకు లొంగిపోయిందో, ఎందుకు హైదరాబాదు వచ్చిందో నాకు తెలియదు. కాని పోలీసులవ్యవహారం ఈ రకంగా సాగితే ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికి చాలా ప్రమాదకరం. పోలీసు వారు తమ ఇష్టం వచ్చినట్లు చేయడానికి అస్కారం వస్తుంది.

ఆ దృక్పథమునుంచి చెబుతున్నాను కాని రమేజాబీ చరిత్రగురించి, ఆమె చేసిన పనులగురించి కాదు. ఆమె ఎటువంటిది అయినా కాని ఒక చట్టము వున్నప్పుడు ఏ పోలీసు అధికారి దానిని ధిక్కరించి ప్రవర్తించడానికి వీలులేదు. చట్ట ప్రకారము పోవాలి. అది మార్పు చేసుకొంటే వేరే విషయం. అందువల్ల దీనిపైన ప్రభుత్వము గట్టి చర్య తీసుకోవాలి. రమేజాబీ చే:న తప్పుడు పనులలో పోలీసులు జోక్యము చేసుకొనకూడదని కాదు. పోలీసులు సరిగా జోక్యము చేసుకుంటున్నారా లేక తప్పును కప్పిపుచ్చుకోడానికి ఇలాంటి పనికిమాలిన తప్పుడు పనులు చేస్తున్నారా అనేది వారి దృష్టికి తీసుకువచ్చాను. శాసనసభలో ముక్తదార్ కమీషన్ రిపోర్టును ప్రవేశపెట్టే లోపలే ఇటువంటివి ఎన్నో జరుగుతున్నాయి, దీనిపైన తగిన చర్య తీసుకోవాలని చెప్పాను.

డాక్టర్ యం. చెన్నారెడ్డి :—రెండు విషయాలు సభ దృష్టికి తీసుకురావలచాను. 1 ప్రెస్. ప్రెస్ వారు చెప్పినది తప్పు. వారికి ఆ అధికారం లేదనే విమర్శ చేయలేదు. ప్రెస్‌కి ఎట్లా అందినది. ప్రభుత్వోద్యోగులు ఎవరైనా దీనిని అందచేశారా ? అనేది ప్రెస్ వారికి అందినపుడు వారు కూడ డిస్క్రిషన్ ఉపయోగించుకుని చేయవచ్చును. దీనిపై వెంటనే నిర్ణయానికి రావడము కష్టము. నేను ఏదో ప్రెస్‌ని ఆటంకపరుస్తున్నాని జయపాల్‌రెడ్డిగారు ఏదో ప్రెస్‌ని బలపరుస్తున్నారనే అభిప్రాయము కలుగవలసిన అవసరము లేదు. సుందరయ్యగారు వారిదగ్గర వున్న సమాచారం విషయము నాకు ముందు చెప్పివుంటే నేను ఆ మాట చెప్పివుండేవాణ్ణి కాదు. టెలిగ్రామ్ యిచ్చి ప్రత్యేకముగా పిలిపించారు. కుట్ర జరిగిన సమాచారము వుంది అన్నారు వారు ఆ సమాచారమును నాకు అందచేస్తే ఏవిధమైన రిజర్వేషన్స్ లేకుండా చూస్తాను. ఆ సమాచారము కోర్టు దృష్టికి వచ్చినప్పుడు చెప్పుకుంటారు. ఇప్పుడు సబ్ జుడీస్ కాబట్టి వారి సమాచారము ఇంతకు ముందే అందివుండవచ్చును. లేకపోతే కోర్టుకు అందచేస్తే విషయం చూస్తాము. ఈ విషయములో వారికి గాని నాకు గాని భేధాభిప్రాయము లేదు. కంప్లెయింట్ వచ్చింది. దానిపైన యఫ్ ఐ ఆర్ ఫైల్ చేశారు. దానికి పూర్వము వున్న తతంగము వుంటే వారు నన్ను కాన్ఫిడెన్సులోకి తీసుకుని అందచేస్తే దానిమీద ఏమి చేయగలుగతామనేది చూస్తాము.

శ్రీ గౌతు లచ్చన్న :—ఇక్కడ ఒక రిపోర్టును ప్రెజెంట్ చేసినప్పుడు ఈ విషయంలో ప్రభుత్వము ఏమి చర్య తీసుకొన్నది, దీనిలో వుంటుందని అనుకొనడం సహజము. కాని వివరణ ఈ విధంగా యిచ్చారు. 31.3.78 తేదీన రాష్ట్ర శాసన మండలిలో గౌరవనీయ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం 1952 విచారణ సంఘాల చట్టంలోని 3 వ విభాగం క్రింద ఏకసభ్య సంఘం ఒక దానిని ఏర్పాటు చేసింది. దీనికి ఆంధ్రప్రదేశ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. ఏ. ముక్తదర్ గారిని నియమించింది. ఈ మేరకు 7.4.78 తేదీ మిస్. నెం. 263 గల సాధారణ పరిపాలన సాధారణ ఎ శాఖ; జీ, ఓ, ద్వారా ఒక ప్రకటనను ప్రభుత్వం జారీ చేసింది. దిగువ విషయాలపై విచారణ జరిపి, నివేదికను అందచేయవలసిందిగా

సంఘాన్ని కోరటం జరిగింది. అవి 1, 2, 3, 4, అని విషయాలు వున్నాయి ఈ రిపోర్టు మీద ప్రభుత్వము అభిప్రాయము ...

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— వివరణ వుంది.

శ్రీ గౌతు లచ్చన్న :—సంఘం చేసిన నిర్ణయాలు ప్రభుత్వము ఆమోదించింది. ఈ క్రింది చర్యలను తీసుకోవాలని నిచ్చయించిందని చెప్పారు. ఇది నిర్ణయము. దీనిపైన ఎంక్వయిరీ పూర్తి చేసి తరువాత వెంటనే దీనిపైన చర్చ చేయడం కూడా చాల అసరం. దీనిపైన చర్చకు సభానాయకులు అంగీకరించారు. మేము 4 గంటలు అడుగుతున్నాము. వారు రెండు గంటలు అన్నారు. మీరు ఏ మూడు గంటలు చర్చకో నిర్ణయించి ఎల్లుండి చర్చకు నిర్ణయించాలని కోరుతున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چارمینار) :— جناب اسپیکر صاحب - میں اس سلسله میں دو ایک باتیں آپ کے سامنے رکھنا چاھتا ھوں - جو رپورٹ ایوان میں پیش کی گئی اس کا اردو ترجمه بھی پیش کیا جانا چاھئے تھا - جیسا که آپ جانتے ھیں اس تعلق سے یہاں پر فیصله ھو چکا ھے که جو بھی قوانین وغیره پیش کئے جائینگے انکا اردو ترجمه بھی پیش کیا جائے -

جہاں تک اس رپورٹ کا تعلق ھے میں یه کہنا چاھتا ھوں که جسٹس مقتدر بڑی محنت اور جدوجہد سے اس رپورٹ کو تیار کیا ھے- وہ اس کے قابل مبارکباد ھیں- لیکن رپورٹ ایوان میں پیش ھونے کے بعد جو بیانات دیئے گئے ان سے حکومت کے رویه کا پته چلتا ھے- ھم یه سمجھ رھے تھے که حکومت اس معامله میں غیر جانبدار طریقه سے کام لے گی - اس رپورٹ کے ساتھ جو میمورنڈم پیش کیا گیا ھے اس کے دیکھنے سے پته چلتا ھے که رمنا ریڈی وغیره کو معطل نہیں کیا گیا - اگر ان لوگوں کو معطل کیا جاتا تو یه ایک بڑا صاف ستھرہ معامله ھوتا - لیکن صرف ان لوگوں کا تبادله کیا گیا ھے اور سی - آئی - ڈی سے انکوائری کروانے کا ذکر کیا گیا ھے- سوال یه پیدا ھوتا ھیکه ھائیکورٹ کے جج کے ریمارکس کے بعد سی - آئی - ڈی کے ایک شخص سے تحقیقات کروانا کہاں تک درست ھے - جو لوگ اس میں ملوث تھے صرف انکا تبادله کرنا کہاں تک جائز ھو سکتا ھے - آپ کو معلوم ھے که اس ایجیٹیشن میں کتنی جانیں ضائع ھوئیں ھیں- عوام اس تعلق سے کیا محسوس کرینگے که ان لوگوں کے تبادلے کے بجائے ان کو معطل کر کے تحقیقات کروائی جاتی تو ٹھیک تھا -

رمیزہ بی کے تعلق سے پرسوں ایک واقعه اخبارات میں فوٹوز کے ساتھ شائع ھوا اور ایک کالم کی خبر شائع ھوئی جس میں بتایا گیا که انہوں نے لڑکیوں کو کا اغواء کیا ھے - میں اس سلسله میں پولیس کمشنر سے ملا اور انکی اجازت سے ان لڑکیوں کو دیکھنے کے لئے ھم لوگ گئے- میرے ساتھ ڈپٹی کمشنر اور اسسٹنٹ کمشنر بھی تھے لیکن ھمیں اور پوری پریس پارٹی سے

کہا گیا کہ ہم کورٹ کی اجازت بغیر نہیں مل سکتے - جب ایسہ تھ تو پہلے ہمیں اجازت کیوں دی گئی - جب ہم لوگ چنچل گوڑہ جیل گئے- تو وہاں بھی ہمیں مقید رمیزہ بی سے ملنے نہیں دیا گیا - انکے وکیل کو بھی ملنے نہیں دیا گیا- حالانکہ جبتک ملزم کی دستخط نہ ہو وکالت نامہ داخل نہیں کیا جا سکتا - تین لڑکیوں نے کہا کہ ہمیں ہا تھ پکڑ کر بس میں سوار کروایا گیا - حالانکہ مسلم میٹرنٹی ہاسپٹل سے خارج ہونے کے بعد خورشید عالم صاحب کے گھر میں جو ملے پلی میں واقع ھے رھنے لگیں تھیں - وہ اپنے رشتہ داروں سے ملنے کے لئے کندی کوٹکور گئیں - خود گولکنڈہ فیکٹری کے مالک ، نوید دکن کے ایڈیٹر محبوب عالم صاحب وغیرہ انکو اپنی موٹر میں بٹھا کر بس میں سوار کروایا تھا - لیکن یہ کہانی اخبارات میں آئی ھے کہ انہوں نے تین لڑکیوں کا اغواء کیا - یہ چیز میری سمجھ سے بالاتر ھے - خواہ مخواہ اس معاملہ میں الجھنیں پیدا کرنے کی کوشش کی جارھی ھے - عوام کو غلط باورکرانے کیلئے ایسا کیا جارہا ھے - یہ معاملہ کسی ایسے دماغ کی پیداوار ھے جو بدنام کرنا چاہتے ہیں - اس سے عوام پر کیا تاثرات پیدا ہونگے وہ آپ جانتے ہیں - اگر نیک نامی حاصل کرنے کے لئے ایسا واقعہ پیش کیا جاتا - مگر لوگوں کو بدنام کرنے کے لئے ایسا کیا جارہا ھے- اس لئے میں کہوں گا کہ خود چیف منسٹر صاحب اس معاملہ کو اپنے ھاتھ میں لیں - ورنہ اس سے امن و سکون کا پیدا کیا جا رہا ھے - عوام بھی یہ محسوس کرینگے کہ ان لو گوں کو اگر معطل کر کے تحقیقات کی جاتی تو بہتر تھا - اس کے علاوہ محبوب عالم صاحب گولکنڈہ فیکٹری کے مالک اور خورشید عالم صاحب ( جنہوں نے رمیزہ بی کے شوہر کی تدفین کروائی تھی) یہ سب لو گ ذمہ دار لوگ ہیں جنھوں نے خود رمیزہ بی کو بس ڈپو تک لیجا کر چھوڑا تھ اسکے بعد یہ واقعہ پیش کرنا نہایت افسوس ناک با ت ھے - ایسے واقعات سے ریاست کا امن و سکون خراب ہوسکتا ھے اور ریاست ترقی نہیں کر سکے گی -

I r. M. Channa Reddy:— Sir, Are we going into the details of the case of Smt. Rameeza Bee 10-30 a.m.

Mr. Speaker:— The papers have already been placed చర్చకు టైమ్ వస్తుంది కనుక ఇప్పుడు మెరిట్స్‌లోకి వెళ్ళటం అనవసరం. దీనిపై చర్చ జరిగేటప్పుడు అన్ని విషయాలను క్షుణ్ణంగా చర్చించవచ్చు.

(శ్రీ) నల్లపరెడ్డి (శ్రీ)నివాసుల్ రెడ్డి:— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్, ఇక్కడ వున్న కన్వెన్షన్ ఇక్కడ ఏ రిపోర్టు పెట్టినా దానిపై చర్చ జరగడం లేదు, చర్చించటానికి నోటీసు ఇవ్వవచ్చు, బిజినెస్ ఎడ్వైజరి కమిటీ ఒక నిర్ణయం తీసుకోవచ్చు. కాని రిపోర్టు అందచేసిన వెంటనే డిబేట్‌గా కన్వర్ట్ చేయవచ్చునా ? దీనిపై తమరు రూలింగు ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: —దీనిపై రెండు గంటలో, మూడు గంటలో, నాలుగు గంటలో చర్చ జరగాలని లీడర్స్ అన్నారు దీనిని రేపు గాని, ఎల్లుండి గాని చర్చించటానికి నాకు అభ్యంతరం లేదు. ముగ్గురు లీడర్సు కూర్చుని ఎప్పుడు, ఎన్ని గంటలు చర్చించాలని నిర్ణయించండి. ఎంత త్వరగా చర్చించినా నాకు అభ్యంతరం లేదు.

2. Annual Report of M/S, Hyderabad Allwyn Metal Works Lid., for 1975-76.

Dr, M. Chenna Reddy:—Sir, I beg to lay on the Table of the House, a copy of the Annual Report of M/S. Hyderabad Allwyn Metal Works Limited for the year 1975-76 together with the Audit Report and the comments of the Comptroller and Auditor General of India, in compliance with section 619 (A) (3) of the Indian Companies Act, 1956. (Copies circulated on 9-8-1978).

3, Annual Report of the Singraeni Collieries Company Ltd., for 1976-77.

Dr. M. Channa Reddy;—Sir, I beg to lay on the Table of the House a copy of the Annual Report of the Singareni Collieries Company Limited for the year 1976-77 together with the Audit Report and the comments of the Comptroller and Audit General of of India in compliance with section 619 A (3) of the Indian Companies Act, 1956. (copies circulated on 9-8-1978),

4. Audit Report on the A.P. State Financial Corporation for 1976-77;

Dr. M. Channa Reddy;—Sir, I beg to lay on the Tsble of the House, a coPy of the Audit Report on the Andhra Pradesh State Financial Corporation for the year 1976-77 in compliance with section 37 (7) of the State Financial Corporations Act, 1951.

5. Rules governing reeruitment and conditions to the post of Assistant Town Planner:

Shri V. Nageswara Rao:—Sir, I beg to lay on the Table of the House, a copy of the Rules governing the method of recruitment and conditions of Service to the post of Assistant Town Planner. issued in G.G.Ms.No. 483, M.A., Dated : 17-6-1978 and published at pages 235-241 in Part I to Rules supplement of Andhra Pradesh Gazette dated the 6th July, 1971 as required under Sub-section (3) of section 535 of the Hyderabad Municipal Corporations Act 1955 (copies circulated on 9-8-1978),

6. Errata to G.M.No : 4282/For. III/77-2 F&RD Dept.,—

Sri N.M. Nizam Vali (Minister for Forests);—Sir, I beg to lay on the Table of the House, a copy of the Errata issued in G.M.No ;

4282/For. III/77-2 F&RD Department, dt; 7-2-1978 to the amendment to the Andhra Pradesh Forest Product Transit Rules issued in G,O.Ms.No.321, F&RD (For. III) Department, dated. 14-4-1977 and published at pages 267 of the Rules No. 19 dt. 12-5-1977, as required under sub-section (3) of Section 68 of the Audhra Pradesh Forest Act. 1967.

7. Amendment copy issued in G.O.Ms No. 257, F&RD (For. III) dt. 28 3-1978;

Shri M.N. Nizam Vali.—Sir, I beg to lay on the Table of the Hosue. a copy of the amendment issused in G.O.Ms.No: 257, Forest and Rural Development (For. III) Department dated. 28·3.1978 to the Andhra Pradesh Forest Produce Transit Rules. 1970, published in the Rules Supplement to Part II, Andhra Pradesh Gazette Dated 1st June 1978 at pages 192.194 as required under sub.section (3) of Section 68 of the Andhra Pradesh Forest Act, 1967.

8. Amendment copy issued in G.O Ms.No: 365, F&RD (For III) dt: 20-5-1978:

Shri N. M. Nizam Vali :— Sir, I beg to lay on the Table of the House, a copy of the amendment issued in G. O. Ms. No: 365, F&RD) For. III department, dated: 20-5-1978 to the Andhra Pradcsh Forests Settlement Rules, 1959, published in the Rules supplement to Part—II, Andhra Pradesh Gazette issue No: 24, dated 22nd June, 1978 at page 263 as required under sub-section (3) of section 68 of the Andhra Pradesh Forest Act 1967.

Mr. Speaker:—The papers laid on the Table.

Papers Placed on The Table:

Re: Report on the decisions of Business Advisory Committee meeting on 9.8.1978.

Dr. M. Channa Reddy:—Sir, I beg to place on the Table of the House, a copy of the Report on the decisions of the Business Advisnry Committee taken at its meeting held on 9-8-1978.

Mr. Speaker:—Paper placed on the Table.

Report of the Decisions of the Business Advisory Committee taken at its Meeting held on 9th August, 1978.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 9th August, 1978 in regard to the business to be transacted in the Assembly.

| 1 | 2 |
|---|---|
| 10-8-1978 (Thursday) | 1. The Indian Electricity (Andhra Pradesh Amendment) Bill, 1978 (L. A. Bill, No. 20 of 1978). |
| | 2. The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 1978 (L.A. Bill, No. 21 of 1978). |
| | 3. The Andhra Pradesh Co-opertive Societies (Amendment) Bill, 1978 (L.A. Bill No. 6 of 1978). |
| | 4. The Andhra Pradesh (Telangana Area) Irrigation (Amendment) Bill, 1978 (L. A. Bill No. 19 of 1978). |
| 11-8-1978 (Friday) | 1. The Andhra Pradesh Gram Panchayats (Amendment Bill, 1978 (L.A. Bill No. 7 of 1978) |
| | 2. The Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1978 (L.A. Bill No. 11 of 1978). |
| | 3. Private Members Business |
| 12-8-1978 (Saturday) | Holiday |
| 13-8-1978 (Sunday) | Holiday |
| 14-8-1978 (Monday) | The Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1978 (L.A. Bill No. 12 of 1978) |
| 15-8-1978 (Tuesday) | Holiday |
| 16-8-1978 2-30 p.m. (Wednesday) | Government Bills. |

Sri E. Ayyapu Reddy :—Sir, a point for information please. The Business Advisory Committee's report has been given to us just now. It is not clear when the Budget has to be presented to the House and there is no mention of the presentation of the Budget at all on 14th.

మిస్టర్ స్పీకర్ :—14వ తేది ఉదయం ఎనిమిదిన్నరకు సమావేశం ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం ఒంటిగంటకు బడ్జెట్ ప్రెజెంట్ చేస్తారు. అది ఎజెండాలో వుంటుంది

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—అలా బిజినెస్ ఎడ్వైజరి కమిటీవారి నిర్ణయాలతో తెలుపలేదు. ఎప్పుడు ప్రెజెంట్ చేస్తారో ఈ పేపర్‌లో లేదు.

Sri Ch. Rajeswar Rao:—It is an omission.

## Government Bills

### The Indian Electricity (Andhra Pradesh Amendment) Bill, 1978

Sri G. Raja Ram:—Sir, I beg to move that the Indian Electricity (Andhra Pradesh Amendment) Bill, 1978 be taken into consideration.

Mr. Speaker:—Motion moved.

ఇప్పుడు ఓంకార్ గారు అమెండుమెంటు మూవ్ చేస్తారు.

శ్రీ పి. సుందరయ్య:— అప్పుడూ, ఇంటర్‌డ్యూస్ చేశారు. కన్సిడరేషను స్టేజిలో మంత్రిగారు దాని గురించి చెప్పాలి. పార్లమెంటులో మూడు రీడింగ్సు అన్నప్పుడు ఫస్టు యింటర్‌డక్షన్ అయిపోతుంది. అది ఫార్మల్ కావచ్చు. రీడింగు యిన్‌టూ కన్సిడరేషను అన్నప్పుడు మంత్రిగారు బిల్లు వుద్దేశాలు చెప్పాలి. దానివల్ల వుండే లాభనష్టాలను చెప్పాలి. చెప్పిన తరువాత దాని మీద సభ్యులు జనరల్ డిస్కషనులో పార్టిసిపేట్ చేస్తారు. అది అయిన తరువాత క్లాజు బై క్లాజు అమెండుమెంట్సు వస్తాయి.

మిస్టర్ స్పీకరు:— అమెండుమెంట్సు మూవ్ చేసిన తరువాత చెబుతారు.

శ్రీ పి. సుందరయ్య:— పార్లమెంటు ప్రొసీజరు, శాసనసభ ప్రొసీజరు ఏమంటే మూడు రీడింగ్సు అన్నప్పుడు ఫస్టు రీడింగు యింటర్‌డక్షన్ అయిన తరువాత కన్సిడరేషను స్టేజిలో మంత్రిగారు వుపన్యాసం చెప్పాలి ఆ బిల్లు ఎందుకు తెస్తున్నారు. దానివల్ల లాభ నష్టాలు ఏమిటో చెప్పాలి. దాని మీద సభ్యులు జనరల్ డిస్కషను చేస్తారు,

మిస్టరు స్పీకరు:— అమెండుమెంట్సు మూవ్ చేస్తే మొత్తం డిస్కషను రెండింటి మీద జరుగుతుంది.

శ్రీ పి. సుందరయ్య :— అది సాంప్రదాయం కానే కాదు. జనరల్ డిస్కషను చేసిన తరువాత అమెండుమెంట్సు వుంటే ఓటుకు తీసుకొని ఓడిపోయిన

తరువాత బిల్ యాజ్ యిట్ టు బి ఎడాప్టెడ్ అని థర్డు రీడింగు వస్తుంది. మంత్రి గారు ఏమి చెప్పకుండా ఐ యామ్ సింప్లి యింటర్ డ్యూసింగ్ అని మాత్రం చెప్పారు.

MR. Speaker. —The Bill was already introduced.

శ్రీ పి. సుందరయ్య:- బిల్లు మీద ఎప్పుడు చర్చ జరిగింది ? ఆ రోజు ఓటింగు కొరకు అందరు వెళ్ళారు. లీవ్ ఫర్ యింటర్ డక్షన్ అయింది.

The Minister has to move that the "Bill be taken into conside- అని చెప్పాలి.

శ్రీ గౌతు లచ్చన్న:- అందులో వున్న సంగతులు చెబితే అందరికి ఆవేశం వచ్చి ఎదిరిస్తారేమోనని నెమ్మదిగా కాలక్షేపం చేయవచ్చని అనుకున్నారేమో. సుందరయ్యగారు చెప్పినట్లు ఫస్టు స్టేజిలో జనరల్ డిస్కషన్ అయిన తరువాత సెకండు రీడింగులో అమెండుమెంటు తీసుకోవాలి.

మిస్టరు స్పీకరు:- సెకండు రీడింగే యిప్పుడు మనము చేస్తున్నది.

శ్రీ గౌతు లచ్చన్న:- లీవ్ ఫర్ యింటర్ డక్షన్ అయింది. చర్చ కాలేదు ప్రొసీడింగ్స్ తీసి మేము తప్పు చెబుతున్నామేమో చూడండి.

Mr. Speaker:—The Bill was introduced.

శ్రీ పి. సుందరయ్య :—ఇంటర్ డక్షను అనేది చాలా ఫార్మల్. మేము అపోజ్ చేయవచ్చు. దానికి నోటీసు వుండాలి. అది పోనీయండి. లీవ్ ఫర్ యింటర్ డక్షను అయిన తరువాత మంత్రిగారు దానిని చర్చకు తీసుకోండి అని ప్రతిపాదించి దాని మీద మాట్లాడాలి. ఆయన మాట్లాడవలసిన అవసరం లేదను కుంటే బలవంతం లేదు. ఆయన మాట్లాడకున్నా మేము మాట్లాడుతాము.

మిస్టరు స్పీకరు :—నేను రూలు చదువుతాను.

" When a motion, that a Bill be taken into consideration has been moved any member may when called upon by the Speaker move an amendment to the Bill of which he has previously given notice;

Provided that in order to save time and repetition of arguments, a single discussion may be allowed to cover a series of inter-dependent amendments".

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—సెకండు స్టేజిలో అమెండుమెంట్సు తీసుకుంటాము.

శ్రీ సి.హెచ్. కాశయ్య (కొత్తగూడెం) :—అధ్యక్షా, ఏదైనా బిల్లు పెట్టినప్పుడు దాని యొక్క ఆబ్జక్ట్సు అండు రీజన్సును సర్క్యులేట్ చేయాలి.

శ్రీ జి. రాజారాం :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా కాలం నుండి యిక్కడ వున్నారు. ఆ బిల్లులో స్టేటుమెంటు ఆఫ్ ఆబ్జక్ట్సు అండు రీజన్సు, ఫైనాన్షియల్ కమిట్ మెంట్సు అన్ని వున్నాయి. అవి చాలవు, యింకా వివరాలు

కావాలి, చెప్పండి అంటే నాకు అభ్యంతరం లేదు. సుందరయ్యగారు ఎందుకు పట్టుబడుతున్నారో తెలియదు.

శ్రీ పి. సుందరయ్య :—శాసనసభలో సక్రమంగా చర్చ జరిగేదానికి బిల్లులు పెడుతాం

మిస్టరు స్పీకరు :—అమెండుమెంట్సు మూవ్ చేయవచ్చు.

శ్రీ జి. రాజారాం :—ఇది చాలా చిన్న బిల్లు మౌలికమైనటువంటి మార్పుల కొరకు అడగడం లేదు. స్టేటుమెంటు ఆఫ్ ఆబ్జక్ట్సు అండు రీజన్సులో మనవి చేశాను. రెండు వుద్దేశాలు వున్నవి. సెక్షను 22 కు ఒక అమెండుమెంటు, 37–ఎ కు అమెండుమెంటు. సెక్షను 39 కు ఒక అమెండుమెంటు. అమెండుమెంటు వుద్దేశాలు రెండే. ఒకటి. మన రాష్ట్రములో యింతవరకు కంట్రాక్టర్సుకు, వైర్ మెన్, లైన్ మెన్‌కు అలాంటి ఎలక్ట్రిసిటీతో సంబంధం కలిగి పని చేసే వారికి లైసెన్సు యిచ్చే అధికారము వుండేది 1960 లో ఒక రూలు చేసి బోర్డు నిర్మాణం చేశాము. 1970 లో హైకోర్టులో దానిని ఛాలెంజి చేయడంవల్ల రాష్ట్రప్రభుత్వానికి అధికారం లేదు. పవర్సు డెలిగేట్ చేయడానికి బోర్డు కానిస్టిట్యూట్ చేయడానికి బోర్డు కాన్‌స్టిట్యూట్ చేయడానికి లైసెన్సింగు బోర్డు అని అన్నందువల్ల దానిని పురస్కరించుకొని మార్చే ప్రయత్నం చేశాము. బోర్డుకు యివ్వకుండా, ఛీఫ్ ఎలక్ట్రికల్ యినస్పెక్టరును డిప్యూటి సెక్రటరీ టు గవర్నమెంటుకు యిచ్చి గవర్నమెంటుకే యివ్వాలని చేయడం జరిగింది. ఎందుకంటే ప్రిన్సిపల్ యాక్టులో యిది వుంది. దానిని మళ్ళీ కోర్టులో ఛాలెంజి చేయడం జరిగింది. కోర్టువారు ఏమన్నారంటే, మొదటి ఆర్డరు గెజ్‌లో వుంది చెల్లదన్నారు. తర్వాత గవర్నమెంటు ఆఫ్ యిండియాతో సంప్రదింపులు జరిపితే అనేక సూచనలు వారు చేశారు సెక్షన్ 37 లో ఒక ఎడిషనల్ క్లాజు పెడితే యీ బాధలు పోతాయని వారు సూచించారు, ఒక సందర్భములో ఉభయ సభలలో బిల్లు పాసు అయి రాష్ట్రపతి అనుమతి కొరకై పంపించడం జరిగింది. కాని రాష్ట్రపతి అనుమతి పొందడానికి మొదలే మినిస్ట్రీ ఆఫ్ హోం వారు చూచి సెక్షను 45 అమెండుమెంటు స్టైం కంజమ్ప్షన్ వుంటుంది దానికి బదలు సెక్షన్ 37 కు 37–ఎ అని అమెండుమెంటు పెడితే యీ వుద్దేశాలు పూర్తి అవుతాయని సలహా ఇచ్చారు. ఇవి అన్ని రాష్ట్రాలలో అమలులో వున్నవి. ఆంధ్ర ప్రదేశ్‌లో లేదు. కాబట్టి లైసెన్సు అనేది లేకపోతే ఎవరి యిష్టం వచ్చినట్లు వారు చేస్తారు. అనేక యాక్సిడెంట్లకు దారి తీస్తుంది. లైసెన్సు యివ్వడం చాలా అవసరం. wire men, Line men or any person, involving any electrical installation must have this licence. లైసెన్సు యివ్వడానికి 37-ఎ యిందులో అమెండుమెంటు పెట్టడం జరుగుతున్నది. సెక్షన్ 28 లో ఒక అమెండుమెంటు, 22, 39 లలోని అమెండుమెంట్లు రాష్ట్రములో విద్యుచ్ఛక్తి అపహరణ కాకుండా చర్యలు తీసుకోడానికి మాత్రమే సూచించడం జరిగింది. నాకు సంపూర్ణ విశ్వాసం వుంది. గౌరవసభ్యులందరు విద్యుచ్ఛక్తి అపహరణను అరికట్టాలనే దానికి బల బరుస్తారని. ఈ విధంగా కొన్ని ప్రతిపాదనలు చేయడం జరిగింది. [illegible]లో

ఎవరిపైనా అక్రమాలు జరుపాలని లేకపోతే ఎవరికైనా అన్యాయం చేయాలనే వుద్దేశం లేదు. విద్యుచ్ఛక్తి అపహరణకు సంబంధించి కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. కాబట్టి యిది మౌళికమైనటువంటి సూత్రాలతో కూడుకున్నట్టిదికాదు. ఇవి అన్నీ చిన్న అమెండుమెంట్సు. కాబట్టి గౌరవ సభ్యులందరు ఏకగ్రీవంగా అమోదించాలని కోరుతున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ ఎమ్. ఓంకార్ :—అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు ప్రవేశ
11-10 a. m. పెట్టిన ఎలక్ట్రిసిటీ సవరణ బిల్లు సభముందు ఉంది, నిజంగా ఈ సవరణలు చాలా ప్రమాదభరితమైనది ఈ ఎలక్ట్రిసిటి అనేది ప్రజలకు చాలా సౌకర్యాలు కలుగజేసి, వారి కష్టాలు తీర్చడంలో చాలా తోడ్పడుతుంది. పెత్తందారీ వ్యవస్థలో పాలక పక్షంవారు ప్రజలమీద మరింత భారం మోపే సరళిలో ఉంటున్నది. పై వర్గాలకు, ఉద్యోగస్థులకు అనుకూలమైన ఆలోచనలు, సవరణలు, చట్టాలు—ఇవన్నీ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో జరుగుతున్నాయి. ఇప్పుడు మంత్రిగారు ప్రతిపాదించిన సవరణలలో మొదటిది తీసుకుందాము. ఎవరైతే ఎలక్ట్రిసిటీని దొంగిలిస్తారో వారికి 37వ సెక్షను క్రింద విధిస్తున్న శిక్షలు చాలవని, దానికి బదులుగా తిరిగి వారు ఎన్నడూ కరెంటును కొనసాగించమని, డిస్‌కనెక్టు చేసిన తిరిగి కనెక్టు చేయడం జరుగదని చేస్తున్నారు. ఈ విధంగా 37వ సెక్షనుకు సవరణ చేస్తున్నారు. పైగా రెండు నెలలు జైలు శిక్ష కూడా అనుభవించాలి అంటున్నారు. ఈ సభలోనే అనేకసార్లు ఫిల్ఫరేజి గురించి చర్చలు జరిగాయి. ఈ ఫిల్ఫరేజి అనేది పెద్ద పెద్ద పరిశ్రమలలో జరుగుతున్నది. అది అంతా అధికారులు కుమ్మక్కై యి కమిషనులు పంచుకొంటూ చేస్తున్నారు కాని అధికారులకు తెలియకుండా ఎవరో చేస్తున్నారని నిర్దిష్టంగా వచ్చింది. అధికారులు వాటిలో ఉండడంవల్ల ఆ దొంగ వాడకందార్ల మీద ఏ విధమైన చర్యలూ తీసుకోకుండా సంవత్సరాల తరబడి కాలయాపన చేస్తున్నారని సభ దృష్టికి వచ్చింది. పెద్ద పెద్ద పరిశ్రమలవారు, పెద్ద పెద్ద ధనికులు అక్కడున్నటువంటి ఉద్యోగస్థులతో కుమ్మక్కయి ప్రత్యక్ష సహాకారంతో ఫిల్ఫరేజి చేస్తున్నారు. టెక్నికల్‌గా దానితో సంబంధం ఉంటే కాని అది జరుగదు. ఇందులో అటువంటి ఉద్యోగస్థులను వదిలివేసి ఉద్యోగస్థుల ప్రోత్సాహంతో చేయబడుతున్న కంజ్యూమర్సుకు శిక్ష వేస్తున్నారు. ఇంతవరకూ ఒక్క పోలీసు డిపార్టుమెంటు మాత్రమే తమ పాత కక్షలను సాధించుకొనడానికి దొంగ కేసులు పెట్టి ప్రజలను నానా రకాల ఇబ్బంది పెడుతున్నదని పేరు మోసినది. ఇప్పుడు ఈ సవరణవల్ల పోలీసు డిపార్టుమెంటులాగ వ్యవహరించి రైతులను నానా అవస్థలు పెట్టడానికి అవకాశం ఉంటుంది. రమేజాబీమీద పెట్టిన కేసు గురించి మనకందరికి తెలుసు. రమేజాబీ కూడా ముగ్గురు అమ్మాయిలను తీసుకొని వచ్చినదని కేసు పెట్టారు నా దగ్గర తగిన సమాచారం ఉంది. పోలీసులు మంత్రులు కూడా ఇందులో ఉన్నారు. "తీర్పు, మార్పు" సినిమాల ప్రొడ్యూసరు అయిన శ్రీ విశ్వేశ్వరరావు గారు, భానూ ఫిలిమ్సు

డిస్ట్రిబ్యూటర్సు (శ్రీ) కృష్ణారావు, కేశవరావుగార్లు కుమ్మక్కయి ఓర్పు అనే సినిమాను అని తీసుకొనివచ్చి ఈ ని అంతా చేశారు.

(శ్రీ) జి. రాజారాం :—దీనికి దానికి సంబంధం ఏమిటి ?

(శ్రీ) ఎం. ఓంకార్ :—దొంగ కేసులు ఎట్లాగ పెడతారో రిఫరెన్సు ఇచ్చాను. రాజకీయ నాయకులు ప్రజలను జైలుకు పంపించే దుకు దీనిని ఉపయోగిస్తారు కనుక దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. దీనికి బాధ్యులుగా ఉన్న ఉద్యోగస్థులను శిక్షించాలి. ఆ సవరణ నేను చదివి వినిపిస్తాను. క్లాజు 2 లో ఇప్పుడు ఉన్నది తీసివేసి నా సవరణను ఉంచాలని కోరుతున్నాము

"Provided further that wherever pilferage of energy takes place, the concerned officer or officers who are made responsible under Rules of the Act shall be exclusively held responsible for it and liable for punishment including fines, penalties and prosecution".

కాబట్టి వాళ్ళను శిక్షించవలసి వుంటుంది అదేవిధంగా క్లాజు 3 కు చేసిన సవరణ ఉంది. లోపల ఒక మీటరు వుండగా బయట ఇంకొక మీటరు పెట్టుకొంటున్నారు. దానికి మాకు అభ్యంతరం లేదు. కాని దానిమీద కిరాయి చెల్లించవలసిన అవసరం లేదు అంటున్నారు.

(శ్రీ) జి. రాజారాం :—ఆ మీటరు మేమే పెడుతున్నాము కనుక దాని ఖరీదు వుండదు

(శ్రీ) ఎం ఓంకార్ :—ఇప్పుడున్న అధికారాలు చాలవని ఇంకా పెంచి సెక్షనును 39 ని సవరిస్తూ వారు పెట్టారు. అది పూర్తిగా తీసివేయాలి. అది చాల అక్రమం, అన్యాయం. దానికి బదులుగా రైతులకు అనుకూలమయిన విధంగా ఎలక్ట్రిసిటీ బోర్డు చట్టాన్ని మార్చవలసి వుంటుంది. ఇప్పుడు వ్యవసాయదార్లమీద విధిస్తున్న రేట్లు చాలా దారుణంగా ఉన్నాయి. ప్రతీ రేటు 12 పైసలకు చెల్లించవలసి వుంటుందని సవరణ పెట్టాము. దీనిని సభవారు ఆమోదించాలని ప్రార్థిస్తున్నాను. మినిష్టరుగారుకూడా వీటిని స్వీకరించాలని కోరుతున్నాను. ఈ రోజున ఎలక్ట్రిసిటీ బోర్డు ప్రజలకు అందుబాటులో లేదు. చాలా దూరంగా వుంది. 8 వేల రూపాయలనుంచి 10 వేల రూపాయలవరకు లంచాలు యిస్తే తప్ప గ్రామాలకు ఎలక్ట్రిసిటీ మంజూరు కావడంలేదు. గ్రామాలలో ఎలక్ట్రిసిటీ వుండి కొత్త కనెక్షన్సు తీసుకోవాలి అంటే ఒక్కొక్క బావికి 300 రూపాయలనుంచి 800 రూపాయల వరకు లంచాలు యివ్వవలసి ఉంటున్నది. ఎక్కడయినా ఎలక్ట్రిసిటీకి సంబంధించి స్థంభాలు, కండక్టర్లు తీసుకొనిపోవడానికి బండి కిరాయిలు, కూలి డిపార్టుమెంటే భరిస్తుందని చెబుతారు. కాని ఎక్కడా బండి కిరాయిలుగాని కూలికట్టికాని ఇవ్వడం లేదు వినిమయదారులనుంచి తీసుకొంటున్నారు కనెక్షన్సు సీనియారిటీని బట్టి ఇవ్వాలని వుంటే అలాగ యివ్వకుండా అప్పటికప్పుడు ఎవరయితే లంచాలు ఇస్తారో, ఎవరయితే రాజకీయ ప్రభావం కలుగజేస్తారో వారికే యివ్వడం జరుగుతున్నది జనగాం తాలూకాలో వెలిదండిఆనే గ్రామంలో వీరాంజనేయ పవర్ మెన్

కోఆపరేటివ్ సొసైటీ ఆరు సంవత్సరాల క్రిందట పెట్టారు. దానికి అప్పులు మంజూరు అయినాయి. నేను రెండు సంవత్సరాలనుంచి వ్యయంగా వెళ్ళాను, రిప్రజంటు చేశాను, డి.ఒ. లెటర్లు వ్రాసాను—కాని వారికి ఎలక్ట్రిసిటీ యివ్వలేదు. ఈరకంగా చాలా ఉన్నాయి. ఫిల్ఫరేజీగురించి రైతాంగంమిదే బాధ్యత పెట్టవలసిన అవసరం లేదు. అధికారులను శిక్షించాలి. ఇప్పుడు జరుగుతున్న అన్యాయాలు అరికట్టాలి. వ్యవసాయదార్లకు ఇప్పుడున్నటువంటి రేటు కాకుండా 12 పైసలకు తగ్గించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

11-20 a. m. శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— అధ్యక్షా, ఎలట్రిసిటీ డిపార్టుమెంటు ప్రజలకు ఏదైనా కొంత సహాయము చేయాలి. కొంత సదుపాయం చేయాలి. దేశముప పేరు తెచ్చుకోవాలి. కాని దానికి బదులు పదే పదే ఏదో రూపములో వారు చెల్లించవలసిన డబ్బు పెంచుతూ వారిమీద అదనపు భారం వేస్తూ ఉంటే వారికి చాల కష్టము అవుతుంది. అది బాగుండదు. దయచేసి మంత్రిగారు కొన్ని అయినా ఆలోచన చేయాలి. రైతులకు ఏదైనా సౌకర్యము చేసే దానికి బదులు కఠినమైన శిక్ష వేగ డానికి కూడా ఇప్పుడు తయారయినారు. ఈ ఇబ్బంది పడేది రైతులు. అనుభవించేది వారు. ఇది సామాన్యంగా ఉండే పరిస్థితి. రెండు సంవత్సరాలు జైలు శిక్ష అనేది దారుణం. ఇప్పుడు ఇస్తున్న శిక్షలు చాలవా? ఎంతో పెనాలిటీ వేస్తున్నారు. దానికి ఎవరూ ఆటంక పరచడానికి వీలు లేదు. మీరు దర్యాప్తు చేయండి. కావాలంటే పీనల్ టాక్స వేయండి. వేస్తూనే ఉన్నారిప్పుడు. 10 రెట్లు 15 రెట్లు ఎంతో అంత. అది కాకుండా ఇప్పుడు జైలుకి కూడా పంపించే ఆలోచన పెడితే బాగుండదు. ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం ఏ శిక్ష అయితే వేయవచ్చో ఆ శిక్ష వేయడానికి వీలుంది అని ఇదివరకు చెప్పారు. ఇప్పటికే రైతాంగంమీద వేస్తున్న పన్నులు చాలు దయచేసి వారిని జైలుకి పంపించేది మాత్రం చేయవద్దని నేను రాజారామ్ గారిని కోరుతున్నాను. ఈ వేళ మనం ఈ రకంగా ఇటువంటి అధికారాన్ని చేతుల్లో పెట్టుకొని దీనితో బెదిరించి చేయాలి అంటే మంచిది కాదు. కేవలం రైతు మాత్రమే కాదు. దానిలో అనేకమంది ఉన్నారు. ఉద్యోగస్తులుంటారు. అనేకమంది పెద్దలుంటారు. కాబట్టి జైలుకి పంపించే పద్ధతి తక్షణం విరమించాలని ఆ ఆలోచనకు స్వస్తి చెప్పాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

ఇప్పుడు కెపాసిటర్స్ పెడుతున్నారు. నేను ఒక గ్రామం సంగతి చెబుతాను. అరిపాలెం అనే ఊరిలో నూరు కెపాసిటర్స్ అక్కడ పెట్టవలసి ఉంది అవి కొన దానికి రు 5,000 రూపాయలు కావాలి. దానిని వారు ఎక్కడనుంచి తీసుకుస్తారు. ఇంతవరకు అవి లేకుండానే పని జరిగింది. అనేక సంవత్సరాలు పని జరిగింది. కాని ఇప్పుడు మీరు కావాలని చెప్పారు. పెట్టలేదు కాబట్టి మీరు పీనల్ టాక్సు వేస్తున్నారు. ఇటువంటి వాటికి టైము ఇస్తూ ఉండాలి. అది ఏమీ లేకుండా వారిని నిర్బంధం చేసి ఈ రకంగా వారిని బలవంతం పెడితే మంచిదికాదు. ఎక్కడికైనా సరే వెళ్ళి అన్నీ ఆండిస్పాట్ డెసిషన్స్ తీసుకొని అమలు చేస్తామని ప్రభుత్వం అంటున్నారు. గ్రీవెన్సెస్ ఏమైనా ఉంటే తొలగిస్తామని నిర్ణయం

చేశారు బాగుంది. ఎలట్రిసిటీకి సంబంధించిన ఇబ్బందులు ఏమైనా ఉంటే తెలియ పర్చమని మీరు ఏ గ్రామానికైనా సరే మీ ఇష్టము వచ్చిన గ్రామానికి వెళ్ళి అడగండి. ఎన్ని వస్తామో మీరు చూడండి. వేలకువేలు. కుప్పలు కుప్పలుగా వస్తాయి. మినిమమ్ చార్జెస్ వసూలు చేస్తున్నారు. నా దగ్గరకు ఒకటి వచ్చింది. అక్కడ కరెంటు వేయనే లేదు. స్థంభాలు లేదు. పది వేల రూపాయలు చెల్లించమన్నారు. అందుచేత అట్లా కాకుండా పని తాలూకు పర్యవసానాన్ని కొంత ఆలోచన చేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతవరకు జరిగింది చాలు. ఇక మీదట అయినా సరే ఇటువంటి కఠినమైన చర్యలకు పూనుకోవద్దని మనవి చేస్తున్నాను.

షుగర్ కేన్ కి సంబంధించి ఇది ఇండస్ట్రియల్ కన్సంప్షన్ క్రింద భావించి ఆ రేటు వేస్తున్నారు. కేవలం వ్యవసాయానికి కెసా పెట్టుకొని పనిచేస్తూ ఉంటే, అందులోనూ మా ప్రాంతంలో ఒక్క రెండు గంటలు మాత్రమే ఆడుతూ ఉంటుంది. దాదాపు 8 గంటలు 10 గంటలు కేవలము నూతిలో ఉన్న నీరుమ బయటికి తీసుకు రావడానికి అవుతుంది. ఈ రెండూ కలిపి మొత్తం 12 గంటలకు కూడా ఇండస్ట్రియల్ కన్సంప్షన్ రేటు వేసి వారిని చెల్లించ మంటున్నారు. వారు చెల్లించక పోతున్నారు. బాధ పడుతున్నారు. కొన్ని వేలమంది కొన్ని లక్షల మంది గ్రామాలలో రైతాంగం నిత్యం పడుతున్న బాధ ఇది. అది వారు భరించడం కష్టం. దీనిని తిరిగి ఆలోచన చేయమని మంత్రిగారిని కోరుతున్నాను,

శ్రీ చేకూరి కాశయ్య:— అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఈ సవరణలు తీసుకురావడానికి ఎందుకు ఇంత ఆదుర్దా పడిందో అర్థము కాకుండా ఉంది. కాని ఈ సవరణలు చూసిన తరువాత ఈ రాష్ట్రప్రభుత్వము యొక్క వైఖరి ఈ అంశం ద్వారా మనం గ్రహించడానికి అవకాశం కలిగిందని నేను అభిప్రాయ పడు తున్నాను. ఎమర్జన్సీ ఉన్నంతకాలం ఎమర్జన్సీని అడ్డము పెట్టుకొని వారికి అధి కారాలతో రాష్ట్ర ప్రభుత్వములో ఉన్నటువంటి అన్ని శాఖలు అన్ని అంగాలు. ఎలట్రిసిటీ బోర్డువారుగాని ఇతర శాఖలవారుగాని వ్యవహరించడానికి అవకాశం దొరికింది. కాని దేశంలో వచ్చినటువంటి పరిణామాల ఫలితంగా ఈ ఎమర్జన్సీ ఆనేది పోయింది. ప్రజలలో చైతన్యం వచ్చింది ప్రజలుకొంత ఉన్న విషయాన్ని గట్టిగా మాట్లాడేటటువంటి కాలం వచ్చింది. గట్టిగా మాట్లాడే ప్రజలను వారి నోరు నొక్కడానికి ఇప్పుడు ఎమర్జన్సీ అనేది ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి అధి కారపరధిలో ఉన్న విషయం కాదు కాబట్టి ఇంకొక రూపేణా పరోక్షమైనటు వంటిది ప్రజల నోరు నొక్కడం కోసం ప్రయత్నం చేస్తు ఉన్నట్టు మనకు రాష్ట్ర ప్రభుత్వం ఈ వైఖరి ఈ విషయంలో స్పష్టంగా కనిపిస్తుఉంది. ముఖ్యంగా పోలీసులలో అధికారాలు ఉన్నాయి. అధికారాలు దుర్వినియోగం చేస్తున్నారు అంటే మనం అర్థం చేసుకోగలం. ఎందుకంటే అనేక సంవత్సరాలనుంచి అధికారాలను దుర్వినియోగం చేసేటటువంటి సాంప్రదాయాలు సంఘటనలు ఈ శాఖలో అనేకముగా చూస్తూ వచ్చాము. క్రిమినల్ ఏక్షన్స్ తీసుకోడంకూడా మనం చూస్తూ వచ్చాము. కాబట్టి దీనిని అర్థం చేసుకోగలం. కాని ఎలక్ట్రిసిటీ శాఖలో

11-30 a.m. క్రిమినల్ పవర్స్‌కోసం తాపత్రయపడే లక్షణాన్నిమాత్రం మొట్టమొదటిసారిగా మనం ఇప్పుడు చూస్తున్నాము. బహుశః ఇది ప్రారంభం కావచ్చు. ఎందుకంటే ఈ రాష్ట్ర ప్రభుత్వంలో ప్రధానమైనటువంటి బాధ్యత గలిగినటువంటి ఫైనాన్సు శాఖ మంత్రిగారు నిర్వహిస్తున్నటువంటి పోర్టుఫోలియో ద్వారా మొదటిసారిగా ఈ రాష్ట్ర ప్రభుత్వము యొక్క వైఖరిని మనకు సూచనప్రాయంగా అర్థము చేసుకోడానికి అవకాశం కలిగిందేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. బహుశః ముందు ముందు ఈ 45 రోజులు జరిగే సభలోగాని ఇకముందు రాబోయేటటువంటి ప్రభుత్వ చర్యలలోగాని ప్రతి శాఖకూడా ఏదో ఒక క్రిమినల్ పవర్స్‌కోసం ఉపయోగపడేటటువంటి బిల్లులనుగాని అధికారాలనుగాని స్వీకరించడానికి ప్రయత్నము చేయడంకోసం ఇది నాందిగా ఉంటుందేమో అని నేను అభిప్రాయపడుతూ వున్నాను. కాని నేను సవినయంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది ఏమిటంటే ఈ రకమైనటువంటి ఆలోచన ఈ పెత్తందారీ ఆలోచన. ఈ క్రిమినల్ స్వభావం కలిగినటువంటి ఆలోచన, ప్రజలమీద జులుము చేయాలి అనేటటువంటి ఆలోచన. క్రిమినల్ పవర్స్‌ని తీసుకుంటాము ప్రజలను జైలుకి పంపుతాము వంటే అధికారం మాకు ఉంది అనేటటువంటి ఆలోచనా ధోరణి మంచిది కాదని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. బహుశః ఇక ముందుకూడా ఇతర మంత్రిత్వ శాఖలనుంచి ఇటువంటి ప్రపోజల్స్ వచ్చే ప్రమాదం ఉందని నేను అభిప్రాయపడుతూ ఉన్నాను. కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నేను సలహా చెబుతున్నాను. ఆనాడు కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం ఎమర్జన్సీ రావడం, తీసుకురావడం ఆ పరిస్థితులు ఏమైనప్పటికీకూడా కేంద్రంలో ప్రభుత్వం లేదు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఆఎమర్జన్సీ లక్షణాలను ఇందులో ప్రవేశపెట్టి ప్రభుత్వాన్ని సాగించాలని ప్రభుత్వాన్ని నడపాలనే ఆలోచన చేస్తేమాత్రం అది మాకు మంచి ప్రతిష్ఠనుగాని పేరునుగాని మంచి అవకాశాన్నిగాని ఈ రాష్ట్రంలో ఇవ్వదు అనేమాట నేను మీతో మనవిచేస్తున్నాను. అందువలన మీరు పరిశీలన చేయండి. అసలు ఈ క్రిమినల్ క్లాజు పెట్టవలసిన అవసరం ఎందుకు వచ్చింది. మీరు పరిశీలన చేయండి. వందల సంవత్సరాలుగా ఈ దేశంలో అనేక రాష్ట్రాలలో ఈ రాష్ట్రంలోకూడా ఎలక్ట్రిసిటీ బోర్డులు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులు పని చేస్తున్నాయి. పని చేస్తున్నప్పుడు ఇన్ని సంవత్సరాలనుంచి పని చేయగలిగినటువంటి ఈ శాఖలు యీ అధికారులు యీ నాడు ప్రత్యేకముగా యీ క్రిమినల్ సబ్జెక్టుకోసం ఎందుకు తాపత్రయ పడుతూ వున్నారు? ఎందుకు వారు పడుతూ వున్నటువంటి తాపత్రయానికి రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి అధినేతలు, నాయకులు ప్రజా ప్రతినిధులుగా చెప్పుకుంటున్నటువంటి ఒక పార్టీ ప్రతినిధులుగా వున్నటువంటి యీ నాయకులు ఎందుకు యీ సలహాలకు లొంగిపోతూ వున్నారు అనేటటువంటిది మీరు తిరిగి మరొకసారి సమీక్ష చేసుకోండి. ఈ బిల్లును మీరు వాయిదా వేయండి. మీరు రాష్ట్ర ప్రభుత్వంలో సమగ్రంగా ఆలోచించండి. మీరు మంత్రివర్గం కూర్చుని ఆలోచించండి. కేవలం మంత్రివర్గం మాత్రమేగాదు. మీ పార్టీలో కూర్చున్న తమ తోటి శాసనసభ్యులతో సహచరుల తోటి కూడా మీరు సంప్రదించండి. మీ పార్టీలో కూడా వేలాదిమంది రైతాంగానికి ప్రాతినిధ్యం వహించేటటువంటి అనేకమంది స్నేహితులు వచ్చారు. వేలాది

మంది వాడకం దార్లకు సంబంధించినటువంటి చిన్న చిన్న వాడకందార్లకు ప్రతినిధులుగా వచ్చినవారు ఉన్నారు. వారిలో కూడ ఆవేదన ఉన్నది. ఆందోళన ఉన్నది. ప్రజలకు ఏదో సహకారం చేయాలి. మంచి పనులు చేయాలి అనే ఉద్దేశంతో వచ్చిన మిత్రులు ఈ వేళ అనేకమంది ఈ సభలో మీ పార్టీ పక్షాన ఉన్నారు మీరు దయచేసి వారిని సంప్రదించండి. వారు అంగీకరించినప్పుడు మాత్రమే మీరు ఈ సభ ముందుకు తిరిగి ఈ బిల్లును తీసుకురండి కాని వారెవరినీ సంప్రదించకుండా కనీసం ప్రతిపక్షాలను కాక పోయినా పార్టీలో ఉన్నటువంటి మీ పక్ష మిత్రులను కూడా సంప్రదించకుండా ఇటువంటి ప్రజాదరణ పోగొట్టుకున్నటువంటి ప్రజలుమీద పెత్తనం సాగించాలి అనేటటువంటి పెత్తందారీ భూర్జువా స్వభావం కలిగినటువంటి ఇటువంటి లక్షణాలు కలిగినటువంటి వాటిని చట్టాల ద్వారా బిల్లులద్వారా, మీరు తెచ్చినట్లయితే, — ఇది మంత్రులుగా కూర్చున్న వారికి కనిపించకపోవచ్చు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వారికి కనిపించక పోవచ్చు కాని మీ పార్టీలో ప్రతినిధులుగా ప్రజలమధ్య ఉన్నటువంటి వారికి ఎంత అవమానకరం అయినటువంటి పరిస్థితి. ఎంత ఆదోళనకరమైన పరిస్థితి ఎంత దీనాతి దీనమైన పరిస్థితి ఆ మిత్రులకు మీకు కల్పిస్తున్నారో కూడా మీరు ఆలోచించ వలసింగిగా కోరుతూ ఈ క్రిమనల్ నేచర్ కలిగినటువంటి ఈ సెక్షన్. రెండు నెలలు మూడు నెలలు జైలులో వేస్తాము, జైలులో వేసే అధికారాలు మాకూ ఉన్నాయి. మేమూ పోలీసులమే, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వట్టి ఇంజనీర్లు అనుకుంటున్నారా. మాకూ మీసాలు ఉన్నాయి మా చేతుల్లో కత్తులున్నాయి. మాకు అన్నీ ఉన్నాయి పోలీసు అధికారాలు ఉన్నాయి, ఒక వేషమే లేదు కాని అన్ని ఉన్నాయి అనేటటువంటి స్వభావాన్ని దయచేసి విరమించుకోవడం చాల అవసరం అని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. దీనితో బాటు ఓంకారు గారు చెప్పిన మాట చాలా ముఖ్యమైనది. దయచేసి మంత్రిగారు దానిని గమనించాలి. గత 6 సంవత్సరాలుగా ఈ సభలో ఉంటూ ప్రభుత్వాలు చేస్తున్న వ్యవహారాలు చేసే అవకాశం నాకు లభించింది, అసలు ఈ కరెంటు దొంగతనం ఎవరు చేస్తున్నారు అనేది పరిశీలించవలసిన అవసరం ఉంది. ఇది సాధారణ వాడకందారు చేస్తున్నాడా? హరిజనవాడలో ఒక లైటు పెట్టుకొని హరిజనుడో, గిరిజనుడో, సన్నకారు రైతో చేస్తున్నాడా? అని నేను అడుగుతున్నాను. ఈ దొంగతనానికి సంబంధించిన కేసులు రాష్ట్రప్రభుత్వం ముందు ఎన్నిఅయితే ఉన్నాయో అవన్నీకూడ ఈ రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వేత్తలు, బాగా డబ్బువున్నవారు, ఈ రాష్ట్రప్రభుత్వాన్ని లొంగదీసే వారు దొంగతనాలన్నీ చేస్తున్నారు తప్ప సామాన్య రైతాంగం కాదు. సామాన్య వాడకందార్లు కాదు. ఈ వాస్తవాన్ని మీరు సభముందు తీసుకురాకుండా ఏవరో దొంగతనం చేస్తున్నారు అనడం న్యాయం అయింది కాదు. దొంగతనం జరుగుతుంటే ఎవరూ సమర్థించరు. కరంటు వాడుకునే సామాన్య పౌరుడు కూడా తనకు కరంటు పెట్టుకునే అవకాశం లేకపోయినా సమర్థితుడు. హైదరాబాదులో ఒక పెట్టుబడిదారు అయిన వనస్పతి ఫ్యాక్టరీ యజమాని దొంగతనం వ్యవహారం ప్రభుత్వ దృష్టికి, బోర్డు దృష్టికి వస్తే అధికారులు ఏక్షన్ తీసుకుంటే

అధికారుల సలహామీద మీసా అరెస్టు జారీ చేస్తే ఎవరు ఆఉత్తర్వులను రద్దుచేశారు ఎవరు వారితో చేతులు కలిపారు ? ఏ శాసనసభ్యుడు గానీ. ఏ కార్మికుడు గాని అడ్డుపడలేదు. ఆనాడు ఉన్న రాష్ట్రప్రభుత్వ నాయకులుఅడ్డుపడి లాలూచి చేసిన సంఘటన సభ దృష్టికి తీసుకువస్తే ముందు 40 లక్షలు కట్టమని చెప్పి తర్వాత వారికి లొంగిపోయి 6 న్నర లక్షలు కట్టమని చెప్పింది రాష్ట్రప్రభుత్వం. అలాంటి దొంగలు ఈనాడు పట్టణంలో విహారం చేస్తున్నారు. దానికోసం ఒక చట్టాన్ని తీసుకు వచ్చి ఈ అధికారాన్ని క్రింది స్థాయిలో ఉన్న ప్రతిఒక్కరికి అంద చేసి ఆ ఆయుధాన్ని సామాన్య ప్రజలమీద ఉపయోగించడానికి రాజకీయ ప్రత్యర్థు ఉపయోగించడానికి, స్వతంత్ర్య వ్యక్తిత్వంగల వారిపై ఉపయోగించి వారి నోర్లు నొక్కడం కోసం చేసే ప్రయత్నం మంచిది. ముఖ్యంగా ఈ క్రిమినల్ ప్రొవిజన్ ఉపసంహరించాలి. అది వీలుకాకపోతే మంత్రిగారు ప్రతిపక్ష సభ్యులతోపాటు వారి పార్టీ సభ్యులతో ఈ విషయం చర్చించమని కోరుతున్నాను. వారి పార్టీయొక్క ఆమోదం దానికి రాదు. వారి పార్టీలో ఉన్నవారు కూడాదీనిని ఆలోచించగల శక్తి ఉన్నవారే. ఈ ఎమర్జన్సీ దోరనిలోలాంటి బిల్లు తీసుకువచ్చి శాసనసభను అగౌరవపరచి చర్యలు విరమించాలని కోరుతున్నాను. లేకపోతే బుద్ధిచెప్పవలసి వస్తుంది,

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— అధ్యక్షా, ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యంతో నేను ఏకీభవిస్తున్నాను కానీ ఆ ఉద్దేశ్యం నెరవేర్చే క్లాజులు ఇందులో లేవనేది నా బాధ కొన్ని అపోహాలకు, అనర్థాలకు దారితీసేవిగా ఉంది. సెక్షన్ 22 కు ఒక ప్రొవిజన్ ఏడ్ చేశారు. "Provided further that any person who is guilty of dishonest abstraction, consumption or use of any energy. shall not be so entitled to demand or to continue to receive supply of energy; and it shall be lawful for the licensee to discontinue, without notice, the supply of energy in respect of such person.." అని అన్నారు. దీంట్లో వచ్చే చిక్కు "Provided that any person who is guilty of dishonest abstraction." Who is going to determine his guilt? డిపార్టుమెంటువారే గిల్టు డిటర్మిన్ చేస్తారా ? If the department itself is going to come to a conclusion that he is guilty of dishonest consumption and without notice it is going to disconnect, then it will be bad in law. It will not be upheld. వాడు నాకు నోటీసు లేకుండా డిస్కనక్టు చేశారు, నాకు అవకాశం ఇవ్వలేదు. నేను డిబ్ఆనెస్టు కాదు అని కోర్టుకు వెళుతాడు. కోర్టు తీర్మానం అయిHe is held to be guily by the court అలాంటప్పుడు డిస్కనక్టు చేస్తామంటే సబబుగా ఉంటుంది. కోర్టులో కాన్విక్టు చేసిన తరువాత You can disconnect if he is found to be guilty of dishonestly using it. Provided that any person who is guilty or.. అనే బదులు *Who is found to be guilty or convicted having* **dishonestly abstracted.** అనేటువంటి క్లాజుల మధ్య "**Found to be guilty by the court or having been convicted by court for dishonesty.** అనేటువంటి మాట పెట్టుకుంటే

సబబుగా ఉంటుంది. ఇలా యథాతథంగా ఉంటే Unilaterally without giving notice to him, come to a conclusion that he has dishonestly used and then disconnect it. అది చాలా అపార్థాలకు, అనర్థాలకు దారి తీస్తుంది. కనుక దీనిని తిరిగి పునఃపరిశీలన చేయాలి. ఒకవేళ డిపార్టుమెంటు నిర్ణయానికి వచ్చాము అంటే కన్స్యూమర్ కు ఒక అవకాశం ఇవ్వాలి – ఇలా దొంగతనం చేసినట్లు మాకు తెలుస్తున్నది, డిస్కనక్టు చేస్తాము అని వాడికి నోటీసు జారీ చేసిన తరువాత డిస్కనక్టు చేస్తే బాగుంటుంది. 11-40 a. m.
He is guilty, Who has to determine ? Is the E. E or A. E. అది మాత్రము ఒక రకంగా నష్టము చేయాలని నేను ప్రభుత్వానికి విజప్తి చేస్తున్నాను. తరువాత లాస్టు క్లాజు ఒకటి ఉన్నది (సెకను శిక్ష). గౌరవనీయ మిత్రులు క్రిమినల్ పవర్స్ తీసుకొన్నారు అన్నారు. వాస్తవానికి వారు కొంత అపోహ పడ్డారు. ఇందులో క్రిమినల్ పవర్సు ఏమిలేవు. ఎందుకంటే ఏదైనా తెప్పు కమిట్ చేసినప్పుడు ఆటోమెటిక్ గా క్రిమినల్ పవర్సు వస్తాయి. ఏదో బస్ లో వెడుతూంటే ఒక రూపాయి కాజేసినా రెండు నెలల నుంచి 6 నెలల వరకు జైలు శిక్ష ఇస్తున్నారు. కొన్ని వేల రూపాయలు ఖరీదు చేసే ఎనర్జిని చాలా పా ఫిస్టికేటెడ్ మిషనరీని యూజ్ చేసి తెప్టు కమిట్ చేసిన వారికి జైలు శిక్ష ఇవ్వడం అన్నది చాలా సబబయినది. మిత్రులు చెప్పారు. తెప్టు అనేది సర్వసాధారణముగా చిన్న కన్స్యూమరు గాని, చిన్న కుటుంబీకుడు గాని చేయడు, రైతు చేయడు. ఎందుకంటే వారికి ఆ టెక్నిక్ తెలియదు. మీటర్లు మో..ము చేసి, దొంగ మీటర్లు తయారు చేసి తెప్టు ఎలా కమిట్ చేయాలన్నది వారికి తెలియదు. ఇది చాలా ఘరానా పెద్ద మనుష్యులు మాత్రమే చేస్తారు. మిత్రులు కాశయ్యగారు చెప్పినట్లు అటువంటి వారికి జైలు శిక్ష ఉండాలి అనే దానితో నాకు వారితో అభిప్రాయ భేదము ఏమీలేదు. కాని ఈ క్లాజు వల్ల వారికి జైలు శిక్ష ఇప్పించే దానికి బదులుగా జైలు శిక్ష ఇప్పించకుండా ఉండేదానికి ప్రయత్నము చేస్తున్నది. ఏమనంటే ',Provided that in the case of a second or subsequent conviction for such commission of theft, he shall be punished with imprisonment of either description for a term which may not be less than two months may not be shall not be అని పెట్టాలి. మొట్టమొదటిసారి తెప్టు చే_ శిక్ష ఎందుకు ఉండదు ? ఇండాలి. ఒక చిన్న బ్రెడ్ దొంగతనం చేస్తేనే జైలు శిక్ష వేస్తున్నారు. లేకపోతే మొట్టమొదటి సారని ఉదారంగా వదిలితే వదలి వేయవచ్చు. మీరు క్వాంటిటీ స్పెసిఫై చేయండి. ఇన్ని వేలరూపాయలు ఖరీదు చేసే ఎనర్జి తెప్టు కమిట్ చేస్తే ఫస్టు క్రైము కాని సెకండు క్రైముకాని శిక్ష ఉండేలా చూడాలి. suppose he has committed theft of one lakh rupees of energy అప్పుడు ఫస్టు క్రైమని వదలివేయడమేనా ? ఊరికే వదలి వేస్తారా ? ఇప్పుడు ఉన్న ఈ క్లాజును మేజిస్ట్రేటు సమగ్రంగా చదవకుండా ఈ ఆక్టు ఉద్దేశం ప్రకారం మొట్టమొదటిసారి తెప్టు కమిట్ చేసి ఉంటే దానికి శిక్ష ఇవ్వరాదా ? రెండవసారి తెప్టు కమిట్ చేస్తే it may not be less than two months may not

కూడా వస్తుంది. Shall not be అని ఉండాలి. లేకపోతే టిల్ ది కోర్టు రెయిజ్ అయ్యేంతవరకు అని కూడా శిక్ష విధించ వచ్చు. కాబట్టి దీనిని డిటరెంట్‌గా యూజ్ చేసే దానికి మీ ఉద్దేశం క్లియర్‌గా ఉండాలి. ఇంత క్వాంటిటీ ఎనర్జీని తెప్టు చేస్తే ఇంత శిక్ష ఇవ్వాలని ఏర్పాటు చేయాలి. ఈ క్లాజు 39 లో మే, షల్ ఏది ఉపయోగించాలి. అనేటటువంటిది దయచేసి ముందు తీర్మానము చేసుకోవాలి. మే నాట్ అంటే అర్థము లేదు. ఇప్పుడు సెకండు, ఆతరువాత తెప్టులకు శిక్ష ఇస్తున్నారు, అందులో రెండు నెలలకు తక్కువ కాకుండా శిక్ష ఇచ్చారు. This amendment will become useless. It will be redundant. It may not be necessaiy. ఎందుకంటే మేజిస్ట్రేట్ రెండవసారి తెప్టు కమిట్ చేసినప్పుడు వెనుక వారు జైలు శిక్ష ఇస్తూ ఉన్నారు. అంటే రెండు నెలలకు అంటే ఆ ఉపయోగించిన పదజాలము మాత్రము సక్రమంగా, స్పష్టంగా లేదని నేను చెపుతున్నాను. తరువాత తెప్టు అనేటటువంటిది పెద్ద పెద్ద పట్టణాలలోనూ, పెద్ద పెద ఫ్యాక్టరీలలోనూ జరుగుతోందని మనకందరికీ తెలుసు. జరిగిన ఇన్‌వెస్టిగేషనులు చూస్తే మామూళ్లు ఉన్నాయని తెలుస్తోంది. డిపార్టుమెంటు పీపుల్‌తో కూడా కలుపుకొని తెప్టులు జరుగుతూ ఉన్నాయి. కొన్ని లక్షల రూపాయలు ఖరీదు చేసే ఎనర్జీ హైదరాబాదులో తెప్టు జరుగుతూ ఉంది, కావాలంటే మనము ఎవరైనా పోయి పట్టుకోవచ్చు. దీనిని అరికట్టే దానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారు ? కాశయ్యగారు చెప్పారు. క్రిమినల్ పవర్స్ తీసుకుంటున్నారన్నారు. అవసరమైన క్రిమినల్ పవర్స్ తీసుకొని దీనిని అరికట్టవలసిన అవసరం ఉందని నేను అంటున్నాను. ఒక విజిలెన్సు సెక్షను కావాలి. విజిలెన్సు సెక్షనుకి స్ట్రెయిటుగా సబిన్స్పెక్టరుగాని, సర్కిల్ ఇనస్పెక్టరు గాని రిపోర్టు ఇవ్వడం జరగాలి. He must be in a position to go and file a charge sheet in a Court. దానిని ఋజువు చేయాలి. అలాంటి సవరణకు ఓంకార్‌గారు ఇచ్చిన అభిప్రాయం తీసుకోవాలి. Officers who are responsible for the pilfereage must be surcharged. Unless you are going to impose some obligation on their part these thefts will not be detected. Responstbility on the officers who are looking after this distribution, vigilence and detection ఉండాలి. ఇది కూడా ఈ బిల్లులో తేవలసి ఉంటుంది. ఈ బిల్లును సమగ్రంగా పరిశీలించాలి. లేకపోతే ఉద్దేశము ఒకటి ఉండవచ్చును కాని పదజాలాన్ని వేరేరకంగా ఉపయోగించి అసలు ఉద్దేశాన్ని నెరవేర్చలేని దుస్థితిలో ఉండరాదని విన్నవిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపురం) :—అధ్యక్షా, అయ్యపురెడ్డిగారు కేసును వకీలుగా అసెంబ్లీలో వాదించారు. కాని అసలు విషయం ఏమిటి ? ఈ చట్టం ఎప్పుడు తయారయింది ? ఈ చట్టం వల్ల కన్‌స్యూమర్‌కి జరుగుతున్నటువంటి నష్టం ఏమిటి ? ఈ ఎమెండుమెంటు వల్ల అదనముగా జరుగుతున్నటువంటి అపకారం ఏమిటనేటటువంటిది ఆలోచన చేయాలి. ఆ పద్ధతిలో ఆలోచన చేసి

నప్పుడు ఈ ఎమెండుమెంటు అవసరం అవునా కాదా అన్నది నిర్ధారణ చేయవచ్చు. ఈ చట్టం ఎవరు తయారు చేశారండి ? దానిని బ్రిటిష్ వారు తయారు చేశారు. ఎందుకు చేశారు ? వారి ప్రయోజనాలను కాపాడుకోనేదానికి అంతా వారికి అనుకూలముగా అధికారులకు అధికారాన్ని దఖలు చేసి కన్స్యూమర్ పైన దెబ్బకొట్టి దానికి తయారుచేసినటువంటి ఈ చట్టాన్ని సమూలంగా సవరించితే తప్ప అరాకారిగా మీరు తీసుకొని వస్తే అది ఏమాత్రము పనికిరాని ఎమెండుమెంటుగా ఉంటుంది. అందువల్ల ఈ ఎమెండుమెంటును ఉపసంహరించుకోవలసినదిగా నేను కోరుతున్నాను. దీనిలో ఉన్నది ఏమిటి ? డిసానెస్ట్ అబ్‌స్ట్రక్షను. ఎవరండి వీటిని తేల్చవలసినది? ఎవరైతే ఇప్పుడు లంచాలు తీసుకొని వ్యవహారము జరుపుతున్నారో వారి చేతిలో మరల మీరు ఇది పెడుతున్నారు. అంటే ఇంకా లంచాలు ఎక్కువ తీసుకోండి అంటున్నారు. ఎవరండి చెప్పవలసినది. ఆ అధికారి కదా. అక్కడి లైను చూసే వారు కదా. వారు ఇప్పుడు చేస్తున్నది ఏమిటి? లైను లాసెస్, పిల్ఫరేజి కలసి 28 శాతము ఉన్నదని చెప్పి అధికారులే చెపుతున్నారు. అట్లాంటి అధికారులకు మరల మనము అధికారాన్ని దఖలు చేయడమే. ఇదివరకు చట్టములోనే ఎక్కువ అధికారాలు ఉన్నాయి. ఆ అధికారానికి ఇంకొక అధికారాన్ని తోడుచేసి కన్స్యూమర్సును దివాళా తీయించడము, రైతాంగాన్ని దోపిడీ చేయడమే తప్ప వేరు కాదు. అందువల్ల ఈ ఎమెండు మెంటును తప్పకుండా ఉపసంహరించుకోవాలని కోరుతున్నాము, రెండవది, మెషినరి. గిల్టి ఆఫ్ డిస్ ఆనెస్ట్ ఎబ్‌స్ట్రక్షన్. ఏది మెషినరి ? ఏది 11-50 a.m.
ఏజెన్సి ?

దొంగతానే అయి దొంగతనాన్ని పట్టుకోవాలంటే ఎట్లా ? ఇది ఏ మాత్రం సరిపోదు. అలా కోరగా లాస్ట్‌లో పీనల్ సెక్షన్ పెట్టారు. ఎవరైతే దొంగలు అవి తేల్చాలో అది తేల్చే విషయం గాక ఎవరైతే దొంగతనంగా తీసుకొన్నారో వారిని పనిష్ చేస్తామని చెప్పి పీనల్ సెక్షన్ పెట్టడం అన్యాయం చేసినట్లు అవుతుంది. అమాయిక రైతాంగం, ఎవరికైతే ఈ పరిస్థితులు తెలియవో వారిని బలి చేయడం అవుతుంది. ఇది ప్రభుత్వం గమనించాలి. దీనిని తప్పనిసరిగా ఉపసంహరించాలి. మీటర్ వున్నది. ఈ మీటర్స్‌కు రైతులనే బాధ్యులుగా చేశారు. సీల్ దగ్గర నుంచి ఏ మాత్రం దెబ్బ తగిలినా దానికి కారకులు రైతు అని రైతు మీదే నేరం మోపుతున్నారు. ఈ అమెంఢ్‌మెంట్ ద్వారా వచ్చేది ఏమంటే—సీల్ పోయిందంటే పెనాల్టి వేస్తున్నారు. ఈ డిపార్ట్‌మెంట్ ఎందుకు ఉన్నదో అర్థం కావడం లేదు. దొంగ దొర అనేది ఇక్కడ తీసుకురావలసిన అవసరం లేదు. డిపార్ట్‌మెంట్ వున్నది. రీడింగ్ వున్నది. కన్‌సంప్షన్ ఆఫ్ యూనిట్స్ వున్నాయి. దానిని బట్టి దీనిని తొలగించవలసింది పోగా దొంగ దొర అని చూడడం చాల అన్యాయం. మీటర్ వున్నది మీటర్ ప్రకారం వాడుకున్నారు. యూనిట్స్ చూపిస్తున్నాయి. దానిని బట్టి చేయవచ్చుగదా ? అధికారులు అందుకే గదా వున్నది? మీటర్‌కు బాధ్యుడిగా చేసిన రైతును. ప్రభుత్వం మీద బాధ్యత లేకుండా అతనిని దొంగగా చిత్రించడం దానిమీద

పెనాల్టీ వేయడం అనేది అన్యాయం. ఇంకొకటి కూడ యిదివరకు వారి దృష్టికి తీసుకువచ్చాము. నోషనల్ డిస్‌కనెక్షన్స్ నెలలో 21వ తేదీ లోపల కట్టకుండా ఉంటాడు. బిల్ లేకుండా చార్జెస్ చేస్తూ ఉంటారు. ఆ నెలకు కట్టలేదు, కాబట్టి డిస్ కనెక్ట్ చేస్తున్నామని వ్రాసి సంవత్సరం తరువాత మొట్టమొదటనే డిస్ కనెక్ట్ చేసినామని నాలుగువేలు అయిదు వేల రూపాయలు పెనాల్టీ పడిందని నోటీసు యిస్తున్న అధికారి ఎవరు ? ఎవరైతే నోషనల్ డిస్‌కనెక్షన్ చేసినమని రైతాంగానికి తెలియ చేయకుండా ఉంటారో వారే. వెంటనే రైతుకు తెలియచేసినట్లయితే పెనాల్టీ పడదు గదా ? రైతుకు తెలియజేయకుండా నోషనల్ డిస్‌కనెక్షన్ చేసి వేల రూపాయలు పెనాల్టీ వేశారు. రాయలసీమలో నోషనల్ డిస్‌కనెక్షన్స్ ఉంటే తొలగించమని చెప్పినా కూడా. అక్కడ ఉన్న అధికారులు అసలు ఖరపలేదు, దానిని దృష్టికి తీసుకువచ్చినా కూడ యింతవరకు పట్టించుకోదలచుకోలేదు. నోషనల్ డిస్‌కనెక్షన్ పేరిట ఈ విధంగా పెరిగిపోతున్నది. వెంటనే ఆ పెనాల్టీలు రద్దుచేయాలి. లైన్‌లాసెస్ దాదాపు 20 పర్సెంట్ వున్నదని తెలుస్తున్నది. ఇంత పెద్ద లైన్ లాసెస్ ప్రపంచంలో ఎక్కడా లేదని చెబుతున్నారు. లైన్ లాసెస్ ఎందుకు అరికట్టలేదు. దానిని అరికట్టలేకపోగా రైతాంగం మీద రేట్స్ పెంచటం. పెద్దపెద్ద వారు పిల్‌ఫరేజ్ చేసినా ఆసిల్‌ఫరేజ్ చార్జెస్ అ లైన్ అంతా కలిసి 25 పర్సెంట్ వారి మీద పడుతోంది. జనరేషన్ చార్జెస్ చేస్తున్నటువంటిది 34 పైసలు. పిల్‌ఫరేస్ పెద్ద పెద్ద వారు చేస్తున్నటువంటివి, అల్విన్ వారు రెండుకోట్ల రూపాయలు కట్టకుంటే ఏమి చేశారు. పెద్దపెద్దవారు లక్షల రూపాయలు ఎగగొడుతూ ఉంటే అది ఏమి చేశారు. దానినంతా జమ పెట్టి చార్జెస్ తగ్గించవలసింది పోగా అదనంగా అధికారాలు తీసుకొని దొంగతనం కూడ చేస్తున్నారని నేరం మోపి శిక్షలు వేయడం ఏ మాత్రం సబబు అయిందికాదు. కన్‌స్యూమర్స్, చిన్న రైతులకు,చిన్నవ్యాపారస్థులు, చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొన్నవారికి న్యాయం జరగాలంటే దీనిని ఉపహరించుకొని ప్రతిపక్షాలందరితో చర్చించి కాంప్రహెన్సివ్ చట్టం తీసుకురావాలి. అట్లా కాకుండా యిప్పుడు తీసుకువచ్చేన ఈ సవరణ అన్యాయమైన సవరణ దీనిని ఆమోదించేదానికి వీలుకాదు. మంత్రులు సోషలిస్టిక్ ప్యాట్రన్ వగైరా చెపుతున్నారు. ఎవరిని పట్టుకోవాలో వారిని పట్టుకోకపోగా ఎవరి మీద వేయాలో వారిమీద వేయడం లేదు. పేద రైతాంగం మీద గ్రామాలలో ఉన్న వాడి మీద వేయడం అలాంటి సోషలిజం ఒప్పుకోము. మంత్రిగారు తీసుకువచ్చిన అమెండ్‌మెంట్ ఉపసంహరించుకోవాలి. అటువైపు వారికి కూడ విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామాలలో చిన్న రైతాంగం పడుతున్న అవస్థలు దృష్టిలో పెట్టుకొని మొత్తంపైన అందరం మంత్రిగారి మీద ఒత్తిడి తీసుకువస్తే న్యాయం జరుగుతుంది.

శ్రీ చీకటి పరశురామనాయుడు :— అధ్యక్షా, ఇంత లోపభూయిష్టంగా శాసనం మిత్రులు రాజారామ్‌గారు ప్రతిపాదించడం చాల ఆశ్చర్యకరమైన విషయం.వారు చక్కగా చదివి ఉంటే ఈ పొరపాటు చేయరు అని నా అనుమానం "Provided further that any person who is guilty of dishonest abstraction, consumption or use of any engery

అనేది ఈ ఎమెండింగ్ శాసనం ద్వారా ప్రతిపాదించారో అది ఒకసారి చదవమని కోరుతున్నాను. "....dishonest abstraction, consumption or use of any energy ." మా మిత్రులు అయ్యపురెడ్డిగారు గిల్టి ఆఫ్ డిస్‌హానెస్టు ఎబ్‌స్ట్రాక్ట్ అనేది ఎవరు నిర్ణయించాలి అని మంత్రిగారిని క్లారిఫై చేయమని అన్నారు. ఎవరూ చేయనక్కరలేదు. ఈ ప్రొవిజన్‌లోనే క్లియర్‌గా వున్నది. "Provided further that any person who is guilty of dishones: abstraction, consumtion or use of any energy, shall not be so entitled to demand or to continue to receive supply of energy and it shall be lawful for the licensee to discontinue, without notice, the supply of energy..." దీనిని మెయిన్ క్లాజ్‌తో కలుపుకొని చదవాలి. తరువాత "....it shall be lawful for the licensee to discontinue, without notice, the supply of energy, in respect of such person either permanently or for such period as the licensee may deem fit, without prejudice to any penal chaages that the licensee may make in that behalf from such person and alo to the question that may be launched against such persoon .. " ప్రాసిక్యూషన్ చేయడమా లేదా అనేది ఆ ఆఫీసర్ గారు నిర్ణయించాలి, ప్రాసిక్యూషన్ అనేది ఉండవచ్చు. లేకపోవచ్చు కోర్టు ద్వారా కన్విక్షన్ అనేది డిస్ ఆనెస్టు ఎబ్‌స్ట్రాక్షన్ కంపల్సరి అనేది లేదు. ఆఫీసర్ గారి యిష్టం. గిల్టి ఆఫ్ డిసానెస్టు ఎబ్‌స్ట్రాక్షన్ అంటే తెఫ్టు ఆఫ్ ఎనర్జి. తెఫ్టు అనేది ఐ.పి.సి. క్రింద కోర్టులో ఋజువు అవుతుంది. తెఫ్టు అనేది కోర్టు ఆఫీసర్స్ నిర్ణయం చేసే అధికారం వారిని కోర్టుక్రింద కాన్‌స్టిట్యూట్ చేసే అధికారం ఈ చట్టం ద్వారా యివ్వడం జరుగుతున్నది. ఇంతకంటె ఘోరమైనది యినాపరేటివు ప్రొవిజన్ మరొకటి లేదు ఈ విధంగా అఫీసర్స్‌ను ఆర్బిట్రరిగా కోర్టు క్రింద కాన్‌స్టిట్యూట్ చేసి నేరం నిర్ణయం చేసే అదికారం మనకు లేదని మనవి చేస్తున్నాను. ఇది కాన్‌స్టిట్యూషన్ ప్రొవిజన్స్‌కే వ్యతిరేకంగా వుంది. అలాగే పెనాల్టీ విషయం కూడా వుంది. నేను రాజారాంగారిని తిరిగి ఆలోచించమని కోరుతు 12-00 noon న్నాను పరశురామనాయుడు ఆపోజిషన్ నుంచి ఈ విధముగా మాట్లాడుతున్నాడు అనుకోవద్దు, వారు సఫిషియెంట్‌గా వూహించి, యిటువంటి పొరపాట్లు అయినవి. మా అడ్వయిజర్స్ పొరబాటు సలహా యిచ్చారు, కాబట్టి నేను దిద్దుబాటు చేసుకుంటాను అనే నిర్ణయానికి రావాలని కోరుతున్నాను. "... . any person who is guilty of dishonest abstration, consumption or use of any energy, shall not be entitled to demand or to continue to receive supply of energy and it shall be lawful for the licensee to discontinue, without notice the supply of energy........." అంటే ఏమిటి? నిర్ణయానికి వచ్చిన వెంటనే నోటీసు లేకుండా డిస్‌కనెక్టు చేసేస్తామనడం సరియైన ప్రొసీజర్ కాదు, ఇందులో న్యాయం లేదు. విత్‌ఔట్ నోటీస్ కరెంట్ డిస్‌కనెక్ట్ చేసే అధికారం ఇచ్చారు. మీరు మెయిన్ ప్రొవిజన్ చూడండి. ప్రతి పౌరుడికీ కరెంటు అడిగే హక్కువుంది. ఆ హక్కును తీసివేస్తామనడం—

గిల్టీ ఆఫ్ డిజానెస్టీ యబ్‌స్ట్రాక్షన్-అనడం, ఆ విధంగా నిర్ణయం చేసేయడము. పెనాల్టీ-విత్‌ఔట్ నోటీస్ డిస్‌కనెక్ట్ చేసేసే అధికారం ఇవ్వడం సరి కాదు. ఇప్పటికే బోర్డు ఒక నియంతగా వ్యవహరిస్తున్నది. మినిమమ్ చార్జెస్ విషయం వున్నది. వారు ఎరియర్స్ కట్టకపోతే కరెంటు ఆపేసి, మినిమమ్ చార్జెస్ వసూలు చేసే అధికారంమాకుఉన్నదని రెగ్యులేషన్ చేస్తున్నారు.—అధికారం లేకపోయినప్పటికీ, సెక్షన్-79 క్రింద మాకు అధికారం వుంది, మా యిష్టం వచ్చిన రెగ్యులేషన్స్ చేస్తాము, రూల్సు ఎప్పటికప్పుడు మార్చేస్తాం అని నియంతలా వ్యవహరిస్తునారు. ఈవిధంగా కాన్‌స్టిట్యూషన్‌కు విరుద్ధంగా, శాసనానికి విరుద్ధంగా జ్యుడిషియల్ పవర్స్ టు డిటర్‌మైన్ ది ఎసెన్స్ ఆఫ థెఫ్ట్ యూ ఆఫీసర్సుకు — నేను కరప్ట్ అనను-కాని వారికి యీ అధికారం యివ్వడం మాత్రం న్యాయంకాదని మనవి జేస్తున్నాను. తరువాత -The State Government may, by notification in Andhra Pradesh Gazette, constitute a body or bodies and frame regulations, not inconsistent with the provisions of this Act ..." సెక్షన్-79 లో బోర్డుకు యిటువంటి అధికారం ఇచ్చారు. 79 ఆఫ్ ది ఎలక్ట్రిసిటీ యాక్టు, 1910, సెక్షన్-78 క్రింద రూల్స్ ఫ్రేమింగ్ అధికారం గవర్నమెంటుకు వున్నది.

ఒక బాడీ కొత్తగా ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో ఎవరు వుంటారో, యిది ఏ విధంగా ఏర్పాటు చేయబోతున్నారో చెప్పలేదు. మళ్లీ బోర్డు ఆఫీసర్సే అందులో వుంటారా? ఈ విషయం మంత్రిగారు స్పష్టం చెయ్యాలి. నిజమే, లైసెన్సు యివ్వడానికి, పర్మిషన్ యివ్వడానికి ఒక బాడీ ఏర్పాటు చెయ్యడం ఒక విధంగా బాగానే వుంది. అయితే ఆ బాడీయొక్క కాంపొజిషన్ ఏమిటి? అందులో నానఫిషియల్స్ వుండాలి, నానఫిషియల్స్ మెజారిటీలో వుండాలి. ఆ విషయంలో నేను అంగీకరిస్తున్నాను అని మంత్రిగారు శాసనసభ ముందు చెప్పాలి.

ఇంక, పనిష్‌మెంట్‌పై ఇంప్రిజన్‌మెంట్ వుంది; రెండవసారి పొరబాటు చేస్తే కంపల్సరిగా ఇంప్రిజన్‌మెంట్ వెయ్యాలని, ఎలక్ట్రిసిటీ కొలతలు ఒక మెకానిజం ద్వారా చేస్తున్నారు. నా అనుభవాన్ని బట్టి యీ మెకానిజంలో ఎన్నో పొరపాట్లు జరుగుతున్నవి. ఎన్నో తప్పుడు లెక్కలు వున్నవి, మీటర్ ఫెయిల్ అవుతుంది. మెకానికల్ డిఫెక్ట్స్ విపరీతంగా వుండే యిటువంటి సందర్భంలో ఇంప్రిజన్‌మెంట్ అని యిందులో ఏర్పాటు చెయ్యడం తప్పవుతుందని మనవి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) పి. జనార్ధనరెడ్డి :— ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. దీనిలో— "Every Bill involving expenditure shall be accompanied by the Financial Memorandum which shall give the expenditure and shall also give an estimate of the recurring and non-recurring expenditure" అని వుంది. అధ్యక్షా, యీ బిల్లు చదివితే మీకు అర్థం అవుతుంది—మీటర్సు యీ విధంగా వుండడంవలన యిట్లా జరుగుతున్నది కాబట్టి కన్‌స్యూమర్ ఇంట్లో గాకుండా బయటకూడా పెడతామని దీనిలో వ్రాశారు. దీనికిగాను స్టాఫ్ అవసరమవుతుంది. ప్రతి మీటరుకూ కనీసం వంద రూపాయలయినా ఖర్చు అవుతుంది.

అలాగే యిందులో ఎస్టిమేట్సు యివ్వ లేదు; ఫైనాన్షియల్ మెమొరాండం యివ్వలేదు. దీనికి అయ్యే ఖర్చు కూడా ఏమీ చూపలేదు. దీనిని మంత్రిగారు మూవ్ చెయ్యడానికి ఎట్లా అర్హులో మీరే చెప్పాలి.

Sri G. Rajaram :—I have already mentioned it.

Sri P. Janardana Reddy :—It is mentioned only like this—"A token amount of Rs. 500 per annum will be provided in the Budget." So he cannot move the Bill now. The rule is very clear. The Bill must accompany a financial statement giving details about recurring and non-recurring, Otherwise, we will not allow.

మంత్రిగారు యీ బిల్లు ప్రిపేర్ చెయ్యడానికి ఎన్నివేలు అయినవో. అదిగాక, ఒక్కొక్క పోల్‌కు కనీసం రు. 500 లు అవుతుంది. Every meter involves, I think, atleast Rs. 100. ఇక్కడ మమ్మల్ని మభ్యపెట్టి, దీనివల్ల ఖర్చు ఏమీలేదని చెప్పడం సరికాదు. ఇందులో తప్పకుండా ఖర్చు ఇన్‌వాల్వ్ అవుతుంది.

అందువలన, మీరు దయచేసి మంత్రిగారు దీనిని సరిచేసుకుని తిరిగి ప్రవేశ పెట్టే అవకాశం వారికి యివ్వాలి. ఇప్పుడు యీ బిల్లును మూవ్ చెయ్యడానికి మేము అంగీకరించమని మనవి జేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య:— ఈ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను మీరు సీరియస్‌గా తీసుకోవాలి. టోకెన్‌గా రు. 500 లు అని చెప్పడం శాసనసభను, రూల్ పొజిషన్‌ను సీరియస్‌గా తీసుకోకపోవడమేనని మనవి జేస్తున్నాను. ఇప్పుడు ఎంతో మంది యీ విధంగా దొంగతనం చేస్తుండడం వలన యీ బిల్లు తీసుకొచ్చారు. దీనిని అమలు జరపడానికి స్టాఫ్ కావాలి, ఎక్‌స్ట్రా మీటర్సు బయట పెట్టవలసి వుంటుంది, దీనికి చాలా ఖర్చు అవుతుంది. సుమారుగా నయినా యింత ఖర్చు అవుతుందనే ఎస్టిమేషన్ కూడా లేకుండా, రూల్సు ప్రకారం ఫైనాన్సిల్ మెమొరాండం కూడా అందజేయకుండా ఏవో 8 లైన్సు రాసేసి, పెద్ద అక్షరాలతో హెడ్డింగ్ పెట్టి నామమాత్రంగా ఖర్చు చూపించడం శాసనసభను అగౌరపరచడం, రూల్సును ధిక్కరించడం అవుతుంది. గవర్నమెంటుకు మెజారిటీ వున్నదని వాప్ చేసుకుని వెళ్ళిపోవడం కాకుండా రూల్సును పాటించాలి. ఇది ఫైనాన్సియల్ మెమొరాండం కాదు, టెక్నికల్‌గా కాగితంపై 8 లైన్లు రాసినంత మాత్రంచేత అది ఫైనాన్సియల్ మెమొరాండం అనిపించుకోదు. అందువలన, తమరు యీ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను సీరియస్‌గా తీసుకుని ఇప్పటికి యీ బిల్లును వాయిదా వేసి, వారు తిరిగి సరియైన పద్ధతిలో సోమవారం నాడు దీనిని ప్రవేశపెడితే అప్పుడు డిస్కషన్ కంటిన్యూ చేయవచ్చు.

Sri G. Rajaram:—This is an enabling provision, The actual cost is not envisaged i. e., the value and the number of cases is not given. This is only an enabling provision for the Govt. to take up certain

measures to prevent pilferage, As a token of that, we have to provide Rs. 500. There is no violation of rule,

శ్రీ పి. సుందరయ్య :—దొంగతనాలు ఎవరూ చేయరు అనుకుంటే భవిష్యత్తులో జరుగుతుందనే దానికి ఈ బిల్లు తేవడంలో అర్థం లేదు.

శ్రీ జి. రాజారాం :—ఎనేబ్లింగ్ చట్టం చేసేటప్పుడు అంచనాలు ఖచ్చితంగా చెప్పడం కష్టం

శ్రీ పి. జనార్దనరెడ్డి :—ప్రతి వాడకందారుకు అవసరం అవుతుంది. ప్రతి వాడకందారు ఇంటిముందు బైట ఒక మీటరు పెడతాం అని వ్రాసారు. దానికి ఖర్చు అవుతుందా, కాదా ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—నార్మల్ కన్స్యూమర్ కానుకుంటాను.

12-10 p. m. శ్రీ పి. జనార్దనరెడ్డి :—ప్రతిదానికి మంత్రిగారిని అడగవలసిన పని లేదు. బైట మీటరు పెట్టినప్పుడు దాని అద్దె వాడకందారు చెల్లించడు. గవర్నమెంటు చెల్లిస్తుంది. దానికి ఎస్టిమేటు ఎక్కడ ఉంది ? సుందరయ్యగారు చెప్పినట్లు దీనిని వాయిదా వేసి సరైన ఫైనాన్సియల్ మెమొరాండంతో తీసుకువచ్చినప్పుడు ఈ సభ చర్చిస్తే బాగుంటుంది. లేకపోతే మన రూల్సును వయలేట్ చేసినట్లు అవుతుంది.

శ్రీ ఎమ్. ఓంకార్ :—గతంలో ఇటువంటి సందర్భం వచ్చినప్పుడు స్పీకర్ బిల్లును వాయిదా వేయించారు. ఇందుకు ప్రిసిడెంటు ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఫైనాన్సియల్ మెమొరాండం లేకపోతె సరే.

శ్రీ ఎమ్. ఓంకార్ :—రికరింగ్, నాన్-రికరింగ్ చెప్పలేదు కదా. అది లేకపోయినప్పటికి వాయిదా వేయవచ్చును.

Sri Poola Subbaiah :—It is very clear that every Bill involving expenditure shall be accompanied by a Finacial Memo. What does it indicate? It indicates that we must give particulars of expenditure and also give estimate to rucurring and non-rucurring expenditure. This is a tocken grant which does not envisage the estimate much less recurrrng and non-recurring . This should be there, Please read the following. Provided also that where the licensee Places the matter indicator or apparatus outside the premises of a cosumer shall not be liable to pay for the hire of such meter.

ఈ పరిస్థితులలో ఫైనాన్షియల్ మెమొరాండంలో రికరింగ్, నాన్-రికరింగ్ ఎక్స్పెండిచర్ స్పష్టంగా ఇందులో ఉండాలి. ఇందులో అటువంటిదేమీ లేదు.

Moreover it is like this. For this purpose the financial implications will be negligible as the Government have to pay T. A. and D. A. only at the time of framing rules to a representative of Mines

interest, who usually comes from West Bengal and the other Members will be local persons. A token amount of Rs. 500/- per annum will be provided in the Budget.' టోకెన్ గ్రాంట్ అని నామకార్థం పెట్టారు. తప్ప ఫైనాన్షియల్ మెమొరాండం అని ఏదైతే మన రూల్సులో చెప్పబడి ఉందో అటువంటిది సభ వారి ముందు పెట్టలేదు, పైగా ఖర్చు నెగ్లిజిబుల్ అన్నారు. కనుక ఇటువంటి నామకార్థంగా ఉంటున్న ఫైనాన్షియల్ మెమొరాండను ఉపసంహరించుకుని రికరింగ్, నాన్-రికరింగ్ ఎక్స్‌పెండిచర్‌తో కూడిన డిటైల్డ్ ఎస్టిమేటుతో సభ ముందుకు వస్తే ఉభయత్రా ఉపయోగకరంగా ఉంటుంది. అందువల్ల పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను ఆమోదించడం మినహా వేరే గత్యంతరంలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. రాజారాం :— ప్రభుత్వంపై ఉన్న కమిట్‌మెంట్ మనవిచేస్తాను. ఎలక్ట్రిసిటీ బోర్డు వేరే వాటిపై ఖర్చు పెడుతుంది. ఇప్పుడు చట్టం మాత్రం చేస్తున్నాం.

శ్రీ ఎమ్. ఓంకార్ :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ —

శ్రీ పి. జనార్దనరెడ్డి :—మంత్రిగారు హౌస్‌ను ఇంకా తప్పుదోవపట్టిస్తున్నారు. బోర్డు ఐనప్పటికి డబ్బు ఇచ్చేది మనమే కదా.

Sri G. Rajaram :— Government will not give anything to the Board.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :— ఇందులో నామమాత్రంగా టోకెన్ గ్రాంటు పెట్టారు. ఎంత కొద్ది మొత్తం ఐనప్పటికి రికరింగ్, నాన్-రికరింగ్ స్పష్టంగా ఉండాలి. పైగా నెగ్లిజిబుల్ అన్నారు. దీనిని రూల్సు బట్టి ఫైనాన్షియల్ మెమొరాండంగా అంగీకరించడానికి లేదు, అందువల్ల దీనిని పోస్టుపోన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య :— ప్రభుత్వం డబ్బు ఖర్చు పెట్టవలసిన అవసరం లేదంటున్నారు మంత్రిగారు. బోర్డు ఇచ్చుకుంటుంది అంటున్నారు. వారు ఎన్ని లక్షలు ఖర్చు చేసినా మాకు సంబంధం లేదన్న మాట. ఇది చాలా విచిత్రమైన వాదన మేము డబ్బు ఇవ్వడం లేదు కనుక ఏమి ఖర్చు చేసినప్పటికి బోర్డు ఖర్చు చేస్తుంది కనుక ఫైనాన్షియల్ మెమొరాండంలో రు. 500 లు పెట్టాం అనడం న్యాయమైనది కాదు.

బోర్డుకు 5 లక్షలు అవుతుందనుకోండి' కోటి రూపాయలు అవుతుందను కోండి, దొంగతనాలు పట్టుకోవడానికి. కోటి రూపాయలు ఖర్చు పెట్టి ఈ దొంగతనాలు పట్టుకునే బదులు వారికి ఆ కోటి రూపాయలు యిచ్చినా పరవా లేదని చెప్పడం తేలిక అవుతుంది. వారే పట్టుకుంటారని చెప్పడం సరియైనది కాదు. మేండేటరీ ప్రొవిజన్ వున్నవుడు ఎస్టిమేట్ ఎంత అవుతుంది ? రికరింగ్, నాన్ రికరింగ్ ఎంత అనేది స్పష్టముగా చెప్పాలి. 12-20 p.m.

శ్రీ జి. రాజారాం :— రు. 500 లు అవుతుంది అంటాను. రికరింగ్ నాన్ రికరింగ్ రెండూ కలిపి.

శ్రీ పి. సుందరయ్య :— సరియైన సమాధానము చెప్పేవరకు దీనిని వాయిదా వేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. జంగా రెడ్డి :— బెంగాలు నుంచి వస్తే రు. 500 లే అవుతుందా ? వారు చెప్పేది ఎంత నిర్లక్ష్యముగా ఉందో చూడండి. ఏదో బిల్లును పాస్ చేసుకుని పోదాములే అన్నట్లుగా వుంది. ప్రభుత్వము సీరియస్‌గా ఆలోచించడానికి టైము యివ్వాలని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker : — There is no harm if the Minister wants for postponement.

శ్రీ పి. జనార్దన రెడ్డి :— ఇది మంత్రిగారికి సంబంధించినది కాదు. రూల్స్‌కి సంబంధించినది. కనుక వారిని మరల మరల అడిగే అవసరము లేదు.

Mr. Deputy Speaker : — An amount of Rs. 500- is only provided but it is not clearly shown whether it is recurring or non-recurring. You cannot compel that it should be more than Rs. 500/- or less than Rs. 500-

శ్రీ పి. జనార్దన రెడ్డి :— 500 రూపాయలు అంటే ఎవరైనా నమ్ముతారా ?

Mr. Deputy Speaker : — They say that it is enough for them.

Sri G. Rajaram :-The bill authorises the Government for taking measures to check the activities of anti-social elements indulging in large scale of pilferage of energy. విద్యుచ్ఛక్తి అపహరణను నివారించడానికి ఎవెబ్లింగ్ క్లాజు పెట్టె సందర్భములో ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ వుండనుకొంటున్నారు. ఇదివరకే ఎలక్ట్రిసిటీ బోర్డులో డిఐజి హోదాతో విజిలెన్స్ సెల్, అనేకమంది ఉద్యోగులు వున్నారు. దానికి అదనపు ఖర్చు అవసరములేదు. ఈ రూల్స్ ఫ్రేమ్ చేయడానికి రెండు ఉద్దేశాలు ఉన్నాయి, మనదగ్గర ఈనాడు లైసెన్సు యిచ్చే అధికారము లేకపోవుటవల్ల నకిలీ మనుష్యులు ఇన్‌స్టలేషన్ చేస్తున్నారు. దీనిని ఇదివరకే అన్ని రాష్ట్రాలవారు ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ఇదివరకు శాసనసభ ముందుకు తీసుకురావాలని ప్రయత్నము చేస్తే రెండుసార్లు టైము లేదనే కారణముతో వాయిదా పడడము జరిగింది. In Sec. 39 it is very clear. Whoever guilty of dishonest abstraction, consumption or use of any energy shall be deemed to have comitted theft within the meaning of I. P. C. లైసెన్సు లేనివారు హేండిల్ చేయుటవల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. బోర్డు ఇన్‌స్టలేషన్స్‌కి దెబ్బ తగులుతున్నది. అందువల్ల లైసెన్సు యివ్వడం ఒకటి ఇందులో ఉంది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :-ఫైనాన్సియల్ కమిట్ మెంట్ గురించి అడుగుతున్నాము.

శ్రీ జి. రాజారాం :-ఈ చట్టమును అమలుచేయడానికి అయ్యే ఖర్చు చాలా నెగ్లిజిబుల్ అమౌంట్. దానికి టోకెన్ గా రు.500లు ప్రొవైడ్ చేశాము.

Mr. Deputy Speaker:—Will it not exceed Rs 500—per annum?

Sri G. Rajaram :—It is a token amount. It does not mean that it should not be less than that and more than that.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :-టోకెన్ అంటే మీరు ఏమి అర్థము చేసుకొంటారు. దీనిలో మంత్రిగారు చెప్పే అవసరము లేదు.

శ్రీ జి. రాజారాం ;-నాకు చెప్పే అధికారం లేకపోతే వారికి చెప్పే అధికారము లేదు. వారికి ఎంత అవసరం ఉందో నాకు అంతే అవసరం వుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :-రికరింగ్ నాన్ రికరింగ్ ఎక్స్పెండిచర్ వివరాలు యివ్వాలి.

శ్రీ జి. రాజారాం :-అవసరం లేదు. ఫైనాన్సియల్ కమిట్ మెంట్స్ని మీట్ చేయడానికి ఇదివరకు కూడా టోకెన్ అమౌంటు యివ్వడం జరుగుతున్నది. అందువల్ల ఫైనాన్సియల్ ఇన్ వాల్వ్ మెంట్ మెన్షన్ చేశాము. చాల నెగ్లిజిబుల్ అమౌంట్ వుంది. ఇక్వల్ మెంట్ పెద్దగా లేదు. బెంగాల్ నుంచి వచ్చేవారికి టి. ఏ డి. ఏ.లు యివ్వడం తప్ప వేరే ఏమి లేదు. ఫైనాన్షియల్ కమిట్ మెంట్ పెద్దగా లేనప్పుడువివరాలు ఎందుకు అవసరము వుంటాయి.

Sri B. Ayyapu Reddy :—The question is whether Sec. 93 is complide with or not. When there is a doubt that Sec. 93 is not complied with, it is better to postpone it. Sec. 92 is very clear "Every Bill involving financial commitment shall be accompanied by a statement of expenditure and also an estimate of the recurring and non-recurring expenditure involved in the Case ఇప్పుడు ఫైనాన్షియల్ కమిట్ మెంట్ లేదని స్పష్టముగా చెప్పివుంటే—There is a clear admission that there is a financial commitment. He syas that it is very negligible. Rs.5000-may be negligible and Rs. 5 lakhs also may be very negligible. It is such a vague term, therfore, Rule 92 is not complied with. ఈ బిల్లు చర్చకు రాకముందు మిత్రః జనార్ధనరెడ్డిగారు నన్ను అడిగారు ఇది మనీ బిల్లు అవుతా కాదా అని, కొన్ని క్లాజులు చూసి మనీ బిల్లు కాదని చెప్పాను. మనీ బిల్లు కాదని అనుకొన్నాను. మెమోరాండ చదివిన తరువాత దీనిలో ఫైనాన్షియల్ ఇన్ వాల్వ్ మెంట్ నెగ్లిజిబుల్ అంటున్నారు. It is very clear that there financial commiment. నెగ్లిజిబుల్ అన్నారు. వారి దృష్టిలో 5000 నెగ్లిజిబుల్ 5 లక్షలు నెగ్లిజిబుల్ దానికి అర్థములేదు. అది వేగ్ టరమ్. అందువల్ల దీనిని పాస్ చేయవలసిన

అవసరము ఏమి వుంది? క్లారిఫికేషన్ యిచ్చి ఫైనాన్షియల్ మెమొరాండం కంప్లైట్ చేసిన తరువాత ఈ బిల్లును తీసుకొనడము సబబుగా వుంటుంది. And if the House has to decide it, let us decided it in favour of clarity not in favour of vagueness and have a doubt whether the Bills has been passed in accordence with the rules or not. అన్న అనుమానంతో మనం ఎందుకు బాధపడాలి క్లారిఫికేషన్ యిచ్చిన తరువాత దీనిని తీసుకొనడం సమంజసముగా వుంటుంది,

Sri G. Rajaram;-As far as noon-recurring expenditure is concerned, there is nothing like non recurring there is recurring.

Sri M. Venkaiah Naidu (Udayagiri):—Every Bills shall be accompanied by the financial memorandum giving Particulars regarding recurring and noon-recurring estimates. 'A token amount of Rs. 500 per annum will be provided in the Budget'. అన్నారు. మంత్రీగారు చెప్పినట్లుగా నామమాత్రముగా రూ 500లు ఒప్పుకొంటున్నాను. తరువాత

You should also give estimatet for recurring and non-recurring ఎస్టిమేటు 10 లక్షలు అని చెప్పి బడ్జెటు అలాట్‌మెంట్ నామమాత్రముగా రూ. 5000లు పెట్టాము. ఫ్రంక్లైమ్‌టు క్లైమ్ చెవుతాముఅంటే ఎట్లా?

Estimate was not at all provided in the memorandum. That is the point of order.

Mr. Deputy Speaker:—Estimate was given for the recurring and non recurring. The estimate itself including recurring and non-recurring.

12-30 p. m. శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—Just Read Sir. బిల్లులో ఇందు నిమిత్తము ద్రవ్యపరముగా కొద్ది మొత్తము మాత్రమే వ్యయము కాగలదు, బడ్జెటులో సాలుకు 500 రూపాయలు నామమాత్రము మొత్తము కేటాయించబడును అని అన్నారు. కేటాయించిన మొత్తము 500 రూపాయలు అయిన అసలు ఎక్స్పెన్డిచర్ ఎంత అనేది చెప్పాలి కదా. The Second Clause is not complied with. Sir, you just read Second clause. 'Shall' also give an estimate of Recurring or non recuring expenditure involved in the case, '93' ie., every Bill involving expenditure shall be accompained by financial memorandum which shall indicate particular division to the clause involving the expenditure ie., Rs. 500—is a grant and shall also give the estimate of Recuring and Nonrecuring expenditure involving in case the bill was passed into a Law. ఈ బిల్లు పాస్ అయితే ఎంత ఖర్చు అవుతుందనేది దీనిలో పొందుపరచాలని దీనిలో స్పష్టంగా వుంది,

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—బెంగాలు నుండి ఆపీసరు వస్తె అతని టి.ఎ.డి.ఎ లకే 500 రూపాయలు అవుతుంది. ఫస్ట్‌క్లాసులో ప్రయాణం చేస్తారు కాబట్టి అది ఖర్చులకే అవుతుంది. సంవత్సరానికి ఒక్కసారి వచ్చినా ఆయన టి.ఎ డి.ఎ లకు 500 రూపాయలు ఖర్చు అవుతు ది. ఇది తప్పుడు ఎస్టిమెషన్. ఇటువంటి తప్పుడు ఎస్టిమెషన్ ఇచ్చి హౌసును మిస్‌లీడ్ చేస్తున్నారు. Is it a real estimation.

శ్రీ జి. రాజారాం :—ఇటువంటి విషయాలలో నో బడి కెన్ మేక్ కరెక్టు ఎస్టిమేషన్. దీనిలో ఫైనాన్షియల్ ఇంప్లికేషన్స్ లేవు. నాన్ రికరింగ్ అనేదిలేదు. I answerd Sir, as we have provided Rs. 500/- and that fulfils the obligation of the rule 93 Sir.

శ్రీ వెంకయ్యనాయుడు :—ఆ మాట యాక్టులో లేదు,

Sri P. Janardhan Reddy:—Any common man in the street can understand.

Sri G. Rajaram :—It is enabling the provision Sir.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—బిల్లు సామాన్యుడికి కూడా అర్థం అవుతుంది. ఒక ఇంటి అవతల ఇన్‌స్ట్రుమెంట్ పెడతాము అంటే ఎట్లా పెడతారు?..........

శ్రీ జి. రాజారాం:—పెట్టవచ్చు, పెట్టకపోవచ్చు. ఈ యాక్టు అమలు చేయడంతో ప్రభుత్వంపై పడే భారం అంచనా వేస్తారు. ప్రభుత్వ భారము అంతకన్నా ఎక్కువ వుండదు. అంతకన్నా ఎక్కువ వుంటే శాసనసభ త్రోసి వేయవచ్చుకదా.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—బిల్లులో వున్నది చదవండి. కంట్రాక్టర్లకు లైసెన్సులను, సర్టిఫికెట్లను ఇచ్చుటకు, మరియు సూపర్‌వైజర్లకు ఎలక్ట్రికలు పనివారికి వైర్‌మెన్ మొదలగువారికి పరీక్షలు నిర్వహించుటకు సంబంధించిన విషయములో కార్య విధానమును నిర్ణయించు నిమిత్తము నికాయము లేక నికాయములను ఏర్పాటు చేయుటకు ఈ బిల్లు రాష్ట్ర ప్రభుత్వమునకు అధికారము నిచ్చుచున్నది.

శ్రీ జి. రాజారాం:—అప్పుడు వారు ఫీజ్ చెల్లిస్తారు. అప్పుడు మనకు ఆదాయం వస్తుంది.

శ్రీ యం. ఓంకార్ :—ఆదాయం అయినా చెప్పాలి కదా.

శ్రీ జి. రాజారాం:—నాన్ రికరింగ్‌లో ఆదాయం ఎట్లా వుంటుంది?

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :—500 రూపాయలకంటె ఎక్కువ అయినప్పుడు అది ప్రివిలేజ్ అవుతుంది. It will be a breach of privilege, breach of Clause, then you can really bring it to the notice of the House.

Sri M. Venkaiah Naidu:—You just give your Ruling on the Second Clause Sir, our submission is that the Second Clause is not complied with:—(1) the expenditure is not shown and moreover he says now that there is no non-recurring expenditure at all. It must be in writing or it must be in printing, accompanied by the financial memorandum. He cannot give an oral reply now. So, I request you to kindly go through the Rule again and give a Ruling.

Mr. Deputy Speaker:-No, no, please kindly let me say, that as far as this Rule is concerned (93), it provides that Government should know the financial memorandum. As far as that is concerned, we have the financial memorandum also it should give the estimation of the Recurring and non-recurring expenditure both together. That he (the Minister) says that it will not be more than Rs. 500/—

Sri E. Ayyapu Reddy:—Let it not be more than Rs. 500/- 'but the financial memorandum must be there. Then we will accept it. Let it be even five paise but the financial memorandum should accompany to that effect.

Mr. Deputy Speaker:—This is the financial Memorandum accompanied.

Sri E. Ayyapu Reddy:—Where is it?

Mr. Deputy Speaker:—The same, that you have asked for....

Sri E. Ayyapu Reddy:—It clearly indicates the vagueness about the Bill. The Financial memorandum must be specific. There is no question of vague, big or small or anythingelse.

శ్రీ పి. సుబ్బయ్య:—ఇక్కడ రెండు పాయింట్స్ వున్నాయి. దీనిని ఇప్పుడు విత్‌డ్రా చేసుకుంటే వచ్చే నష్టం ఏమిటి? మీటర్ పెట్టవచ్చు. పెట్టకపో వచ్చు అన్నారు. పెట్టకపోతే ఫిల్ఫరేజ్ తెలియదు అన్న సందర్భంలో పెట్టకపో వడం అనే ప్రశ్న లేదు. ఫిల్ఫరేజ్‌ను డిటెక్ట్ చేయడానికి ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. అందుకు మీటర్ పెడతామని అంటున్నారు. దానికి ఎస్టిమేషన్ ఎంత అనేది ఆబ్జెక్టులో లేకుండాపోతున్నది. రికరింగ్, నాన్ రికరింగ్ ప్రత్యేకంగా వుంటే తప్ప లాభం లేదు. ప్రొవిజో ఈజ్ మ్యాండేటరి, శాసనసభ ఆమోదం పొందటానికి వివరాలు అన్నీ వుండాలి కదా.

శ్రీ జి. రాజారాం:—శాసనసభ చేతిలో ఆయుధం వుంది. ఎక్కువ అయిత్తే అడగవచ్చుకదా.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—ఇదివరలో ఇటువంటి సమస్యే వచ్చినప్పుడు సి.వి.కె. రావుగారు అడిగినప్పుడు స్పీకరుగారి రూలింగ్ వుంది. అది చూడండి..... Not as contemplated hy the Minister but should be contemplated by a Rule.

Sri G. Raja Ram:—Sir, if the financial memorandum is not there. I can accept that it was not complied with Rule.

Mr. Deputy Speaker:—Only the Second Clause of the Bill i. e., together with the estimate of recurring and non-recurring expenditure should be there.

Sri G. Raja Ram:—No, Sir, regarding the Second part of the expenditure, I have given the expenditure. It is not negligible that Rs. 500/- have been provided as a token......

Sri E. Ayyapu Reddy:—As contemplated by the rule, the statement is not there.

Sri P. Sundaraiah:—It must be contemplated by the rules but not as contemplated by the Minister. రికరింగు ఎక్స్‌పెండిచరు వుంది నాన్ రికరింగు ఎక్స్‌పెండిచరు లేదని మంత్రిగారు చెబుతున్నారు. ఆ రికరింగు ఎక్స్‌పెండిచరు సంవత్సరానికి అయిదు వందల రూపాయలు అవుతున్నది. ఎందుకు అవుతున్నదంటే ఏటేటా రూల్సును ఫ్రేం చేసేదానికి ఆఫీసరును బెంగాలు నుండి తెచ్చుకోడానికి. ఏటేటా ఆఫీసరును తీసుకురావడానికి రికరింగు ఎక్స్‌పెండిచరు అవుతున్నది. ఏటేటా ఎందుకు తీసుకురావాలి? రోజు రోజుకు రూల్స మారుస్తారా? రూల్సును ఒకసారి మారుస్తారు, ఒకసారి ఫ్రేం చేస్తారు. కాని సంవత్సర సంవత్సరం ఫ్రేం చేస్తారనడం అత్యద్భుతంగా వుంది. నాన్ రి రింగ్ లేదంటున్నారు. ఏటేటా రికరింగు అంటున్నారు. రికరింగు నాన్ రికరింగు అని ఇంత కన్‌ఫ్యూజన్‌లో వున్న మంత్రిగారు మమ్ములను కన్‌ఫ్యూజ్ చేయకుండా అఫిషియల్ మెమొరాండంలో వున్న రీతిగా టెక్నికల్‌గా రికరింగు ఎక్స్‌పెండిచరు నాన్ రికరింగు చెబితే బాగుంటుంది. 12-40 p.m.

Mr. Deputy Speaker:—Why don't you get those particulars.

Sri G. Raja Ram:—What are the particulars in this matter Sir.

Mr. Deputy Speaker:—Because Rule 93 says, it is very clear that you have to show the expenditure of non-recurring separately also and it is the practice.

శ్రీ పి. సుందరయ్య:—నాన్ రికరింగు లేదు. రికరింగు ఎక్స్‌పెండిచరు సంవత్సరానికి వుంటుంది అంటున్నారు. అది కూడ సరైనది కాదు. రూల్సును మార్పు చేయడమనేది ఒకసారి చేస్తారు. సంవత్సర సంవత్సరం చేయవలసిన అవసరము వుంటుందా? 500 రూపాయలు రికరింగు ఎక్స్‌పెండిచరు అంటున్నారు. అఫిషియల్ మెమొరాండములో వున్నట్లు రికరింగు నాన్ రికరింగు చెబితే బాగుంటుంది.

శ్రీ జి. రాజారాం:—గౌరవనీయ సుందరయ్యగారికి చాలా వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. వారు కన్‌ఫ్యూజన్‌లో ఉండి నన్ను కంఫ్యూజన్ లో ఉన్నారని చెబుతున్నారు. రికరింగు, నాన్ రికరింగు నాకు తెలుసు. ప్రతి సభ్యుడికి తెలుసు. Sir There is no non-recurring expenditure Sir. There is no machinery to lmplement. But only to call an officer. A genteman from Bengal has to come to check the mines, otherwise there is no expenditure at all.

ఏదైనా ఉంటే టి.ఎ., డి.ఎ ఇవ్వడానికి వస్తుంది. అది కూడ మైన్స్ యింటరెస్టు కాపాడడానికిఎవరైనా అక్కడినుండివస్తే ఇస్తాం. వారురాకపోతే ఇచ్చేదిఉండదు.

(Interruption)

Sir, I am not yeilding. Sir, in the Bill itself, in financial state ment, it is mentioned Sir, that as far this purpose, the financial implications will be negligible and the Government had to pay T.A. and D A. only at the time of framing the rules to a representative of Mines interest who usually comes from West Bengal. Therefore there is no question of non-recurring. If at all there would be a question, it would be a recurring expenditure and that too, to pay T.A., and D.A. to a person, if he comes from West Bengal. So there is no financial Committment involved and therfore we have provided a token sum.

శ్రీ వడ్డె శోభనాదీశ్వర రావు :—అధ్యక్షా, యథార్థంగా మంత్రిగారికి కంజ్యూమర్స్‌కు, న్యాయం చేకూర్చాలనే అభిప్రాయం వుంటే కంజ్యూమర్స్‌ను దెబ్బ తీసే విషయాల గురించి గౌరవ సభ్యులు చెప్పారు. అటువంటి వాటిని దృష్టిలో పెట్టుకొని తగిన విధంగా మార్పులు చేసి కొన్ని రోజుల తరువాత పెట్టుమనండి. ఎలక్ట్రిసిటి బోర్డు ప్రజలకు వుపయోగపడే విధంగ వుండాలి.

Mr. Dy. Speaker:—You please sit down. In view of the explane ation by the mourther of the Bill, that the Minister for Power, I feel personally that the financial memoıandum is there as required by rule 93.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—వారు ఏదో డితే చేయాలని వుంటే అని అంటున్నారు. మెమొరాండంతో పాటు రేపు తీసుకురాండి. పాసు చేద్దాము. ఇక్కడ బిల్లు పాస్ చేసినంత మాత్రాన కాదు కద, కౌన్సిలుకు పోవాలి. అక్కడ యీ అమెండుమెంటు గురించి రేజ్ చేయవచ్చు. కౌన్సిల్ మీట్ అయ్యేదానికి టైము వుంది. ఈ సెషనులోనే ఒక వారములోపలనే కంప్లిట్ చేయండి. ఫైనాన్సియల్ యింప్లికేషన్సు లేవంటే....

శ్రీ జి. రాజారాం :—ఫైనాన్సియల్ యింప్లికేషన్సు వుంటే స్టేటుమెంటు చేసేవాడిని.

Mr. Dy. Speaker:-You have to accept, because it is more than that, definitely we are there, you got a quorum and to follow wherein other- wise you go definitely ask the Minister or the Government that ']how is that they are violating their own statement that is given here',

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—రూలు 93 ప్రకారము రికరింగు నాన్ రికరింగు ఎక్స్పెండిచరు రెండు చూపించాలి. వాటిని మీ యిష్టం వచ్చినట్లు చూపించండి. ఆ మెమొరాండం సర్క్యులేట్ చేయండి. చేసిన తరువాత చర్చకొనసాగించాలి. The Rule says that it shall accompany the estimate.

Sri G.Raja Ram:-That the estimate sir, That is the estimates Whoare you to question me. Sir, the statement, referring to recurring and non-recerring expenditure both are there. Suppose if the financial memorandum had said the estin ate in recurring expenditure, or non-recurring expensiture.

Mr Deputy Speaker:—That could hnve been better, but at the same time, he is violating the Rule 93.

Sri E. Ayyapa Reddy!—Sir, let me make my submission. Wha that particular portion of the Rule requires is 'clarity.

First and foremost thing is "Clarity". There must be an estimate 12-50 p.m. It must be divided into two parts;(i)recurring and (ii) non-recurring. So, the rule requires both things. Now, the present financial memorandum does not say non-recurring is this..........or recurring eapenditure is this ——— How can that be a compliance? Some person had to come and some person had to see——— is it a compliance with what is the estimate? Financial memorandum must say the estimate, for example) it involved a recurring expenditure of Rs. 100/- per annuam—So,that must be there. Unless that is, it is not in compliance with Rule 93. Let them clarif the financial memorandum by circulating it and let it be teken up and what is the difficulty? What is the harm Let us comply. Let us go in with compliance with the rules, rather than violating the rules.

Sri G. Raia Ram:—Sir, there is no violation of Rules. Sir, I have to humbly submit that here is no violation of rules, except' if the Hon' ble Members want that this bill should be delayed, that is a different, mater but as far as the compliance ofthe Rule 93 is concerned, it is completely there Sir. It is very clear; for this purpose, I have mentioned that the implications will be negligible. As the Government had to pay T.A. and D.A., only at the time of the framing rules to a representative of Mines interest, who usually comes from West Bengal, and other members will be local people. It is very clear Sir, That means there is no non-recurring expenditure. Only T.A. and D.A. means it is recurring expenditure.

Sri P. Sundaraiah:—The Minister himself is contradictory in his statement.

Mr. Deputy Speaker:—Too technically it is there that the financial memoradum that required money is not enough or not, it is reasenable or not, is sufficient or not that is a different matter.

Sri G.Raja Ram;—There is no non-recuralng expenditure. T.A. and D.A., will be paid in the interest of Mines. And that is a token provstion. There is no financial inolvement or expendiure, more than this, it is envisaged. Therefore, Sir' my humble submission is that this Bill already delayed for months and because of this, a lot of unlicenced electricians, contractors and wiremen and others are during the

genuine coustomers, genuine domestic people, therefore this must be urgently taken up and this is in vogue in all the States except in Andhra Pradesh, for which, we feel very sorry Sir.

Mr. Deputy Speaker:—Now, I think, the mover of the Bill, the Minister explains that there is no non-recurring expenditure.

Sri P. Janardhana Reddy:—Then, he must circulate it. That is the rule position.

Sri M. Venkaiah Naidu:—At the same time the House cannot bypass the rules.

Hereafter the recurring and non-recurring must be combined together.

Mr. Deputy Speaker:—For any Financial Bill, Financial Memorandum should be there and there is no doubt about it and it is there. The only thing is he has not shown separately about the recurring and the non-recurring expenditure. But the Minister himself says that no non-recurring expenditure is there. But the provision clearly says....

Sri G. Raja Ram:—Why the expenditure is also shown?

Mr. Deputy Speaker:—The Bill is supposed to be appended with the estimation of recurring and non-recurring expenditure. Generally we do so.

Sri G. Raja Ram:—There is no non-recurring expenditure involved in it.

Mr. Deputy Speaker:—You are saying it becanse you are aware of that. But at the same time the section says that the estimate of the recurring and non-recurring expenditure involved in the Bill should be shown. Personally I request the Mover and the Minister that by tomorrow if you can bring it, we can take up this Bill early. Tomorrow we take this as early as possible. There is no doubt that the Financial Memorandum is there except that recurring and non-recurring expenditure is not shown separately. I think, (the Minister has no objection.

Sri G. Raja Ram:—If you are postponing, I have no objection. Even tomorrow I cannot show any non-reurring expenditure.

Mr. Deputy Speaker:—Then you show it as 'nil'.

Sri G. Raja Ram:—Why should I show when there is no expenditure. If there is expenditure I should show. Here also I have made it clear that what type of expenditure is there "for this purpose the financial implications will be negligible as the Governent have to

pay T.A. and D.A.". There is no non-recurring expenditure. There is no machinery involved.

Mr. Deputy Speaker:—Kindly read that rule 93.

Sri G. Raja Ram:—I have seen it. If there is any non-recurring expenditure I am bound to show it. If there is no-non-recurring expenditure I am not bound to show it. How can I show it? I am reading the statement also. I have said in the statement also—I have described it very clearly, that there is no non-recurring expenditure.

Mr. Deputy Speaker:—Specific mention is there, about 'estimate of the recurring and non-recurring expenditure. If you say that there is no non-recurring expenditure, you say 'nil'.

Sri G. Raja Ram:—I am stating that there is non-recurring expenditure.

Mr. Deputy Speaker:—It can be given.

Sri G. Raja Ram:—What type of expenditure this Bill envisages, I have said it—T.A. and D.A. If I have said that a post has to be created so many chairs have to be provided and other things, that would have been a non-recurring expenditure. But there is no non-recurring expenditure envisaged or involved in it.

శ్రీ ఇ. అయ్యప్పరెడ్డి :—గౌరవనీయులైన మంత్రిగారు చెప్పినటువంటి స్టేటుమెంటు గురించి వివాదం ఏరుపడం లేదు. నిల్ ఎక్స్పెండిచరు అని చెప్పినా సంతోషమే. ఫైనాన్షియల్ మెమోరండంలో రికరింగ్, నాన్ రికరింగ్ అనే రెండు కాటగరీల గురించి వారు అడిగారు. దేనిలో ఎంత వస్తుంది? అది రేపు చెప్పవచ్చుకదా?

Mr. Deputy Speaker:—He says when there is no such non—recurring expenditure, he has not shown it. Tomorrow at the earliest we will take up.

## GOVERNMENT BILLS

Andhra Pradesh (Agricultural Produce and livestock) Markets (Amedment) Bill, 1978.

Minister for Marketing (Sri M. S. V. Prasada Rao):—Sir, I beg to move :

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestok) Markets. (amendment) Bill, 1978 be taken into consideration".

Mr. Deputy Speaker:—Motion moved.

*శ్రీ ఎమ్. ఎస్. వి. ప్రసాదరావు :—అధ్యక్షా, ఈచట్టము 1978 ఆంధ్ర ప్రదేశ/వ్యవసాయ ఫలసాయము/మరియు పశుగణము/మార్కెట్ల/సవరణ/చట్టము ఇందులో ఆంధ్ర ప్రదేశ గెజెటులో దాని ప్రచురణ తేదీన అను మాటలకు బదులు

ఆంధ్ర ప్రదేశ గెజెటులో ఇంగ్లీషులో దాని ప్రచురణ తేదీన 'అనే సవరణ చేయాలని ఈ బిల్లు ఉద్దేశించబడింది. మార్కెట్ కమిటీలు ఏవైతే నిబంధనావళిని తయారుచేసుకుంటున్నారో అవి ఆంధ్ర ప్రదేశ గెజెటులో ఇంగ్లీషులో తెలుగులో ప్రచురించబడాలని చట్టంలో 34 వ విభాగం లోని 2 వ ఉప విభాగం ఆదేశిస్తున్నది, కోర్టువారి ఆదేశం ఉంది. ఈ ఆదేశానుసారం గెజెట్‌లో తెలుగు అనువాదం రావడం చాలా ఆలస్యం అవుతుంది. ఆయా నిబంధనావళిని తెలుగులో తరుమా చేసి ఇవ్వడానికి ఆలస్యం అవుతుంది. కాబట్టి ఆయా మార్కెట్ల ఫీజు వసూలు చెయ్యటంలో ఇబ్బంది లేకుండా ఉండుటకు ఈ సవరణను తీసుకొని రావడం జరిగింది. ఇంగ్లీషులో మనం తెచ్చుకుంటే వెంటనే గెజెట్ అవుతుంది. ఆ నిబంధనల ప్రకారం చేసుకొనుటకు వీలుంటుందని ఈ సవరణ తీసుకొని వచ్చాము. కాబట్టి ఈ సభవారు దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

Sri M. Omkar:—Sir, I beg to move "in clause 2 substitute the word "Telugu" for the word "English" ocouring in the fifth line.'

Mr. Deputy Speaker:—Amendment moved.

శ్రీ ఎమ్. ఓంకార్ :—అధ్యక్షా, ఈ సవరణ చూడడానికి చాలా చిన్నదిగా ఉంది. అసలు ఈ బిల్లుకు సంబంధించిన రూల్సును ఇంగ్లీషులోను, తెలుగులోను రెండు భాషలలోను చేయాలని ఒక ఆదేశిక సూత్రం. అయితే మన ఉద్యోగస్థులు సామాన్యంగా ఇంగ్లీషులో మాత్రమే తయారుచేసి ప్రకటిస్తున్నారు. తెలుగులో చేయడం లేదు. ఇప్పుడు ఏ తేదీనుంచి రూల్సు చేయబడితే ఆ తేదీనుంచి అమలులోకి వచ్చినట్లు పరిగణించాలి. అట్టి విషయాలలో ఆంధ్ర ప్రదేశ గెజెటులో ఇంగ్లీషులోను, తెలుగులోను, రెండింటిలో వచ్చిన నాటినుంచే అది అమలులోకి వచ్చినట్లు పరిగణించాలి. తప్ప ఒక్క ఇంగ్లీషులో వస్తే అమలులోకి వచ్చినట్లు పరిగణించడం జరుగదు అని ఇదివరకు కోర్టువారు చెప్పారు. ఇప్పుడు దానికి చట్టంలో ఇంగ్లీషులో ప్రకటించిన తేదీనుంచి ఈ రూల్సు అమలులోకి వచ్చినట్లు తీసుకొని వస్తున్నారు. ఇప్పుడు తెలుగు భాషను పాలక భాషగా చేయాలని అంటున్నాము. క్రిందినుంచి అన్ని స్థాయిలలోను తెలుగును ఉపయోగంలోకి తేవాలని ప్రయత్నం చేస్తున్నాము. అధికార భాషా కమిషనును వేసాము లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. అన్ని డిపార్టుమెంట్సులోను ట్రాన్స్‌లేషన్ సెక్షనులు వస్తున్నాయి. మన అసెంబ్లీలో 24 గంటలలో ఏ విషయానయినా తర్జుమా చేసి ఇచ్చే అవకాశాలు కల్పిస్తున్నప్పుడు ఈ సందర్భంలో కూడా చేయవచ్చు. ఇది ఏమంత పెద్దవిషయం కాదు. ఇంగ్లీషును ప్రచురించి తెలుగులో ప్రచురించడానికి ఆలస్యం అవుతుంది అని చెప్పడం తెలుగును అధికార భాషగా చేయాలని తెలుగు ప్రజలు చేస్తున్నటువంటి ఆందోళనకు పూర్తిగా విరుద్ధం. ప్రభుత్వం పరిపాలనా వ్యవహారం అంతా తెలుగులో నిర్వహిస్తాము అని ఇస్తున్న హామీలు మనస్ఫూర్తిగా ఇస్తున్న హామీలు కావు. సానుభూతి వాక్యంగా ఉంటుందని ఇప్పుడు ఈ సవరణ తెలియజేస్తున్నది.

ఇప్పుడు దీనికి కనుక అవకాశం ఇచ్చాము అంటే రేపు మిగతా డిపార్టుమెంటుల వారు అంతా కూడా ఈ రకమైన సవరణలతో మన ముందుకు రావచ్చు. కేవలం ఇంగ్లీషులోనే జరపాలి అనే ప్రయత్నం చేయడానికి అధికారులకు ఇది ఉపయోగం అవుతుంది. అందుచేత దీనిని అంగీకరించకూడదు. తెలుగులోకూడా ప్రకటించిన వాటినుంచే ఇది అమలులోనికి రావాలి అనేది నేను ప్రతిపాదిస్తున్నాను. 1-00 p.m.

పన్నులు ఎగవేస్తున్నారు అంటున్నారు. దానికి ఏదైనా సవరణ మార్పు తీసుకురండి. అంతేకాని తెలుగును రాజభాషగా చేయాలి అని మనం తీసుకున్న నిర్ణయానికే తూట్లు పడే ఈ ప్రయత్నాలు చేయవద్దని మనవి చేస్తున్నాను. అన్ని డిపార్టుమెంటులలోను తెలుగు ఏక కాలములో అమలులోనికి వచ్చేట్లు కఠినమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంటుంది. ఈ విషయంలో ఏ విధమైన నిర్లక్ష్యం ఉండకూడదు. ఈ సవరణను అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ వి. రంగారావు :—అధ్యక్షా, ఈ బిల్లు చాల విచిత్రంగా ఉంది. ప్రతి రోజు మన ఎసంబ్లీలో తెలుగు కావాలి అని ఎవరైనా ఇంగ్లీషులో మాట్లాడితే తెలుగులో మాట్లాడాలని అనడం జరుగుతూనే ఉంది. ఈ మధ్యలో మరల ఇంగ్లీషు కావాలి అనే అభిప్రాయం గవర్నమెంటుకి కలగడం మంచిది కాదు. అసలు ఇంగ్లీషు రానటువంటివారే ఈ మార్కెటింగులో వ్యాపారం చేసేవారు. అటువంటివారే ఎక్కువమంది ఉన్నారు. అటువంటి వారిని కొల్లగొట్టడానికి వారికి అన్యాయం చేయడానికే ఈ సవరణ పనికివస్తుంది, ఇక్కడం వ్యాపారం చేసే వారంతా పేదవారు. ధనికులు కారు. ప్రతివారు వారిని కొల్లగొట్టడానికి ప్రయత్నిస్తున్నారు. పేదవారికి రక్షణలు కల్పించాలని అనుకుంటూనే వారిని సర్వనాశనం చేస్తున్నారు. వారిని సర్వనాశనం చేయడానికే ఈ సవరణ ఉపయోగపడుతుంది తప్ప ఇంకొకందుకు ఉపయోగపడదు. ఇట్లా తెలుగు మరచిపోవడానికి ప్రయత్నం చేయవద్దు. ఇంగ్లీషు మరచిపోవడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. లేకపోతే చిన్న చిన్న వ్యాపారస్తులు బాధపడిపోతారు. ఈ మార్కెట్ ఎరియాస్‌లో ఒక్కటి ఫంక్షన్ చేయడం లేదు ఇప్పటికి ౮ సంవత్సరాలనుంచే వర్తకుల దగ్గర పన్నులు వసూలు చేస్తూనే ఉన్నాము. వారికి ఇంతవరకు ఏ విధమైన సౌకర్యమూ లేదు. దీనిని మంచి సహృదయ్భావంతో ఆలోచన జరపాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. ఎన్. ఎన్. రెడ్డి :—అధ్యక్షా, ఇక్కడ శాసనసభ జరుగుతూ ఉండగా ఈ శాసనసభా సభ్యులను వేరొకచోటికి రావలసినదిగా ఆహ్వానించే సంప్రదాయము మంచిది కాదు. ఇప్పుడు పంచాయతీరాజ్ మంత్రిగారు అట్లా ఆహ్వానించారు. మేము ఇక్కడ ఉండాలా, అక్కడకు వెళ్లాలా, ఇట్లా మంత్రులు వేరుగా సమావేశం జరపడానికి వీలు, అవకాశం ఉందా ?

Mr. Deputy Speaker :—It is not proper, I think. I have no authority to say. But it is not proper to have any meeting during the meeting of the Session. They can have any meeting after the session is over.

శ్రీ పూల సుబ్బయ్య :—అధ్యక్షా, ఎమెండు మెంటు మనకు చాల స్వల్పముగానే కనపడుతుంది. కాని దీని ప్రభావము చాల దుష్ట ప్రభావము. అసలు మాతృభాష ఆధారంగా భాషాయుక్త రాష్ట్రాలు ఏర్పాటు అయ్యాయి. అటువంటప్పుడు ఇప్పుడు ఇటువంటి సవరణ తేవడం అది సమర్థతను పెంచదు. ప్రజలను కూడా పరిపాలనా వ్యవహారాలలో భాగస్వాములుగా చేస్తాము అనే లక్ష్యంతో మనం భాషా రాష్ట్రాలను కోరాము. అందుకే తెలుగును అధికార భాషగా మనం నిర్ణయించుకున్నాము. గుర్తించాము. అలాంటి పరిస్థితులలో ఇప్పుడు మరల దీని అంతటికి తిలోదకాలు ఇచ్చి మరల ఇంగ్లీషులోకి రావడానికి ప్రయత్నించడంలో దీనిలో ఏదో అంతరార్థం ఉంది. దీనికి ఏదో అదృశ్య హస్తం కనిపిస్తోంది. ఇప్పటికి కూడా గ్రామ సీమలలో నూటికి 26 మందికి చదువువస్తే అందులో ఇంగ్లీషు ఎంతమందికి అర్థమవుతుంది. ఇంగ్లీషు చదువుకున్న వారి శాతం చాల తక్కువ. అటువంటప్పుడు ఇంగ్లీషులో ప్రకటించడం వల్ల న్యాయం ఎట్లా జరుగుతుందో అర్థం కావడం లేదు. పరిపాలన సమర్థత పెరగాలి అనే ఉద్దేశముతో చట్టము తీసుకువస్తున్నాము. కాబట్టి ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ ఉండాలి. ఒక్క ఇంగ్లీషులోనే ఉండడం అనేది సబబు కాదు. మంత్రివర్యులు ఆలోచనచేసి దానిని తప్పకుండా తెలుగులో కూడా ఉండాలని గుర్తిస్తారని అది తెలుగులో కూడా ఉండాలని నేను వారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ సి హెచ్. జంగారెడ్డి :—అధ్యక్షా, అసలు ఇంగ్లీషునుంచి తెలుగులోకి పోవాలా తెలుగునుంచి ఇంగ్లీషులోకి పోవాలా ? ముందు తెలుగులో ఆలోచించుకొని తరువాత ఇంగ్లీషులోకి పోవాలి. ఇంగ్లీషు ఎప్పుడయినా పెట్టుకోవచ్చు. ముందు ఇంగ్లీషు పెడతాము తరువాత తెలుగు పెడతాము హైకోర్టు జడ్జిమెంటు ఉంది అంటే అది సరయింది కాదు. ఈ మార్కెటు కమిటీలకు సంబంధించినంత వరకు చైర్మనులు మోనాపలీ నడుపుతున్నారు. రైతులు మిర్చి తీసుకువచ్చి అమ్మితే పైసలు యివ్వరు. కిలో బరువు తగ్గిస్తారు. హైకోర్టు అంది కాబట్టి ఈ బిల్లు తెచ్చారు. ఇది సరికాదు. ముందు తెలుగు తెచ్చి తరువాత ఇంగ్లీషు పెట్టాలి. మార్కెటు రూల్సు అనేకం అమలులోకి రాలేదు. వాటిని అమలులోకి తేవాలని కోరుతున్నాను.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—అధ్యక్షా, మంత్రిగారు తెచ్చిన ఈ బిల్లు ఉద్దేశం యింతకు ముందు కోర్టులలో కొంత అడ్డంకి వచ్చింది కాబట్టి ఆ మార్కెటు సెస్సు వసూలు చేయాలనే ఉద్దేశంతో పెట్టినట్లు కనిపిస్తున్నది నిజానికి రైతాంగంలో కలుగుతున్న, మామూలు ప్రజలలో కలుగుతున్న అనుమానము ఏమంటే మార్కెటు సెస్సు వసూలు చేయడం మంచిదే, ఆ వసూలు చేసిన మొత్తం ఏ మేరకు ప్రజలకు ఉపయోగించారు, ఏ వసతులు కలుగజేయడానికి అయినా యింతవరకూ వుపయోగించారా అనేదే అనుమానాస్పదమైన విషయం. మార్కెటు సెస్సు వసూలు చేయడం తప్పు కాదు. కాని ఆ వసూలు చేసిన మొత్తం అంతా ఊరికే పెట్టుకుని కూర్చున్నారా, కావలసిన వసతులు ఎందుకు కలుగచేయడంలేదు అనే అందరూ అడుగుతున్నారు. మార్కెటు యార్సు విషయంలో

మనకు వచ్చిన అవకాశాలు వినియోగించుకొని వసతులు కలుగజేయడానికి ప్రభుత్వం పూనుకోవడంలేదు అనకాపల్లిలో ఒక మార్కెటుయార్డు వుంది. బెల్లం మార్కెటు అది. అది మార్చి ప్రక్కన వున్న మరో సైటు సెలక్టు చేశారు. అక్కడకు షిఫ్టు చేయాలని ప్రయత్నం చేశారు. దాని ఎక్విజిషన్‌కు ఒకరు అడ్డంకి తెచ్చి కోర్టుకు వెళ్ళారు. ఆ ఎక్విజిషన్ ఆగిపోయింది. దానిమీద మార్కెటు కమిటీ కోర్టుకు వెళ్ళింది. గెలిచింది. గెలిచిన తరువాత ప్రభుత్వం ఎవరిని సంప్రదించకుండా ఎలక్షన్స్ ముందు హఠాత్తుగా దానిని డినోటిఫై చేయమని అంది. ఇది చాలా దారుణమైన విషయం. మార్కెటు కమిటీ ఇంట్రెస్టు చూడకుండా, పబ్లిక్ ఇంట్రెస్టు చూడకుండా ప్రభుత్వం డినోటిఫై చేయడం చాలా విచారించదగ్గ విషయం. ఆ ప్రభుత్వం ఏదో చేసింది. పోనీ ఈ ప్రభుత్వ అయినా దానిని రెక్టిఫై చేసిందా? ఇంతవరకు ఈ ప్రభుత్వం తాత్సారం చేయడం న్యాయం కాదు. ఇంతకు ముందు చేసిన ఆర్డర్సులో గెలిచిన సైటుకు బదులు కాలేజి ప్రక్కన వున్న మరో సైటు తీసుకోవాలని అన్నారు. కమిటీ అభిప్రాయం తీసుకోలేదని నా అనుమానం. అక్కడ మార్కెటు పెట్టడానికి ప్రభుత్వం ఆర్డర్సు ఇచ్చింవంటే ఎంతో హాస్యాస్పదంగా ఉంది. అక్కడ రైల్వే ఓవర్ బ్రిడ్జి కట్టాలి. కాలేజీకి, దేవస్థానానికి ఒక్కడ న్యూసెన్సుగా ఉంటుంది. లిటిగెంట్సు ఏ లెవెల్‌లో వత్తిడి తెస్తున్నారోగాని కోర్టునుంచి గెలుచుకున్న స్థలాన్ని ప్రభుత్వం ఇప్పుడు వప్పుకొనడం లేదు. ఇంగ్లీషు తెలుగు సమస్య వచ్చింది. రెండింటిలో కూడా ఉంగాలి ఇంగ్లీషులోనే నోటిఫికేషన్ పెట్టాలనడం సమంజసంగా లేదు. తెలుగులో కూడా పెట్టాలి.

శ్రీ వి. బి. తిరుమలయ్య (వికారాబాద్) :—అధ్యక్షా, మన రాష్ట్రం తెలుగు రాష్ట్రం కాబట్టి ఈ బిల్లు తీసుకురావడం చాలా సంతోషకరమైన విషయం. ఇప్పుడు ఎసంబ్లీలో కూడా తెలుగులో మాట్లాడాలి అన్న తరువాత అన్నీ ఇంగ్లీషులో పెట్టడం న్యాయమైన పద్ధతి కాదు. తెలుగులో మాట్లాడాలి అన్నప్పుడు మన రాష్ట్రంలో అన్ని ఆఫీసులలో తెలుగె నడిచేట్లు చూస్తే మంచిది. మార్కెటు మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు మంచిదేగాని దానిని ఎంతవరకు అమలు చేస్తారు అనేది చూడాలి. పల్లెలనుంచి తెచ్చుకుని అమ్ముకొనేవారికి తెలుగులో ఉంటేనే బాగుంటుంది. తెలుగులో తీసుకువస్తే చాలా సంతోషం; రాష్ట్రంలో తెలుగు రానివారు ఎవరూ లేరు. కొంతమంది ఇంగ్లీషులో మాట్లాడుతారు. అది అర్థం కాదు. ఇంగ్లీషులో మాట్లాడితే గొప్పవారం అనుకుంటారేమో. మన రాష్ట్రం తెలుగు రాష్ట్రం కాబట్టి మంత్రులు, ఎం.ఎల్.ఏలు తెలుగులోనే మాట్లాడి ఆఫీసులలో కూడా తెలుగు తీసుకురావాలని మనవిచేస్తున్నాను. మార్కెటు మంత్రిగారు యిది ఎన్ని దినాలలో అమలు చేస్తారో తెలుపాలని కోరుతున్నాను.

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు :—అధ్యక్షా, మన ముందు ఉన్న సవరణ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. ఇది చాలా అభివృద్ధి నిరోధక చర్యగా. ప్రభుత్వం చెబుతున్న దానికి పూర్తి విరుద్ధంగా వున్న చర్య. ప్రధానంగా ఇంగ్లీషు భాష మూలంగా సామాన్య ప్రజలు వ్యాపారస్తులుగాని రైతులుగాని మామూలు ప్రజలు, ప్రభుత్వానికి అధికారులకు మధ్య ఎంతో అంతరం ఏర్పడిన విషయం గమనిస్తున్నాము.

దీనిని సాకుగా తీసుకుని ఇంగ్లీషు చదువుకున్నవారు పెద్ద పెద్దవారు అమాయకులను దోపిడీ చేసి డబ్బు కాజేస్తున్న విషయం గమనిస్తున్నాము. వీటి అనుభవాల తరువాత ప్రతి వ్యవహారంకూడా మాతృభాషలో జరగాలి అని ఒక నిర్ణయం తీసుకొని ఇంగ్లీషు, తెలుగులలోకూడా గెజిట్ నోటిఫికేషన్స్ చేయాలని. ఇప్పుడు ఇంగ్లీషులో చాలంటే మనం ముందుకు వెళుతున్నామా లేక వెనక్కు
1-20 p. m. వెళుతున్నామా అర్థం కావడంలేదు. కనుక ఈ సవరణను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. ఇంకా మనము ముందుకు వెళ్ళి ఇంగ్లీషులో ప్రచురించకపోయినా ఫరవాలేదు. ముందు తెలుగులో ప్రచురించవలసిన దానిని రివర్సు గేరులో తీసుకు వెళ్ళడం సమంజసం కాదని దయచేసి ఈ విషయం చూడాలని మనవి చేస్తున్నాను. వ్యవసాయదారులు కాని లేక భూమిలేకపోయినా కౌలో, గివులో తీసుకొని తాను పండించే వస్తువులను మార్కెటు యార్డులకు తీసుకు వెళ్ళేవారు కాని లేక చిన్న చిన్న ట్రేడర్సు ఉంటారు కాబట్టి తెలుగులోనే ఉండాలి. లేకపోతే ఇదే పద్ధతిలో మిగిలిన వాటికి కూడా ఇదే లాజికలుగా ఇంగ్లీషులో ప్రచురించే దుస్థితికి చాలా అవకాశాలు ఉంటాయని మనవి చేస్తూ దీనిని దయచేసి ఉపసంహరించు కోవలసినదిగా నేను సవినయముగా మనవి చేస్తున్నాను.

*శ్రీ యం. యస్. వి. ప్రసాదరావు :—అధ్యక్షా, ఈ మార్కెటు కమిటీల నిబంధనలు తయారు చేసేటప్పుడు తెలుగులోనే తయారు చేస్తారు. ఆ తరువాత ఇంగ్లీషులోకి తర్జుమా చేసి ప్రచురణకు పంపుతారు. అయితే తెలుగులో గెజిట్‌లో రావడానికి ఆలస్యం అవుతుందని, ఈ ఆలస్యం కారణం వల్ల కొన్ని లక్షల రూపాయలు వర్తకుల నుంచి మార్కెట్ కమిటీలకు రావలసి ఉందని తెలిసింది. అందుచేత దీనిని ఎలాగైనా వసూలు చేసుకొనే నిమిత్తం ఈ ఆలస్యాన్ని మనము ఎదుర్కోవాలనే ఉద్దేశముతో ఈ బిల్లు పెట్టారే తప్ప తెలుగులో చేయకూడదని ఎక్కడా లేదు. ఇది తెలుగులో కూడా ఉంటుంది. అయితే ముందుగా ఇంగ్లీషులో ప్రచురణ అయింది. కాబట్టి ఆ తారీఖునుంచి అమలులోకి వస్తుంది. ఆ తరువాత తర్జుమా చేసిన తరువాత వెనకాల తెలుగులో వస్తుంది. అందుచేత తెలుగులో చేయడానికి నిర్లక్షం కాని, అశ్రద్ధ చేయడం కాదు. తప్పనిసరిగా తెలుగులోను, ఇంగ్లీషులోనూ ఇకముందు ఉంటుంది. దయచేసి అందరూ దీనిని అంగీకరించవలసిందిగా మీ ద్వారా కోరు తున్నాను.

శ్రీ సి హెచ్. జంగారెడ్డి :—మీరు ఇంగ్లీషు లోంచి తెలుగులోకి ఎందుకు తర్జుమా చేస్తారు. ముందుగా తెలుగులోనే వ్రాసి తరువాత అవసరమైతే ఇంగ్లీషులోకి తర్జుమా చేసుకోవచ్చు గదా ?

(Mr. Speaker in the Chair)

శ్రీ యం. ఓంకార్ : మాకు ఇవ్వబడిన బిల్లు ఉద్దేశములు ఇలా చెప్పబడుతున్నవి "ఆ నిబంధనావళిని ఆంధ్ర ప్రదేశ్ గెజెటులో ఇంగ్లీషులో ప్రచురించిన కొంత కాలము తరువాత ఆంధ్ర ప్రదేశ గెజెటులో తెలుగులో ప్రచురించ బడుతున్నది" ఒక భాగమిది. ఇంకొకటి "అట్టి విషయములో

ఆంధ్ర ప్రదేశ గెజెటులో తెలుగులో ప్రచురించబడిననే కాని ఆ నిబంధనావళి అమలులోనికి వచ్చుటకు వీలులేదని న్యాయస్థానములు అభిప్రాయపడినవి" అందుకు ఇప్పుడు ఈ సవరణ తీసుకొస్తున్నారు. దీనికి ఇంతకన్నా ఏమి చెప్పాలి. సెల్ఫ్ ఎక్స్ప్లనేటరీగా ఉంది. తెలుగును నిర్లక్ష్యము చేసేటటువంటి ప్రయత్నముతప్ప లేరే కాదు. తెలుగులో ప్రచురించబడిన నాటి నుంచి మాత్రమే అమలులోకి వచ్చేటట్లుగా చేయవలసిన • వసరం ఉంటుందని, మంత్రిగారు అంగీకరించాలని నేను మనవి చేస్తున్నాను.

Mr. Speaker:– The question is :

That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 1978 be taken into consideration.

The motion was adopted and the Bill was considered.

Clause 2

Mr. Speaker:—For Clause 2 there is one amendment.

The question is :

In Clause 2 substitute the word "Telugu" for the word "English" occuring in the fifth line.

Sri M. Omkar pressed for division. The House divided thus :

Ayes—25, Noes—51, Neutrals—Nil.

The amendment was lost.

Mr. Speaker :—The question is :

Clause 2 do stand part of the Bill.

The motion was adopted and Clause 2 was added to the Bill.

Mr. Speaker:—The question is :

Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri M.V.S. Prasada Rao:—Sir, I beg to move :

That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill 1978 be passed.

Mr. Speaker :—Motion moved.

(Pause)

The question is :

That the Andhra Pradesh (Agricultural Produee and Livestock) Makets (Amendment) Bill 1978 be passed.

The motion was adopted and the Bill was passed.

Mr. Speaker :—The House now stands adjourned till 8—30
1-30 p.m. A.M. to-morrow.

(The House then adjourned to meet again at 8-30 a. m. on Friday, the 11th August, 1978).